Acc. No. 3712

ఓం

శ్రీమదుమారామలింగేశ్వరాభ్యాంనమః

శ్రీమదాంధ్రశివగీత.

గ్రంథకర్త:

గుంటు వీరభద్రకవి.

(విలసవిల్లి, అమలాపురము తాలూకా; తూ॥ గో॥ జిల్లా.)

రెండవ ముద్రణము 750 ప్రతులు.

సర్వస్వామ్య సంకలితము.

1960

మూల్యము: 2-0-0

మూల్యము 2—0—0

సర్వస్వామ్యము గ్రంథకర్తగా

Acc. No: 3712

ముద్రణా సహాయులు

ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెస్ ప్రెసిడెంటు
శ్రీ ఇనుమర్తి వీరభద్రరావుగారు, రాజమండ్రి.

ఆంధ్రరాష్ట్ర జిల్లా చేనేత కాంగ్రెస్ ప్రెసిడెంటు
శ్రీ కాశిన వేంకటరత్నముగారు బండారులంక.

శ్రీ మారుతి ముద్రానిలయము,
అమలాపురం. 1960

రెండవ కూర్పు
750 ప్రతులు

మున్నుడి.

శ్రీ వీరేశ్వర పావన పాదాంకితమ్మైన యీ కృతికన్య ప్రథమ ముద్రణా భద్ర విశేషంబున సహస్రకం దీప్త్యావాప్తినంది వెలుఁగొందె. మఱియు నూనషోడశ వయఃపరిపాకమ్మై పుణ్యకార్యాచరణులును, దీనజన చింతామణులును, జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులును, బండారులంక గ్రామ పంచాయితీబోర్డు పరిపాలకులును నగు శ్రీ కాశిన వేంకటరత్నముగారి ప్రోత్సాహ బలంబున రాణ్మహేంద్రవర వాస్తవ్యులు ప్రజాసేవా పరాయణులు, వర్తక శిఖామణులు ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇనుమర్తి వీరభద్రరావుగారి సౌజన్య సహాయంబున ద్వితీయ ముద్రాభరణమ్మై సరససౌహార్ద హస్తాలంకృతమ్మై శోభిల్లుట కెంతయు ముదావహము.

క॥ కవు లార్థికదుర్బలు లని
కవితాకళయందుఁ దమకుఁగల యభిమానం
బవిరళముగ జగ మెఱుఁగఁగ
శివగీత ద్వితీయముద్రఁ జేయించి రొగిన్॥

ఉ॥ ఆర్థిక దుర్బలత్వమున నట్టిటు దూఁగెడు నన్నుగాంచి తా
మర్థము సేకరించియుఁ గృతార్థుని నన్నొనరింప నెంచి య
న్వర్థకమైనరీతి ఋణభార మడంచి గృహంబు నిల్పఁగా
వ్యర్థ మొనర్చి రీకృతి శ్రితాప్త యశోధన భద్రరత్నముల్.

ఆ యిరువురకు శ్రీ వీరేశ్వరుఁడాయురారోగ్య భాగ్యము లితోధిక సుఖంబు లొసంగి సాకుఁగాక!

తొలికూర్పున జేయూతనొసంగి నన్నువన్నించి ధన్యుంజేసిన దాతలకును, సదభిప్రాయంబు లిడిన సుధీనేతలకును. మఱవని నాజోతలు.

ఇట్లు కృతజ్ఞతా విధేయుఁడు
కృతికర్త.

విషయసూచిక.

నెం.		పుట.
1	ఇష్టదేవతాస్తుతి.	1
2	గురుజన సంస్మృతి.	3
3	పూర్వాధునికకవి స్మృతి.	5
4	కవివంశాభి వర్ణనము.	7
5	కృతి ప్రస్తావన.	11
6	షష్ఠ్యంతములు.	12
	(ప్రథమాశ్వాసము.)	
1	కథాప్రారంభము. భక్తి నిరూపణము.	14
2	వైరాగ్య యోగము.	21
3	విరజాదీక్షా లక్షణయోగము.	26
4	శివప్రాదుర్భావము.	31
5	శ్రీరామాస్త్రప్రాప్తి.	38
	(ద్వితీయాశ్వాసము.)	
6	విభూతి యోగము.	45
7	విశ్వరూప సందర్శన యోగము.	53
8	గర్భోత్పత్త్యాది కథనము.	60
9	శరీర నిరూపణము.	72
	(తృతీయాశ్వాసము.)	
10	జీవ స్వరూప నిరూపణము.	81
11	ఉపాసనా మహాత్మ్యము.	91
12	ఉపాసనా విధి.	98
13	మోక్ష యోగము.	105
	(చతుర్థాశ్వాసము.)	
14	పంచకోశోపాసనము.	112
15	భక్తి యోగము.	119
16	మోక్షాధికారి నిరూపణము.	126
17	పూజా విధానము.	130
18	జప లక్షణము.	133

తొలిపలుకు.

"విద్యలలోపల నుత్తమవిద్య కవిత్వంబు" "కవితాయద్యస్తి రాజ్యేన కిం" ఇత్యాద్యార్యసూక్తులుకవిత్వోత్కృష్టత్వముంజాటుచున్నవి

సహజమై యలవడినయట్టి యుత్తమకవితాశిల్పముతోఁ గవిబ్రహ్మ కావ్యసృష్టి సేయుచున్నాఁడు.

మానవానందములలోఁ గావ్యానంద ముత్తమ మని బహుశ్రుతులు నక్కాణించియున్నారు, అట్టి యుత్తమానందప్రదమగు సత్కావ్యమును నిర్మించు కవికంటె లోకోపకారియు, మాననీయుండును మఱి యెవ్వరు?

చ॥ మనమున నూన్న నెవ్వగలు మాన్పి ఘటింతురు కావ్యసమ్మదం
బనఘ! కథాముఖంబున హితాహితబోధ మొనర్తురింపుగాఁ
గనుఁగొనుకంటె నద్భుతముగా నెఱిఁగింతు రతీంద్రియార్థముల్
ఘనమతు లెల్లవారికి నకారణబంధులు గారె సత్కవుల్.

అని సత్యసమ్మతముగను సర్వాదరణీయముగను బలికిన కవికర్ణరసాయనకర్త యెంత యుచితజ్ఞుఁడో కదా!

సర్వసమ్మాననీయమగు నిట్టికవితాకళ యితిహాసాగమాది తదితర కళలవలెను శిక్షావ్యాకరణాదివిద్యలవలెను గేవల సాధనాభ్యాస బలంబున నలవడునదిగాక సుకృతపరిపాకంబున నొకానొకనికి సహజమై యలవడుచున్నది,

ఇఁక సాధనాభ్యాసంబులు భాషావైదుష్యము వ్యాకృత్యాది శాస్త్రపరిచయంబు నద్దాని వికసనంబునకు సంస్కృతికి నకుంఠితగతికి హృదయంగమతకుం గారణభూతంబులగు సహాయోపకరణంబులై

యెసంగు. పింగళి సూరన్నగారు చెప్పినట్లు సర్వాంగసుందరంబగునట్టి కవిత్వంబు "పలుకనేర్చుట బహుతపఃఫలముకాదె"

సీ॥ లలితంబులగు మట్టి యలచప్పు డింపార...అన్నట్లు లిది బహుతపఃఫలమునం బలికిన కవితగాక మఱేమి?

సీ॥ సుడిగొన్న చిగురాకు జొంపంబు కెంపార...అన్నట్టి గీతి కవితలు రచించుట సుకృతపరిపాకంబునం గాక యెట్లు లభ్యమగును?

మ॥ మహిమున్ వాగనుశాసనుండు సృజియింపన్ గుంటలింబ్రాంసూత
న్మహనీయస్థితి మూలమై నిలువ శ్రీనాథుండు పోషింప స్మహా
మహులైన సోముఁడు భాస్కరుండు వెలయింపన్ గొంపవాటిల్లు నీ
బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁ దత్ప్రాగల్భ్యమూహించెదన్

అని నన్నపార్యునికాలంబు మొదలు క్రమక్రమాభివృద్ధిం బొంది నయాంధ్రకవితావికాసంబును శ్లేషభంగి నభివర్ణించిన సాహిత్యరస పోషణుని ప్రజ్ఞ నిరుపమానం బనుటలో సంశయింపువారెవ్వరు?

ఏతద్గ్రంథకర్త యగు బ్ర॥శ్రీ గుంటు వీరభద్రకవిగారు పిన్ననాటఁగోలెఁ జక్కని కవిత్వము చెప్పఁగల ప్రోడలై గురుసేనవలనను బండితసాంగత్యవ్యాసంగంబువలనను స్వకవితాకన్యను దీర్చి దిద్ది శివ స్తోత్రరూపంబులగు శతకాదులం బెక్కింటి రచించిరి. ఈశ్వరపారమ్య ప్రతిపాదకంబై భక్తజనసేవ్యమగు నుత్కృష్టగ్రంథ మెద్దేని రచించి తన కవితాకన్యను ధన్యను జేసికొని తానుందరించు పరమాశయంబున శివార్పితంబుగా నీ శివగీత నాంధ్రీకరించిరి. ఆధ్యాత్మతత్త్వబోధకంబు లగు గ్రంథములలో నీ శివగీత యొకటి. భగవద్గీతవలెఁ దక్కిన గీతలు :— శివగీత: ఉత్తరగీత; రుద్రగీత; బ్రహ్మగీత; గురుగీత మున్నగునవి పెక్కులు గలవు—ప్రచారబాహుళ్యముగలవి కాకపోవుటచే వానిని గూడఁ దగుప్రచారమునకుఁ దేవలయు ననెడి కొందఱు పండితుల యత్నము శ్లాఘనీయమనియే చెప్పవలయును. భగవద్గీతకుఆంధ్రీకరణ

ములు పెక్కులు కానంబడుచున్నవి. ఈ శివగీతకు నొండు రెండాంధ్రీకరణములున్నట్లు వినికిడియే కాని, అవి ప్రచారశూన్యములై యడంగినట్లు తోఁచెడిని,

వీరభద్రకవిగారి యీ యాంధ్రీకరణము సరసముగా నిర్వహింపఁబడినది. ఇది మక్కికి మక్కి యాంధ్రీకరణముగాఁ గానరాదు. తత్త్వసాంకేతికములగు పట్టులుమాత్రము యథామూలముగా నాంధ్రీకరింపఁబడినను తదితరఘట్టములయందుఁ గవి స్వాతంత్ర్యమార్గము నవలంబించి కొన్నిమార్పులతోను జేర్పులతోను రచించినట్లు కానవచ్చెడిని.

చదువరులకీవిషయ మధ్యేభాగములు పఠించునప్డు విశదము కాఁగలదు.

సరసమై ధారాళమై మనోహరమైన కవితాసంపదతో రచనావైశిష్ట్యము గలిగి యీ శివగీత యొక యాంధ్రీకృతివలెఁగాక స్వతంత్రగ్రంథమువలెనే విరాజిల్లుచున్నది. తన సత్కవితాసంపద నిట్టియుత్తమగ్రంథనిర్మితికి వినియోగించి యీకవి విబుధప్రశంసార్హుఁ డయ్యెనని చెప్ప నొప్పు.

కరుణామయుండగు పరమేశ్వరుఁ డీకవిగారిని, దత్కృతకృతిని శుభప్రతిపాదకాశీస్సులతో మనుచుఁగాతమని ప్రార్థించుచున్నాఁడను.

అమలాపురము,
2—7—1945

ఇట్లు విబుధవిధేయుఁడు,
నల్లా చినరెడ్డినాయఁడు.

పండితాభిప్రాయములు.

శ్రీ గుంటు వీరభద్రకవి విరచితమగు శ్రీమదాంధ్రశివగీత యందలి భాగములను స్థాలీపులాకన్యాయమున నవలోకించి యందలి రచనా సౌందర్యమునకు, విషయవైశద్యమునకు మిక్కిలి యానందించితిని. మహాభారతాంతర్గతమగు భగవద్గీతవలెఁ బద్మపురాణాంతర్గతమగు శివగీతగూడ వేదాంతగ్రంథములలో నగ్రగణ్యముగఁ జిరకాలమునుండి భారతదేశమునఁ బరిగణింపఁబడుచున్నది రెండునుగూడ వేదవ్యాస రచితములే. మొదటిది శ్రీకృష్ణునిచే నర్జునునకు భారత సంగ్రామారంభమునఁ దత్రోప్వద్బలపూర్వకముగను, రెండవది పరశివునిచే రావణసంహారసాధకముగను గ్రమముగా భారతవీరుఁడగు పార్థునకు రామాయణ వీరుఁడగు శ్రీరామచంద్రునకుఁ బోధింపఁబడి నట్లు కానవచ్చును. ఈ వీరద్వయమునకుఁ గార్యసాధనమున కమోఘములై యుపకరించినవి పరశివప్రసాదదత్తములయిన పాశుపతాస్త్రములే యయియున్నవి. రామాయణ భారతయుద్ధముల పౌర్వాపర్యమును బట్టి పర్యాలోచింప శివగీతయే భగవద్గీతకన్న ముందు వెలసినట్లు తలంపనగును. శివప్రసాదసాధకమును, భక్తిజ్ఞాన వైరాగ్యాత్మకమునగు శివయోగమును శివగీత ప్రబోధించును. వీనిరచనా పౌర్వాపర్యము నిర్బాధకముగ విమర్శకులచే నిర్ణీతమయినట్లు కానరాదు. ఆవిషయమెట్లున్నను ముముక్షువులకు రెండునుగూడ మోక్షసాధన ప్రదర్శకములే యనుట నిర్వివాదము.

దుర్గమములగు శివయోగ విషయములను ధారాళమగు శయ్యతో సామాన్యులకుగూడ సుగమములుగఁ బ్రదర్శించిన యీ గ్రంథ

కర్త ప్రతిభ ప్రశంసనీయము. అది శివప్రసాద సంజనితమేయని చెప్పఁ దగును. శివప్రోక్తమగు నీ గీతామృతమును గవి శివపదాబ్జాంకిత మొనర్చు భాగధేయముకూడ మెచ్చదగినది. శివగీత కాంధ్రీకరణములు కొలఁదిగ నింతకుమున్ను రచింపఁబడియున్నను నీకవి వానివార్త యెఱుఁగకయే తనకృతిని రచించినట్లు గ్రంథపఠనమువలననే గ్రహింపఁదగును. సర్వవిధముల వీరియాంధ్రీకరణము సరసమై, పండిత పామర విభేదములేకుండ నెల్లరకు సంతోషముఁ గూర్పఁ జాలునని నేఁదలంచుచున్నాను. పరమేశ్వరుఁడు వీరి కేతాదృశ గ్రంథ రచనోత్సాహము సితోధికముగఁ గలిగించి యందుకు వలయు నాయురారోగ్యైశ్వర్యములను గవితాసంపన్నతను బ్రసాదించుఁగా వుతమని యభిలషించు;

కాకినాడ
18—7—45

విద్వద్విధేయుఁడు
బండారు తమ్మయ్య.

శ్రీ శివాయగురవేనమః

శ్రీయుత గుంటువీరభద్రకవి రచితమగు 'ఆంధ్రశివగీత' నేటికి బాలసూర్యోదయమువలెఁ దమోపహారకముగ వెలువడుట యాంధ్రదేశమునకు సుప్రభాత మనఁ దగియున్నది.

సహజమగు కవితాధారతో నలరారుచు దుర్గ్రహములగు వేదాంతభావములను దేటమాటల నుద్బోధ మొనర్చుచుఁ బండితులకే కాక యొక్కింత యోరిమితో నరయు పామరులకుసైత మాచార్యక మొనరింపఁ జాలియున్నది.

ఎట్టి క్లిష్టభావమైనను నలఁతిమాటలలోఁ దెలియఁ జెప్ప నేర్చినవాఁడె కవియగును. కవితాగుణములలో "తలపెల్ల నక్లిష్టతను బ్రదీపితముగా"నని పింగళి మహాకవిచేసిన పరిగణన కీకావ్య ముదాహరణము కాక మానదని నా నమ్మకము.

ఇట్టి గ్రంథరచనకుఁ బూనుకొనిన యాకవి భక్తుఁడనియు, విజ్ఞుఁడనియు సౌజన్యవిలసితుఁ డనియు నేను మరల వ్రాయుట పునరుక్తి యగును. కవి యుద్దేశ్యములనుబట్టి సర్వము లోకము గ్రహించుకొనును గావున.

ఇట్టి యుత్కృష్టగ్రంథము లింకను బిన్నవయసువాఁడగుటచే నీ కవిచంద్రుఁడు రచించిన కళానైపుణిని గువలయామోదము ఘటిల్లఁజేయ నా పరమశివుఁ డనుగ్రహించుఁగాక!

ఇట్లు శ్రేయోభిలాషి
కవితాభూషణ, విద్వాన్
వెంపరాల సూర్యనారాయణశాస్త్రి
తెలుఁగు పండితుఁడు.

బోర్డు నేషనల్ హైస్కూలు.
రామచంద్రపురము.
16—7—45.

శ్రీశివాయనమః

ఈ శివగీత నాంధ్రీకరించిన గుంటుపల్లి వీరభద్రకవి స్వభావమున మిక్కిలి సౌమ్యుఁడు.

ఆ సౌమ్యత కవితయందును నిండారి నెలకొనియుండుట గమనింపఁదగిన విషయము ఏఘట్టమందరసినను గ్రంథమున వీరి కవితాధార గంగాధారవలె నిరర్గళమై, నిర్మలమై, నిరుపమమై నివ్వటిల్లు. మక్కికి మక్కిగాక వీరి యనువాదము స్వచ్ఛందమై హృదయ హృదయంగమమై జాలువారు.

ఇట్లని విషయ మిసుమంతయు విడువబడినట్లు తోపదు.

ఇట్టి సుకుమారకవనము కేవల ప్రయత్నమున నలవడునదికాదు పూర్వజన్మకృత శివారాధనైక ఫలము. సంస్కృతభాషాభిజ్ఞమగు నాంధ్రపాఠకలోకమున కీ గ్రంథము మహోపకారియై యున్నదని నా పరమవిశ్వాసము.

ఇట్టి పరమపవిత్ర గ్రంథమును రచించి తాను తరించుటయే గాక పఠితృలోకమునకు దరుణోపాయమును సంతరించిన ఏతత్కవి సర్వదా సదాశివానుగ్రహమున సంకల్పితసిద్ధినంది ఇతోధికాభ్యుదయ శ్రీల వన్నెవాసింగాంచి వరలుంగాక!

బోర్డు మధ్యమ పాఠశాల.
ముమ్మిడివరం
12—7—45.

ఇట్లు, విద్వాన్
పండితారాధ్యుల నాగభూషణ కవి.
ఆంధ్రోపాధ్యాయుఁడు.

శ్రీశివాయైనమః

శ్రీ గుంటు వీరభద్రకవిచే రచింపఁబడిన యీ 'ఆంధ్ర శివగీత' లోని కొన్ని పద్యములను జదివినాఁడను. కావ్యమనువాదమైనను స్వతంత్రవస్తునిర్మాణమనిపించుచున్నది. ధారాశుద్ధియును శయ్యాసౌష్ఠవమును బఠితల నీగ్రంథమును బెక్కుమాఱులు చదివింపఁగలవు.

సాధారణముగా భాషాంతరీకరణము దుష్కరకార్యము. అందును శివగీతవంటి యుద్గ్రంథము నాంధ్రీకరించుట మఱింత కష్టమైనపని. అయినను శ్రీవీరభద్రకవి యేతత్కార్యనిర్మాణమును సాధింపగలిగినాఁడు శివగీత శైవప్రతిపాదకము. కవి వీరశైవుఁడు. మతాభినివేశనముతో సహజమైయొప్పు కవితాధారను భద్రముగా నడిపించి వీరభద్రకవి యను ప్రఖ్యాతికిఁ బాత్రమయినాఁడు.

భాషాసంస్కారమును, బ్రయోగవిజ్ఞానమును గావ్యమునం దచ్చటచ్చటఁ బొడగట్టుచున్నవి.

పుస్తకభాండాగారములయందేగాక ఉన్నత కళాశాలలయందు పాఠ్యగ్రంథమై పెక్కుమందికి వాఙ్మయవిజ్ఞానము చేకూర్పఁగల దని నా నమ్మకము.

ఇట్టి గ్రంథముల నింకను గొన్నిటిని రచియించునటులు సహృదయలోక మీ కవి నాశీర్వదించుఁగాక!

Teacher, Board Middle School,
Mummidivaram.
13—7—45.

ఇట్లు కవితావిశారద
పండితారాధ్యుల
సూర్యనారాయణమూర్తి.

శ్రీ ర స్తు

చిరంజీవి గుంటు వీరభద్రయ కాశీర్వచన పూర్వకంబుగా నొసంగిన పద్యములు.

మ॥ అధికాసక్తి కవిత్వమందొనర బాల్యమ్మాది సద్భక్తి ధీ
నిధులన్, స్వాదుకవిత్వతత్త్వవిదులన్ సేవించుటన్ ద్వన్మనో
రథసంసిద్ధిగఁ దియ్యనౌకవిత సంప్రాప్తించె నీకద్ది వా
ర్నిధిసంసారముదాటనోడయగుచున్ జేకూర్చెడిన్ మోక్షమున్.

మ॥ బడికింబోయినవాఁడవో! గురులసేవన్ జేసి శాస్త్రార్థముల్
బడయన్ జాలినవాఁడవో! నిరతమున్ వాణిజ్యమార్గంబునన్
గడపన్ జూచితిగాదె జీవనపుటిక్కట్లన్; గవిత్వంబు వెం
బడిజీవించెడు భాగ్యమబ్బుట తపఃప్రాప్తింగదా! భద్రయా!

ఉ॥ సన్నని నూలుదెచ్చి సరిసాగనొనర్చుచుఁ జక్కనేయు నా
పన్నిదమె నీ కవిత్వమున బాగుగఁ గన్పడుఁగాని నిన్నర
మ్మన్న, కవిత్వమున్ వినిచి మాన్యతిచేఁ దృణమేనొసంగి, పో
మ్మన్న కవీంద్రకల్పకు జమాపతి భోజుఁడె కానరాఁడుగా!

చ॥ సరసపదాళిచే సరససంధులచే శివపర్వధర్మమై
వరలిన భావసూనసర బంధురతన్ "శివగీత" నొప్పుగా
నిరవధికప్రమోదరస నిక్షితబుద్ధిని దెన్గుజేసి యం
దఱకును ముక్తికాంతపయి తాపముఁగూర్చితి; నేర్పు నీదెకా!

ఉ॥ శ్రీయుఁ జిరాయువున్ గలిగి చిత్తమునన్ గురుభక్తిఁగల్గి, భ
ద్రాయ నమశ్శివాయ వరదాయ సమర్పితమంచు దివ్యపా
రాయణ మాచరింపుచుఁ బరాత్పరుఁ గొల్చుచు, వీరభద్ర! నీ
కీ యిహమందు గల్గినవి యీశు సమర్పితమంచు నెన్నుమీ!

బోర్డు హైస్కూలు.
అమలాపురము.
16—7—45.

ఇట్లు,
చాగంటి విశ్వపతిశాస్త్రి.
బి. యె. బి. యిడి.

పత్రికాభిప్రాయములు.

శ్రీ రామకృష్ణ పత్రిక. 1945 అక్టోబరు.

పద్మపురాణాంతర్గతమగు శివగీతకు ఇది తెలుగుసేత. అనువాదము ధారాళముగ నడచినది. శివభక్తులును, ఆధ్యాత్మిక చింతాపరులును అగువారు చదివి ఆనందింపదగిన గ్రంథము. కవిగారీ రీతిగనే అననూదితములగు ఇతర గీతలనుగూడ తెనిగించినచో, చక్కటి సారస్వత సేవయగునని మా విశ్వాసము

ఆంధ్రపత్రిక. 7-10-1945

భగవద్గీతకు ప్రతిధ్వనిగా వెలసిన గీతలు పెక్కు. అందు ఈ శివగీత యొకటి. వీరభద్రకవిగారు పద్మపురాణాంతర్గతమగు ఈ గీతను నాల్గు ఆశ్వాసములలో పద్యరూపమున తెలుగున గూర్చినారు. ధార బాగున్నది. ఆధ్యాత్మిక పిపాసగలవారు చదివి ఆనందింపగలరు.

ఆంధ్రపత్రిక. 9-9-1945

మహాభారతాంతర్గతమైన భగవద్గీతవలె పద్మపురాణాంతర్గతమగు శివగీత కూడముఖ్యమైన వేదాంత గ్రథాలలో ఒకటి. ఈ పుస్తకము పరమశివునిచే రావణసంహారసాధకంగా రామాయణవీరుడైన రామచంద్రునికి బోధించబడినట్లు కనిపిస్తున్నది. భగవద్గీతవలె తక్కిన గీతలు (శివగీత, ఉత్తరగీత, రుద్రగీత, బ్రహ్మగీత, గురుగీత, మొదలైనవి.) ఎక్కువ ప్రచారంలోనికి రాలేదు. భగవద్గీతకు ఆంధ్రీకరణాలు ఎన్నో ఉన్నవి. ఈ శివగీతకు ఒకటి రెండు ఆధ్రీకరణాలున్నవని జనశ్రుతి. కాని, అవి ఎక్కడ ప్రచారంలో ఉన్నట్లు కనిపించదు.

దుర్గమములగు శివయోగ విషయాలను సామాన్యులకు సుగమములుగా ఉండేటట్లు ఆంధ్రీకరించిన ఈ గ్రంథకర్త కృషిప్రశంశనీయము. ఈ అనువాదము మక్కికి మక్కి కాకుండా, చదువరులకు స్వతంత్రరచన అనే భావం కలిగిస్తున్నది. తత్వ సాంకేతికములైన పట్టులలో మాత్రం కవి యథామూలంగా ఆంధ్రీకరించాడు. కాని, తదితర ఘట్టాలలో స్వాతంత్ర్యం వహించి కొన్నిమార్పులు, కూర్పులతో రచన సాగించాడు. ఈ కావ్యంలో ముఖ్యంగా దారాశుద్ధి, శయ్యాసౌష్ఠవము పఠితలను ఎక్కువగా ఆకర్షిస్తున్నవి.

—: శ్రీ ఇనుమర్తి వీరభద్రరావుగారి వంశాభివర్ణము. :—

సీ॥ ఇంద్రాది దేవది గీశులకుంబాలు,
టాకులు వసనంబు లైననాడు
మాంగళ్యముల సుమారమాభారతుల్
కట్టంగ సూత్రముల్ కననినాడు
కాలకంఠుండుంగూడ కట్ట వస్త్రము లేక
గజచర్మము న్మోయిం గప్పునాడు
దాసుకావనవాని దారలు భారవకా
నారచీరలుగట్టి నడచుచునాడు.

గీ॥ సురలు వేడంగం గరుణించి పరమశివుండు
ఫాలనేత్రంబునుండి సంభవమొనర్ప
వస్త్రసూత్ర ప్రదానతా ప్రవరుండౌచు
వరలు విజితామరర్షి! దేవలమహర్షి.

క॥ ఆ దేవలము నికులమున
బ్రాదుర్భవులైన వ్యాఘ్రపాదర్షి సుగో
త్రోదితు లినుమర్త్యన్వయు
లాదట శివపాదసేవ నాత్తమనీషుల్.

సీ॥ శివపాదనీరేజ సేవామిళిందాయు
మానులు; శ్రీయినుమర్తివారు;
సరసవచస్సార సారస్వత కళాభి
మానులు; శ్రీయినుమర్తివారు;
సకలవిద్వచ్ఛ్రేష్ఠ విశ్వేరనుతాం చద్గ్రంథ
కర్తలు; శ్రీయినుమర్తివారు;
భూరిగౌరవయశః పూరితాఖిల దిశా
వర్తులు; శ్రీయినుమర్తివారు;

XI

గీ॥ అట్టి సద్వంశవర్ధిష్ణుఁడై జనించె
వీరభద్రాభిధానుం డుదారగుణుఁడు
శేషమాంబా సతీమణిం జెట్టఁబట్టి
కనియె సిరిసంపదలు సుధీ గణ్యలీల. ౩

గీ॥ శేషమాంబికాసుగుణవిశేష మెన్న
నలవిగా దల్ల వేనోళ్ళ చిలువకైన!
ధవునిఁబూజించు న య్యుమాధవుఁదలంచుఁ
గష్టకాలాన బేదలఁ గనికరించు. ౪

గీ॥ వెలసె శ్రీ శేషమాంబికా వీరభద్ర
దంపతులకుం గుమారుం దలంపఁజేయు
తనయుఁడాతండు సద్గుణ ఖని, గిరీశ!
పాదసద్భక్తి వృషరాజు! బసవరాజు! ౫

గీ॥ శీతనగరాజ వంశసంపూత,లోక
మాత, గౌరీమహాదేవి మాన్యచరితఁ
బోలుగౌరిపేరున బొల్చు పొలతిఁబెండ్లి
యాడె బసవరా జల విబుధాళిపొగడ. ౬

క॥ ఆగౌరీ బసవాఖ్యులు
శ్రీగౌరీ శివు లనంగఁ జెలువారంగా
బాగుగ బుధ సన్నుతగుణ
భోగంబుల నలరి రెలమి భూరిశ్రీలన్. ౭

క॥ పూవుం దావియుననఁగా
నా వెన్నల నెలయు ననఁగ నంచితగతియై
యావారల దాంపత్యం
బీవసుధాస్థలిఁ జెలంగు నెంతయుఁబ్రీతిన్. ౮

XII

గీ. [illegible]సాదుల [illegible]తురు పేర్మితోడ
సుకవిబుధుల బూజింతుర్ గురుతరముగ
వారి త్యాగవిహారలు వాడిపంట
[illegible]మంచునా జంటకెప్డు. ౯

గీ. వారి కొమరుని శ్రీవీరభద్రరావు
[illegible] జన నిర్మాణ ప్రభవమంది
శ్రీ వెలంగని వంశవర్ధిష్ణుడౌచుఁ
[illegible] రాజాదరములు దేలంప. ౧౦

గీ. [illegible] రాణి కామాక్షి విమలసుగుణ
[illegible] శ్రమ [illegible] వధూటి
యక్కచెల్లెండ్రు వీరభద్రాహ్వయునకు
[illegible] ధర్మయుతలు. ౧౧

గీ. [illegible] హేమాద్రిశిఖరంబు నందుఁ
[illegible] కారణమునఁ
[illegible] జలపాన భూరిమహిమ
[illegible]క్షమణా. ౧౨

గీ. [illegible]
[illegible]
[illegible]
లోపము [illegible]కలిమిన్. ౧౩

సీ. [illegible] యందుదయించినట్టి స
[illegible], బుధగణ్య, సద్గుణప్రధాన, స
[illegible], గుణసమ్మతకాంతను వీరనాగమాం
బాంబను [illegible]రాయలు స్వకాంతగఁ గైకొనె గార్హపత్యమున్. ౧౪

చ॥ వినయము దైవభక్తి, కడుఁ బేదలయం దనురక్తి, భర్తృప
ద్వనరుహసేవనానిరతి, భద్రిసదాగతిగాఁ జరించు పా
వనవనితామతల్లి, కవివర్ణితసద్గుణవల్లి చెల్ల రెం
డనుభువి వీరనాగమ యనూనగుణాళిని బోల్ప నెవ్వరున్. ౧౫

క॥ పతిభక్తి దైవభక్తియు
క్షితిగురుజనరక్తి దీనసేవాసక్తుల్
మతిగల నారీరత్నం
బతులితములు వీర నాగమాంబ గుణంబుల్. ౧౬

చ॥ పరువు, ప్రతిష్ఠయున్, సరసభావముఁ బండితసత్కవీశ్వరా
దరణ, కళాప్రపూర్ణత, యుదారత, శ్రీయునుమర్తి వంశశే
ఖరుఁడగు భద్రిరాయల ముఖంబను చందురునందుఁ దోఁచు సు
స్థిరముగ నెల్లవేళల విశేషకళల్ కవికైరవాళికిన్. ౧౭

గీ॥ నిరుపమా నాంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రె
సునకు నధ్యక్షుఁడైన యశోధనుండు
ప్రథితవాణిజ్య విద్యాధురంధరుండు ౧౮
ఆర్యవినుతుండు, వీరభద్రాహ్వయుండు

ఆ॥ వె॥ అతని దేశభక్తి యాంధ్రభాషాసక్తి
దైవభక్తి శ్రితవితానరక్తి
యమలతరమృదూక్తి యౌదార్య గుణశక్తి
కనఁగ లట్టివారి కనుభవంబు. ౨౦

సీ॥ ఎవ్వాని పాలననిల నాంధ్రరాష్ట్రాన
విలసిల్లె నల "ప్రావిన్సిలు సొసైటి"
ఎవ్వాని మొగమునం దిరవొందునిరతంబు
శశ్వన్నిర్మల శాంతరసము

ఎవ్వానిహృదయాన నివ్వటిల్లును స్వకీ
యార్థిజనోపకారైకధిషణ
ఎవ్వాని మానసమునం దెనయుస్వచ్ఛందమై
యలరామకృష్ణ బోధామృతంబు

అట్టి యనుపమ [illegible] వంశసుధాబ్ధికువల
[illegible] దైన వీరభద్రాహ్వయుండు
[illegible] నాపకేల [illegible]నుతుండు
[illegible] సన్నుతాస్థానుండుగాడె ? ౧౦

[illegible] వృథుగుణమ్ముల ప్రోవు
[illegible]యను కెలదిమిన్న
[illegible]గాంచె పాతలందఱుం దరియింపఁ
[illegible] రామాఖ్య నింతినోర్తు. ౧౧

[illegible] ప్రసాదముల సంతతి బసవరాజు
[illegible]కృష్ణాహ్వయుఁడుఁ, శారదామణియను
[illegible] యొక్కర్తు పొల్పుమీర
[illegible] గుల వర్ధమానగతుల. ౧౨

[illegible] శారదుం డైనఘనుఁడు
[illegible] "యింకి" [illegible]వినంది
[illegible]
[illegible]
[illegible]
[illegible] ౧౩

[illegible]
[illegible] శ్రీ శంభురాజీన్
[illegible]
[illegible] నిఁశోధిలుమన్. ౧౪



కృతికర్త:

శ్రీ గంటి [illegible]

శ్రీ ఇనమర్తి వీరభద్రరావుగారు

గీ॥ పూత శివగీత రెండవ ముద్రణంబు
సేయఁ జేయూత నొసఁగిన శ్రీయుతుండు
సరస మితభాషణుండు విస్తారియశుఁడు
ఆర్య వినుతుండు వీరభద్రాహ్వయుండు.

వీరి ధర్మపత్ని కీ॥ శే॥ శ్రీమతి వీరనాగమ్మగారు
(జననము: దుందుభి సం॥ వైశాఖ శు ॥ ది 2-5-1922
పరిణామము: మన్మథ సం॥ మాఘ పూర్ణిమ ది 25-2-1956)

క॥ పతిభక్తి దైవభక్తియు
సతులిత గురుభక్తి శ్రితజనావనరక్తుల్
మితినెనయు నొప్పుగల సతి
యతిగుణవతి వీరనాగమాంబ । తలంపన్.



శ్రీ [illegible] వేంకటరత్నముగారు

గీ॥ లక్షలుంగోట్లు ధనమున్న యక్షపతులుఁ
జేయఁజాలని సత్కృతుల్ చేయుఘనుఁడు
దీనజన బాంధవుండు సుధీనుతుండు
అతఁడు వేంకటరత్న సమాహ్వయుండు

వీరి ధర్మపత్ని చి॥ సౌ॥ కటాక్షమ్మగారు

క॥ క్షితి నేడుగడ విభుండని
పతిసేవా మగ్నయౌచు పావనమతిఁ దా
నతిథుల నభ్యాగత తతి
నతిముదమున నోము నీ కటాక్షమ క్షమతో॥

ఓం.

శ్రీ మదుమా రామలింగేశ్వరాభ్యాంనమః

శ్రీమదాంధ్ర శివగీత

ప్రథమాశ్వాసము.

ఇష్టదేవతాస్తుతి.

శ్రీకైవల్యదకారణంబు సుమన స్స్వ్యం బవేద్యంబు, స
ల్లోకాతీత మనశ్వరంబు మునిహృ ల్లోలత్వహృద్యంబు, మో
క్షైకాధార మనాద్యవంద్య మఘ పారావారపోతంబు, శో
భాకేంద్రంబు సుఖాస్పదంబగు పరబ్రహ్మంబుఁ జింతించెదన్. 1

ఉ॥ శీతమయూఖరేఖవిల సిల్లఁగ నౌదల భూషణక్రియన్
శీతనగాధిరాట్సుత వసింపఁగ భవ్యనిజార్ధదేహమం
దాతతలోక సంతతికి నయ్యుయి నమ్మియుఁ దానమైన యా
నేత మహేశ్వరుండు మము నెమ్మి నభీష్టములిచ్చి ప్రోచుతన్. 2

క॥ వారణవదనుని విఘ్నని
వారణు భువనత్రయాత్మ వందితపదు వి
ద్యారంభుని హేరంబునిఁ
గోరిక లీడేర్పఁగోరి కొల్తున్ దొల్తన్. 3

సీ॥ పొసఁగవిచ్చిన తమ్మి పుట్టింటి జవరాలి
కోడలై యలరునే కోమలాంగి
నిక్కపు జగమేలు నేర్పరిగారాబుఁ
బట్టంపురాణియై పణఁతిమిన్న

తనుఁగొల్చునవల తల వాకిళులఁజేరి
నటియించుచుండునే నలిననయన
తొలిపల్కుఁబూడిగ మ్ములుసేయ చెలులుగాఁ
గ్రాలునే యలికుల నీలవేణి

యల్లపొత్తంపు ముత్తైదు వైనవాణి
వీణె యున్మాలకెంగేల వెలయుదాని
శారదాంబను నా మదిన్ సంస్మరింతు
నధివసింపఁగ నా నాల్కఁ సుధలుచిల్క. 4

ఉ॥ శీతధరాధరేంద్రమగృహ సీమఁ జెలంగజనించి, భక్తిమై
భూతపతి న్వరించి తప ముం బొనరించి కుమారుఁ గాంచి దే
వాతతవైరి మ్రైన నసురాళి నడంచిన సర్వమంగళా
మాతకృప న్వహించి యప మానశుభంబులు మాకొసంగుతన్. 5

చ॥ కమలము లున్కిపట్టులయి కాంతఁజరించెడి తల్లియెల్లలో
కము లొనరించునేరు పరి గాటపుఁబేర్మిడిఁ గన్నతల్లి కూ
రిమిఁ దనుఁగొల్చువారలకు శ్రీలొడఁగూర్చెడి తల్లితల్లియౌ
కమలను గొల్తు నెమ్మదిని గావమ మున్సిరులిచ్చి నిచ్చలున్. 6

మ॥ కరవీణా నిజగాననిస్వనములన్ గల్గింప సంతోష వి
స్ఫురితాంబాత్ముకు భారతీసతి, లస త్ఫుల్లాబ్జ పీఠంబునన్
బరమానందముతో వెలుంగెడి శతానందున్ సురజ్యేష్ఠున
వ్యాకరవిందాసనునిన్ దలంచెదను బూర్ణాయుర్బల ప్రాప్తికై. 7

ఉ॥ లోకము లన్నియుం గనుప్ర లోపలనున్నను లోప మించుకే
లేక నిరంతరోత్సుకత లీలగఁ బోషణసేయు చెప్పు నా
కేక నివాసినీసతి స్వలీల నురమ్మునఁ గ్రాలనొప్పు సు
శ్లోకరు నాదివిష్ణుమతి జేసెద నెమ్మది మమ్మునోమఁగన్ ॥ 8

గురుజనసంస్మృతి

గీ॥ విశ్వ సంరక్షకుండు సర్వేశ్వరుఁడని
యెంచి హృద్భక్తినీశు సేవించి యమృత
పదము నెందెను మా చిన్న వయసునందె
యట్టి నాతండ్రి సుబ్బరా యార్యుఁ దలఁతు॥ 9

మ॥ తలిదండ్రుల్భువి మాకు లేరనెడి చింతన్బాపి యెల్లప్డు భా
సిలువాత్సల్యముసూపి మాపనులకై చేదోడువాదోడు ని
ర్మలుఁడై పౌల్చెడి పిన్నతండ్రి సుధీ వీరబ్రహ్మనాముండు నీ
శ్చలచిత్తుం డతనిన్భజించెద నజస్రంబున్ గృతజ్ఞుండనై॥ 10

మ॥ గరిమెన్ నాగటిఁగట్టుఁగత్తి నొనరం గాఁదాల్చి యేండ్లిర్వదా
వరుసన్ బుచ్చి తెలుంగుబాసకయి సేవల్సేసి శ్రీరాము స
చ్చరితన్ వ్రాసియొసంగె రామునకె యిచ్చున్ గాన్క యేపండితుం
డరయన్ దక్షవి మద్గురుం దలఁతు యోగానంద యోగీంద్రునిన్॥11

సీ॥ ఏ శైవ శీలుండు శ్రీశైల వరమఠ
గాయత్రిపీఠిఁ బ్రకాశమందు
నల ముదునూరి సింహాసనంబున మహా
ధ్యక్షపదమునఁ జెన్నారి దేవ
లాన్వయ గురువర్యుఁ డయి శిష్యకోటికి
నెలమిఁ జిన్మయ దీక్ష లిడి యశమ్ము
దిక్కులన్వెలయించి దేశాటనంబునన్
బరవాది జయరమం బడసె నల్ల
కారుపర్తికులాబ్ధి రాకావిధుండు
దివ్య మళయాళ భగవతీ దేవతాప్ర
సన్నుఁడౌ నాగలింగార్య సద్గురుండు
స్వకుల పరకుల బహుశిష్య సన్నుతుండు॥ 12

సీ॥ అయ్యస్వామికిం జతు ర్థాత్మసూతి
శైవ సదాచార సంపన్నుఁ డౌ కుమార
వల్లికాన్తనైకోటాము మాన్య వైద్య
సంస్మరింతు మల్లింగ దీక్షాగురు నెద ॥ 13

క॥ పరిపుష్టాన్వయ రత్నా
కరనారా హిమకరుండు ఘన ధీమణి శ్రీ
కర వేంకటరత్నాహ్వయ
గురుమణినే నాత్మరక్తిఁ గొల్చెద భక్తిన్ ॥ 14

సీ॥ కౌశికస్త్ర్యన్వయాబ్ధి రా కాశశాంకు
నాగలింగాహ్వయ తృతీయ నందనుఘను
ఖ్యాతి బోధనా చారత జనకనిభుని
న్యాభిధేయ నిర్మిత భజ నాలయమణిఁ
జిరవినుతుని సుబ్రహ్మణ్య గురువతంసుఁ
బూని స్మరియింతు సతతమ్ము మానసమున ॥ 15

సీ॥ ఉత్కృతి రచింప నను బ్రోత్సహించినకవి
రెంపరాల కులాబ్ధోధి విధుఁడు బుధుఁడు
సంస్కృతాంధ్రోరు భాషా విశారదుండు
సూర్యనారాయణావనీ సురు నుతింతు ॥ 16

సీ॥ అనయమున్నాము సేమంబు లరయు సుమతి
నాదుకింకేశ శతకవి రచయితయును
నయిన ఘన వంశాబ్ధి తా రాకానాథు
ప్రసాదరావుకవి నెంతుఁ జిత్తమందు ॥ 17

ఉ॥ కాళిదాసాహ్వయ కంధి శీతగభస్తి
సత్కృతైశ్వర్య హస్తి సత్వమూర్తి
విరూపాక్షు విలసిల్లు గురుమిత్రు
మది నుతింతు నెప్పు మమతతోడ 18

పూర్వాధునిక కవిస్మృతి.

గీ॥ వ్యాసు వల్మీకభవుఁ గాళి దాసు మాఘు
13 దండి భవభూతి శ్రీహర్ష మండలేశు
ముఖ్యగీర్వాణ సత్కవి పుంగవులకు
నతులొనర్చెద హృద్భక్తి నతులరక్తి 19

ఉ॥ చేతమునందు సంస్తవము సేయుదునన్నయఁ దిక్కనార్యునిన్
14 బూతచరిత్రు భాగవత భూషణుఁ బోతనఁ బెద్దనన్ గవి
వ్రాత విభూషుమూర్తిఁ గవి రాజును ధూర్జటిఁ దిమ్మనన్ మహా
ఖ్యాతులఁదొంటియాంధ్రకవి గణ్యులఁ బేర్కొని వాగ్విభూతికిన్ ॥ 20

గీ॥ ఆధునిక కవిశ్రేష్ఠుల కందఱకును
వందనమ్ములు పొనరింతు భావమందు
వారివారి లాక్షణిక ప్రబంధపుష్ప
15 మాలికల బంభరంబునై క్రోలి రసము. 21

ఉ॥ వాదము భేదమన్ననుడి స్వప్నమునందుఁ దలంపఁబోని స
మ్మోదనితాంతశాంత సుధి పూతచరిత్రుఁ డుమామనోహర
శ్రీద పవిత్ర పాదసర సీజ సుధారసపాన మత్తష
16 ట్పాదనిభుండు విశ్వపతి భాసుర కీర్తికవిత్వమూర్తియున్. 22

గీ॥ అట్టి చాగంటివంశ దుగ్ధాబ్ధిచంద్రు
ధీర పేరలింగార్య బంగారమలకు
గర్భశుక్తి ముక్తాఫల గ్రామణి హృదిఁ
17 దలఁతు ననురక్తి సూక్తి సంతతసుభక్తి. 23

గీ॥ సర్వ సర్వంసహాధ్యక్ష సభలయందు
భూరి సత్కారములనంది పేరుపొంది
నట్టి సత్కవిచంద్రు శతావధానిఁ
18 జెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిఁ జేయుదు నుతి. 24

క॥ శ్రీపాదవంశ జలధి ని
శాపతి కవిసార్వభౌమ శశ్వద్బిరుదో
ద్దీపితుని శతాధికకృతి
దీపుని శ్రీకృష్ణమూర్తి ధీమణిఁ గొల్తున్. 25

సీ॥ కొత్తపేటస్థ పాఠశాలోత్తమోప
దేశికాధిక్య పీఠస్థ దేశికమణి
కసుకవిగార్లంక వంశాబ్ధి సోమనిభుని
సత్యనారాయణాఖ్యుని సంస్తుతింతు. 26

గీ॥ పండితారాధ్య గురుపీఠ మండనుఁడగు
సూర్యనారాయణాహ్వయ సుకవిమణికిఁ
దత్సహోదరరత్నమై తనరు నాగ
భూషణాఖ్యున కేను గైమోడ్పు లిడుదు. 27

సీ॥ వాసి మీఱు నారాయణ దాసనంగు
దత్తు "వాగ్గేయ కారహర్యక్షు" బిరుద
వర విరాజితకట్టాన్వవాయచంద్రు
నచ్ఛయశస్సాంద్రుఁ దలఁచెద స్వాత్మయందు 28

క॥ బండారు వంశ భూషణుఁ
బండితసత్కవి విమర్శవాఙ్మండనునిన్
నిండారు మనముతోనే
దండంబులొనర్తు పేరుఁ దమ్మయధీరున్. 29

చ॥ తెలుఁగు కవిత్వమందు గడి దేఱిన మేటిబుధుండుఁ బండితా
వళి నుతులందె సత్కృశ మహారముగా గడియించిమించు న
య్యలఘుని నల్లవంశకలశాబ్ధి శశిన్ జినరెడ్డినాయనిన్
దలఁచెద నాత్మలోపల సదా గురుభక్తి పురస్సరంబుగన్. 30

వ. అని యిష్టదేవతాస్తుతియును, గురుజనసంస్తుతియును పూర్వా
ఘనికకవిస్మృతియుం బొనర్చి మదీయవంశావతారం బభివర్ణించెద. —

కవి వంశాభి వర్ణనము.

క॥ శ్రీకర శంకర నిటలా
లోకమునం బుట్టె దేవ లోకోత్తరుఁడై
నాకులకిక సూత్రపటా
నీకము దేవలమహర్షి నిస్తులకీర్తిన్.

క॥ ఆ దేవల ఋషివంశమున
గీదయింటొడయిన హారిత దేవర్షి యొకఁ
డాదిజనిం చెందగ్గో
త్రోదయమై గుంటువంశ ముర్విం బర్వెన్.

ఉ॥ ఆ యనవద్యవంశమణి నై యుదయించె నృసింహనామధే
యాయత సద్గుణుం డతని కాత్మభవద్వయ ముద్భవించె సు
బ్రాయఁడు నంకయాహ్వయుఁడు రాజితకీర్తివిశాలురై యుమా
నాయక పాదపద్మభజ నప్రథితుల్ విహితుల్ బుధాసతుల్.

గీ॥ అందు జ్యేష్ఠుండు సుబ్బరా యార్యనగుఁడు
వస్త్రనిర్మాణ నైపుణ్య పండితమణి
వడసె శ్రీనణమ్మ యన్ధర్మ పత్నియందు
నయగుణవిధేయు, నరసింహ నామధేయు.

ఉ॥ గానకళా విశారదుఁడు కాయజసంహార పాదసారస
ధ్యానమరందపాన నిపుణైక మదభ్రమరాయమాణుఁ డెం
తేనట శాస్త్రకోవిదుఁ డసీన సుధీజన సన్నుతుండుఁ దా
నా నరసింహనాము సుగుణాగ్రణి నాదు పితామహుండహో.

క॥ ఆయన వివాహమాడెన్
శ్రీయువతీ సుగుణజాత శీలోపేతన్
హాయిగ నాయమవీరమ
నాయతమతి రమనుగొన్న హరిచందమునన్.

క॥ ఆ వీరమ నరసింహుల
కావిర్భావమ్ము నెంది రాత్మజు లిర్వుర్
ధీవరులు సుబ్బరాయఁడు
శ్రీ వీరబ్రహ్మ మనెడి చిన్నెలతోడన్.

క॥ ఆ యగ్రజుఁడౌ సుబ్బా
రాయని కలకారుపర్తి రాజత్కులజుం
డై యెసఁగు సాంబుపుత్రిక
నాయతగుణపేటి సూరమాఖ్యా వధూటిన్.

గీ॥ పెండ్లి సేసిరి సంతుష్టిఁ బెద్దలరసి
తద్వధూవర గర్భసంతానమాచు
సోదరుల మిద్దఱము నొక్క సోదరియును
వెలసితిమి తల్లిపుట్టింటఁ బేర్మినంత.

ఆ॥ వె॥ పిన్ననాఁడె మమ్ముఁ దన్నుఁగన్నట్టి యా
సాంబమూర్తి సుందరాంబ లకిడి
యేఁగెఁ బుణ్యగతికి నేతల్లి సాధ్వియౌ
తల్లి సూరమ యల తల్లిఁదలఁతు.

గీ॥ పిదప నేజాదికేచనెఁ బితయు మమ్ము
డించి హృద్భక్తి శంభుసేవించి యమృత
పదమునొందెను మా పిన్న వయసునందె
యట్టి మా తండ్రి సుబ్బరాయనిఁ దలంతు.

ఉ॥ తాతయు నేతయుం బితయు దాతయుఁ దానయి ప్రీతిఁ బెంచె హా
మాతయుఁదండ్రియున్విడువ మమ్ముఁ గుమారులమాడ్కిఁ గాంచి వి
ద్యాతత బుద్ధిశుద్ధియిడి ; యల్లదయాళునిఁ గారుపర్తి సం
పూతకులేందుఁ గొల్తు హృది పూర్వకభక్తిని సాంబమూర్తినిన్.

గీ॥ కడుపున న్మామకాంబను గాంచి కనులఁ
గాంచియున్మముంగరమారఁ బెంచి పెద్ద
సేసి యే యవ్వసంస్మృతిం బాసె నొవ్వ
కా మెఁ ద్రిపురసుందరిని మ దాత్మనుంతు.

ఆ॥ వె॥ వృషసమాప్తపుష్య కృష్ణ తృతీయేందు
వాసరము నయందు భాస్కరాస్త
మయముతోన యస్త మయమందె నవ్వామ
దంబయంబ సుంద రాంబ యకట.

ఆ॥ వె॥ పుట్టిపెరిగి విషయ భూఃజాతమునఁ బండి
పడియె దైననియమ వాత హాతిని
నేఁడుమమ్ముఁ బేర్మి నెమ్మిఁ బెంచినయమ్మ
యవ్వముసలిపండు నందెముక్తి.

గీ॥ అరయ నా తండ్రికనుజాతుఁ డైన యాతఁ
డాదినుండియుం బెరిగెన మ్మమ్మయింట
విలసవిల్లి యనంబడు వీటియందు
నార్యపరులు వీరబ్రహ్మమనెడి సంజ్ఞ.

క॥ ధీరునిఁగాఁ బేర్మి సదా
చారునిఁగా నయగుణాసువి చారునిఁగా నిం
పారం బెంచెందానా
వీరమ పేరింటియవ్వ వీనిం గూర్మిన్.

గీ॥ భద్రగుణపేటి భద్రమాంబావధూటిఁ
బెండ్లి యొనరించె నయ్యవ్వ పేర్మి నవ్వ
టిల్ల సారిది నతండు కొమాళ్ళఁ గనియె
నిర్వురిని భద్రమాఁబయం దింపు నింపి.

గీ॥ అంత నామె స్వర్గస్థురాలౌటవలన
లలిత లక్షణాన్వితమహాలక్ష్మి భద్ర
లక్ష్మి నాతఁడు చేపట్టె లక్ష్మియనుచు
రహిరమాదేవి నిండార రాజుఁడనంగ

క॥ మాతామహు గేహమున స
మాతుల సోదరుఁడనౌచు మనుచున్న ననుం
బ్రీతి మదీయ పితృవ్యుం
డాతతకృపఁ దెచ్చె నిజగృహమునకుఁ బేర్మిన్.

మ॥ తలిదండ్రుల్ భువి మాకు లేరనెడి చింతన్బాపి యెల్లప్పు నె
చ్చెలివోల్కిం జనవిచ్చి మా పనులకున్ జేదోడుగాఁ బొల్చె ని
ర్మలుఁడై మజ్జనకానుజుండయిన వీరబ్రహ్మనాముండు ని
శ్చలచిత్తుం డతని న్భజించెద నజస్రమ్మున్ గృతజ్ఞుండనై.

గీ॥ విలసవిల్లి యనందగు పేటియందు
నాఁటినుండియు నున్నాఁడ నాకితండు
తోడునీడయై కడుఁ బ్రేమఁ జూడ సుఖిత
విమలగుణశాలి, నిజకులాబ్జాంశుమాలి.

గీ॥ వీరభద్ర సుబ్రహ్మణ్య విశ్రుతాభి
ధేయులము సూరమకు సుబ్బరాయనికిని
సంభవులమందు నేనె జ్యేష్ఠ ప్రసూతి
వీరభద్రయ్య కవియనన్ వెలయువాఁడ.

కృ తి ప్ర స్తా వ న.

క॥ శ్రీకై_వల్యప్రదము శు
భాకరము మహోముదమ్ము నమృతాభమ్మౌ
నీ కల్యాణచరిత్రము
వాకొన నిను మదినినిల్పి భజియింతు శివా!

క॥ ఏ కావ్యము విరచించియు
నీ కర్మశరీరబంధ మెడలింతున న
న్నా కాత్మఁదోఁచె నీ దగు
శ్రీకర శివగీత తెలుఁగు సేతయని శివా!

చ॥ అని కొనినంత శీఘ్రముగ నయ్యెను నీ కృతి తెల్గుసేయుటల్
జనిత వివేకసంపదను శంకర! నీ కరుణోద్ధ దృష్టిచే
ననఘ! మహాప్రసాదమిదె యంచుఁ దలంతుఁ ద్వదంఘ్రిభక్తిభా
జనులు సతంబునుంగొలువఁ జయ్యనఁ జెల్లవె వాంఛితార్థముల్?

ఉ॥ ఏకవియేని నీ విటవసించినదాదియు నేఁటిదాఁక నీ
కేకృతియైన నిచ్చెనఁటె యిప్పటికీ శివగీతికీర్తియా
నీ కృతికన్య నీ కిడితి నేలుము మేకొని నెమ్మిఁగాంచి నీ
వాకమాలాప్త చంద్రభ మహర్షులు నిల్చెడి యంతకేశ్వరా!

శా॥ శ్రీపద్మాసన పద్మనేత్రవిబుధేశ్వవార్హ్యాపాదద్వయా
నీ పాదాంబురుహార్చనామృతమె యెంతేనస్మదీయాంబర
వ్యాపారాంకుర వృద్ధిదంబనుచు నా యాత్మన్నితాంతాశయం
బేపారంగ దిగంబరాకొలుచుచే నిట్లుంటి ముక్కంటిసూ.

క॥ నీ దగు చరితము చదువుల
పేదనువ్రాయంగఁబూని వేఁడెద నెదలో
వేదాంతవేద్య దయచెయి
సాదరహృది సాయపడవె యార్యా! దయితా!

క॥ కావున వాక్సాహాయ్యము
నీవే యొనరింతువనెడి నెఱినమ్మికచే
దేవేశ పూనికొంటిని
గావవె యీ కావ్యరచన కడముట్టశివా!

చ॥ తమప్రభ మాటుసెందునని దంభహృదుల్ మదినెంచినుంతయున్
గ్రమమగు వాక్సహాయముపొ నర్పఁగబూనరుగాక హాయిఁకన్?
సమమతులైన సజ్జనులు సాయముసల్పక యుంద్రెయెయ్యెడన్?
విమల భవత్పదబ్జయుగ విశ్రుతబంభరభక్తపంక్తికిన్.

క॥ ఇట్టి మహాభాగ్యము తొలి
పుట్టువునం జల్పినట్టి పున్నెమ్మునన
న్పట్టెనని నమ్మితుష్టి
న్నెట్టుల నీ కృతి నొనర్చ నెగడితినీశా.

క॥ ఈ పయినన్నిటికీవే
ప్రాపయిరక్షింతుకాక భక్తత్రాతా!
కోపాయిత మానేతా!
కావాడనె యిహ పరాలు గల్గించి శివా!.

వ. అని యుగ్గలికమెయినగ్గించి యగ్గికంటిదేవర పగ్గియనెంచి, నారచియించెడి యీ యాంధ్ర శివగీతాకృతికన్య కగ్గంగాధరుండ తగ్గ సామియని యిచ్చించి నిశ్చయించి యుగ్గడించి లిఖించిన షష్ఠ్యంతపూ దపద్యముల్ తెట్టన్న.

షష్ఠ్యంతములు.

క॥ ఈశునకున్ శ్రుత నతు
తేజోశునకు న్భువనపాల కేశునకు వియ
త్కేశునకు న్విదళితభవ
పాశునకున్ శీతగిర్యపత్యేశునకున్.

క॥ శూలికి నతభక్తామర
పాళికి గిరిజాత్మచిత్త వారిజ విలస
ద్దేళికి భవభూధర దం
భోళికిఁ గరుణాభృత త్రిభువనావళికిన్.

క॥ భీమునకున్ గిరిజాశ్రిత
వామునకున్ నిరతరౌప్య పర్వత విలస
ద్ధామునకున్ వినమిత సు
త్రామునకున్ మౌళిధృత సుధా ధామునకున్.

క॥ శర్వునకున్ హృతమన్మథ
గర్వునకున్ నమ్రభక్త గణకమ్రదయా
ఖర్వునకున్ సమ్ముదిత సు
పర్వునకున్ దైత్యవంశ వార్ధ్యౌర్వునకున్.

క॥ స్థాణునకున్ నిర్జితసుమ
బాణునకున్ స్వాంఘ్రిభక్త పాపాబ్దజగ
త్ప్రాణునకున్ గోపతి కం
ఖాణునకున్ దేవముని జగత్త్రాణునకున్

క॥ కరుణాసాగర మతికిన్
భరితశ్రితభక్తశీల పండితతతికిన్
జరణార్చక దిక్పతికిన్
బరగతికిన్ విలసవల్లి పట్టణ పతికిన్.

వ॥ మనఃపూర్వక సమర్పణం బొనర్చి నా యొనర్చెడి కృతి కథావితాన విధానంబు సదాశివ ధ్యానంబు నెట్టిదన.

) x (

* * ప్రథమాశ్వాసము. * *

(కథా ప్రారంభము.)

క॥ శ్రీకర! భక్తశివంకర!
హాకారిముఖాదితేయ వరమునినుత శో
భాకర! భూరికృపా నీ
రాకర! గౌరీశ! శంకరా! పేరేశా!

వ॥ సకల లోకాధ్యక్షా! సత్కృపాకటాక్ష వీక్షా! సజ్జనసంరక్షా! యాలింపవే!!

—// భక్తి నిరూపణము //—

సీ॥ ఘనజటాపాఠక శాగమశాస్త్రవిజ్ఞాన
కోవిదోత్తమ కోటి సేవితంబు
కమనీయతోయజ కల్హారకువలయ
శుభ్రనీరాశయ శోభితంబు
శుకపికశారికా దిక విహంగమ కల
కూజితానోకహ రాజితంబు
యజ్ఞాదిహోమధూమాంబు దాచ్ఛాదన
దృక్పథాగోచర దిక్తటంబు
విస్మృత కూరగుణమృగ వేష్టితంబు
నారికేళ కనాల ఖర్జూరనింబ
దాడి మాదికఫలదాన తరువృతంబు
నైమిశవనంబు భూలోక నందనంబు. 1

క॥ ఆ నైమిశాశ్రమస్థలి
శౌనకముఖమును లోకప్ర శాస్త్రాగమ వి
జ్ఞానధని సూతముని పౌ
రాణికమణి నడిగిరిట్లు ప్రణతుల్ శ్రితులై. 2

మ॥ పరిశుద్ధంబును మోక్షదంబును మహాపాపౌఘవిధ్వంస మీ
శ్వర కారుణ్యరసంబు మోదకరమున్ సంసారదుఃఖార్ణవో
త్తరణంబౌ చరితంబు మాకు విన మోదంబయ్యె విన్పింపవే
పరిపూర్ణంబుగ సూతమౌనితిలకా! పౌరాణికోత్తంసకా! 3

క॥ అని వారు కోరియడుగుడు
విని సూతుడు సెప్పఁదొడఁగె వేడుకతోడన్.
వినుడి; తపంబులఁ గ్రతువుల
జపములు తరియింప వశమె జానములేకన్. 4

క॥ మును దండకాటవీస్థలి
నినకుల సోమునకు మైథిలీశున కీశుం
డనుపమదయ నుపదేశిం
చెను బరమ రహస్యమైన శివగీత మొగిన్. 5

క॥ దానిని వినిన స్మరించిన
మానవులకు భుక్తి ముక్తి మతిశక్తి మహా
జ్ఞానము లభియించెడి మహిఁ
గాన వచించెద వినుండి కరమనురక్తిన్. 6

వ॥ పూర్వ మయ్యాది కుమారస్వామి సనత్కుమారునకుం జెప్పె. అతఁడు పరాశర తనూజునకుం దెల్పె. అల్ల వ్యాసర్షి వల్లభుండు నాకతి దయంజేసి యుపదేశించి యిట్లనియె. 7

ఉ॥ ఎవ్వనికేని దీని నెఱిఁగింపకు మట్టు లొనర్ప జన్మపు
న్నొవ్వపుబువ్వ మేపరులు పూని శపింతురు కిన్కనాఁగ నే
నివ్విధినంటి; నవ్విబుధు లేల శపించుట యన్గి తెల్పవే
యివ్వసుధాతలంబున ఘటింతు రెటుల్ జనహాని పూనికన్. 8

వ॥ నాపుడు వ్యాసర్షి హర్షితుండైన నాకిట్లనియె. 9

గీ॥ జపము తప ముపహోమాది సత్క్రియలొగి
వెలయఁజేయుచు నం దెవ్వి వేలుపులకు
నిష్ట మహ్యాని విప్రు లర్పింతుర గాన
దివిజులకుఁ గామగవులయ్యె ద్విజులు తలఁప. 10

ఆ॥ వె॥ భూమి దేవు లెవ్వి హోమకుండములందు
వేల్చుచుండు రవ్వి వేలుపులకు
పరితి మిష్టభోజ్య సంధానకరములు
గాఁ జెలంగుచుండు ఘనతరముగ. 11

వ॥ ఆకారణమ్మువలన 12

ఉ॥ పాలిడునట్టి ధేనువును బాయు గృహస్థుఁడు దుఃఖమొందు న
ట్లాలికఁ గర్మపరుఁడగు భూసుర జన్మునిఁ గంటకమ్ముగా
వేలుపుమూక నూచు బలు విఘ్నములం బొనరించు వాని కె
వ్వేళలఁ జిత్తవృత్తిని బ్రవేశము తారయి కీడొనర్తుగున్. 13

క॥ కావున నెంతవలంతికి
దేవేశ్వరభక్తి గల్గి తిరపడు టరుదా
భావింప నాదిదేవుని
భావమ్మున నరసి తెలియ బహుకష్టమయా. 14

గీ॥ జనులకెట్టిని శివభక్తి జననమైన
నడ్డి విచ్ఛిన్నమయిపోవు నల్పకాల
మాదఁ గాదేని యద్దాని యందుఁ బూర్ణ
మయిన నమ్మకముండుట యరిదిసుండి. 15

క॥ అని సూతుఁడు విన్నించుడు
విని యమ్మునిజనులిటండ్రు వేల్పులు చెలుపన్
జనులకుఁ గల్గినజ్ఞానము
నానకొని యెటు లందు ముక్తి కొనకు మునీంద్రా. 16

క॥ దీనికిఁ దగుసాధన మెం
దేని మఱొండుండునేని యెఱిఁగింపవె నా
శౌనకమునిఁ గని సూతుఁడు
దా నిటు సెప్పందొడంగెఁ దద్దయు దయతోఁ. 17

చ॥ పురుషుఁడు కోటిజన్మములఁ బొందిన పుణ్యఫలంబుచేత శం
కరపదభక్తుఁడై సకల కర్మఫలమ్ము శివార్పణమ్ముగా
జరపఁగ వాని నెయ్యెడల సత్కృపఁజూచుచుఁ బ్రోచున య్యుమే
శ్వరుఁడు మునీశ్వరుల్వినుఁడి సత్యము నిత్యము నిద్దినమ్ముఁడీ. 18

క॥ ఎంతటి పాతకియైనం
గంతుహరున్ హరు దృఢమ్ముగా హృది భక్తిన్
జింతించినఁ గైవల్య మ
నంత దయాస్వాంతగరిమ నతఁ డిచ్చుఁజుఁడీ. 19

ఆ॥ వె॥ అట్టి భక్తునిఁగని హర్షింతురు వర్షింతురు
సర్వవాంఛిత సుధ సస్యఫలము
లతని కార్యములకు నంతరాయములొంద
వింప రెట నిలింపు లింపరులయి. 20

ఆ॥ వె॥ భయముచేతనయిన భక్తిచేతనైనను
నవ్వులాటకయిన నెవ్విధమున
నేని స్వాత్మఁబూని సూనధన్విధ్వంసి
భక్తికల్గు జనుఁడు ముక్తినందు 21

ఆ॥ వె॥ శూలిభక్తికల్గు మాలఁడేనియు విప్రు
వర్యుఁడేని ముక్తి పదమునందు
బ్రాహ్మణుండె శంభు భక్తుండు కానిచో
శ్వపచకులజ గర్హ్యు జనుఁ డతండు. 22

ఆ॥ వె॥ శూలిభక్తి యింత సులభమ్ముగా నుండ
వాని నేల సేప్రు మానవుండు
మూర్ఖబుద్ధిఁ గర్మ మాయిష్టఫలకోటి
గోరి చెడఁడె జన్మకోటి కనఁడె. 23

ఉ. మానసి మొప్పఁజేసి నియమం బెద నూని సుభక్తిసేసినం
గాని మహాంబుదోసమును గాని మహేశున కప్పనంబుగాఁ
దానికి నిచ్చలో భవుఁడు పూర్ణకృపాకలితాంతరంగుఁడై
మానుగఁ గోర్కులిచ్చు నను మానము లేదయ మానిచంద్రముల్ .24

ఆ॥ వె॥ పత్రినే నయుంచు ఫలమేని, దళమేని,
యించుకంత కలిలమేని తనకుఁ
జెలఁగి యర్పణమ్ము సేయువాఁ డౌనేని
ముజ్జగాల నిచ్చు భూతవిభుఁడు. 25

క॥ అటులయినను జల్పంబా
నట కసమర్థుండవెయగా మనుజుఁడు దలంపన్
నిటలాక్షునకుఁ బ్రదక్షిణ
పటుబుద్ధిం బ్రణతుఁడైన బడయు న్ముక్తిన్. 26

సీ॥ అర్చ్య జోహారులు పెట్టఁగాలేని యా
వట్టినయుఁడు బిట్టు బత్తిపట్టి
తన మనోభక్తి హృ ధ్యాన మ్మొనర్చుచో
మోక్షమొసంగెడిం దృప్తిఁ దరసి
పయనించుచుంగాని శయనించుచుంగాని
యాశ్వరేశ్వరు నెద స్మృతినొనర్ప
నిలయుఁ బటీరాది భర్మ్యవస్త్రాలు బిల్వ
పత్రాగ్ని లేనికిం బ్రమదకరమొ

యల్ల దేవదేవు నద్రిజావల్లభు
శంభు భక్తిసేవ సల్ప దుస్త
రమ్ముకాదు త్రిభువనమ్ములయందెందు
భక్త సులభుఁడయ్యె పరమశివుఁడు.

సీ॥ అల్పసంతోషియౌ నమ్మహాదేవుని 27
న్భజియింప కితర దేవతలఁ గొల్వఁ
దలఁప గంగాధునీ సలిలప్రవాహముఁన్
విడి మృగతృష్ణాళి వెదకులాడు
వెంగలినాఁబడి భంగపడున్ భవ
భంగసంగమునందు సంగమించి
గతజన్మములయందు ఘనకలుషాత్ముఁడై
మనుజుఁ డీజనియందు మత్తుఁడౌచు

స్వప్రకాశునిఁ గోటిసూర్యప్రకాశు
నాదిమధ్యాంతశూన్యుఁడై యలరు పరమ
శివునితత్త్వమ్ము గన్గొన నవశుఁడౌను
గ్రమ్మియుండిన మోహాంధకారమహిమ. 28

ఉ॥ ఏ పని తా నొనర్చుచు మ తెచ్చటనుండినఁగాని యీ జగ
త్ప్రాపకుఁ గాలమారజితుభవ్యయశోవ్యయు నెల్లప్రొద్దులన్
బాపము లోలిఁ బాపుమని ప్రార్థనసేయు నరుండు పొందెడున్
శ్రీపరమాత్మసత్పదము చెన్నలరారెడు ముక్తసంగుఁడై. 29

ఆ॥ వె॥ భూతదయితు నంశ మునఁ బుట్టి నేనె భూ
పతినటంచు గర్వ పడెడి నృపతిఁ
బట్టి గిట్టఁజేయు వంశనాశ మొనర్చుఁ
బ్రకృతిమూర్తిగాన వలదు మదము. 30

గీ॥ సర్వసంపత్సహితుఁడయి సర్వలోక
నాథుఁడై యుండిన న్భూతనాథు భక్త
వర్యుఁ గన్నంత సోదర్య వర్యుఁడంచు
నెన్న నౌజుండి మాత్సర్య మెడలి యెడఁద. 31

సీ॥ సద్భక్తితో విరజాదీక్షతోఁ బాశు
పతసద్వ్రతమ్మొగిం బరఁగఁ జేసి
యమలభస్మమ్ము రు ద్రాక్షమాలికలను
సరవిఁ దాలిచి వేద సారమయిన
శివనామములు వేయి చిత్తభూమిన్ శ్రద్ధఁ
బారాయణమొనర్చు భక్తమణికి
మర్త్యత్వ మెడపి య మర్త్యత్వ మిచ్చి ప్ర
సన్నుఁడై శివుఁడు మోక్షంబొసంగు
దీనిచేఁ గాని తెలియ దీ మానవులకు
గాథధర్మార్థకామమోక్ష ములయొక్క
కట్టకడ దిక్కు దే కానఁ గాక వే ఱఁ
కెందుఁ గాన్పింప దొండు మునీంద్రులార! 32

చ॥ ఇఁక నొకమాట మీకు విని పింతు వినుండి సుధీంద్రులార! ము
న్నొకతఱి సీతఁ గోల్పడి రఘూత్తముఁ డుండిన దండకాటవిన్
బ్రికటిత కుంభసంభవుఁ డ పారకృపామతిఁ జేరి చెప్పె సా
త్త్విక మరిరాణ్ణిషూదనగ తిస్ఫురణోన్నతియోగ మిమ్ముగన్. 33

క॥ ఇది భక్తినిరూపణ మిలఁ
జదివిన వినినను లిఖింప సమకట్టిన స
మ్మదితుఁడయి భూతదయితుఁడు
సదమల విభవములు ప్రజకు సన్ముక్తి నిడున్. 34

వ॥ అనిన విని శౌనకప్రముఖు లా సూతమునిమణి కిట్లనిరి:— 35

2. వైరాగ్యయోగము.

గీ॥ కుండపుట్టువు రఘువంశ మండనునకు
నేమనియె విరజాదీక్ష ది యేయనియె
రాముఁ డా దీక్షచే నొందె నేమిఫలము
దాని వివరింపవే మాకు మానితిలక. 36

వ॥ అట్టు లిచ్ఛించి పృచ్ఛించిన శౌనకాదిమునీట్టులకు సూత మహర్షి యిట్టు లనియె. 37

ఆ॥ వె॥ శివునిమహిమఁగూర్చి చెప్పశక్యమ్మె బ్రా
హ్మేశ్వరునకుఁ బన్నగేశ్వరునకు
నయిన; వ్యాసువలన నాలకించినయంత
తెలిసినంత మీకుఁ దేటపఱుతు. 38

వ॥ వినుండా దండకాటవియందు రామచంద్రుం డుండి భార్యం గోల్పోయి వియోగశోకాగ్నిపరితప్తుండయి బాధ భరింపనేరక నిద్రాహారంబులు మాని దీనుఁడయి నెమకంబోవుచున్న తత్తఱిఁ బ్రాణత్యాగం బొనర్ప నుంకించుటలు త్రికాలవేత్తయయిన యగస్త్యుఁ డెఱింగి వాని దండ కరిగి దండమిడ్డ రాముని కిట్టులనియె :—

ఉ॥ ఓ రఘురామచంద్ర! యిట లొందఁగ నేటికి దుఃఖమో మహా
ధీర! కళత్ర మెయ్యదియొ తెల్వినిజూడుము, పాంచభౌతికం
బౌర య నీశరీర మని యాత్మ నెఱుంగఁడు మూఢచిత్తుఁ డీ
సార విదూర సంసరణ సాగరమందు నయారె డిందెడున్. 40

మ॥ పరిపూర్ణుం డురు చిన్మయుండు త్రిజగద్బాహ్యాంతరవ్యాపకుం
డరయం దత్పరమాత్ముఁ డందునఁడె సౌఖ్యంబున్విచారంబు నీ
ధరణిన్ సూర్యుఁడు లోకపాళి కొగి నే త్రప్రాయుఁడై యుండి యే
కరణిం బొందఁడొ కంటిదోషములే కాదే విలోకింపఁగన్?. 41

వ॥ కావున మాయామాయబద్ధుండయిన జీవుండె మత్స్యంబట్ల కొట్టుకొని విద్ధుండవుచుండు. 42

సీ॥ శుక్ల శోణితముల శోభిల్లు నీ కొంప
మలమూత్రముల నిండి వెలయుకొంప
బలు రోగముల కున్కి పట్టగు నీ కొంప
దినదినగండాల నెనయుకొంప
నరము లెమ్ములఁ గూడి పరఁగు మండెడికొంప
కడు జరాభరముచే నడఁగుకొంప
పుట్టుచుం గిట్టుచుం బిట్టుమాఱెడుకొంప
తిరమించుకయు లేక తిర్గుకొంప
దేహ మారయ జీవుఁడు తెరలు పిదప
నగ్గిచే బుగ్గికానున్న యలఁతికొంప
జంతువులచేతఁ దినఁబడు సంతకొంప
కంపుకొట్టెడి దని చూడ కింపు సెందు ॥ 43

క॥ లాభమ్ము కానకున్నను
లోభగుణ మ్మొడలలేక లోలుండవుచున్
క్షోభిల్లెడునరుఁడు సతీ
నాభీస్తనదేశచింత నారతిజడుఁడై. 44

చ॥ కన యువతీశరీర మది కాంచన మం చని కల్వపూలఁబో
లిన కను లాస్య మబ్జ మని లీల గణించుచు నింక నున్నత
స్తని కలభేంద్రగామిని ల సత్ప్రియభాషిణి సూక్ష్మమధ్య యం
చును స్మరబాణసంహతిని జోద్యముగాఁ దలపోయుచుండెడున్. 45

గీ॥ పోల్పఁ బుం నపుంసక సతీ మూర్తి కాఁడు
పురుషసంజ్ఞుఁడె జీవుండు పరముఁడతఁడె
యయ్యుఁ బ్రకృతి హృది మునింగి డయ్యుచుండు
బ్రయ్యు కాయమ్ము నాశించి క్రియ్యఁబడెడు. 46

క॥ మలపిండాకృతియగు తో
య్యాలి మే నది జడము వినుమ యార్తి న్విడుమా!
విలసితమతి రామా! యిల
వెలసితి పరమాత్మ ధర్మ విధి బోధింపన్. 47

గీ॥ ప్రాణపదమండె హా! సీత భ్రాంతి డింది
కుందు దే? రామచంద్ర రాకేందువదన!
యట్టి మాయావిలాసిని యాడు దంచు
రార్య మానించు ప్రియలు విన వె యాజిసూతి. 48

గీ॥ కాంత యెవ్వ తె యెవ్వండు కాంతుఁడయ్య!
యైక్యరూపుఁడై యుండు లో కై కనాఁయ
కుండ వీవయ్య! యన తార మొంది తిట్టు
దుష్టశిక్షణ మొనరింప శిష్టరక్ష॥ 49

ఆ॥ వె॥ ఇల్లు బుగ్గియైన నింతేని యట నింగి
యింగిలమునఁ జెడు నె బెంగ యేల?
మట్టికుండవంటి మయి కాక శాశ్వత
పురుషుఁ డెపుడుఁ బోఁడు పురుషవర్య! 50

గీ॥ నేను మడియుదు నొకనిచే నే వధించి
నాఁడ నొక్కని నని వాదు లాడువార
లిరువురుంగూడ నిజతత్త్వ మెఱుఁగ నేర
నట్టి మూఢులుకారె యి య్యవనిలోన! 51

క॥ పరమాత్మ! యొకని దున్మట
మఱి తా నొక్కరునిచేత మడియుట యెట లే
దరయ స్త్రీపురుషగస్త్రిం
బోరలాడుట యేల? శాంతి పొరయును రామా! 52

చ॥ అనవుడు రాఘవేంద్రుఁ డని నయ్య మునీంద్ర! విచార మాత్మకుం
గను టది కల్లయంటి వెపె కాంచ మదీయ సతీ వియోగ సం
జనిత దవాగ్ని మత్తనువు సంతతముం దహియించుచుండెఁ గా
వున, నితరుండు ఖేదమును మోదము దెల్పఁగఁ జాలునే యెటన్. 53

మ॥ అను నా రామునితో నగస్త్యమునివం శాగ్రేసరుం డిట్లనెన్
ఘనమా నీశ్వర శాంబరీతమము గానన్ శక్యమే యల్ల మా
య నెఱుంగం దగు నయ్యదే ప్రకృతిమా యా నంతోఁడా నంకరుం
డనివార్యప్రతిభుల్ విమోహితులుకా రన్యా రఘూత్తంససా. 54

శా॥ సత్యజ్ఞానమయుం డనంతుఁడు జగత్సద్వ్యాప్యుఁ డై పెల్గెడిన్.
నిత్యాత్మాకృతి తా నఖండముగఁ గాన్పించుం జుమీ జీవకో
ట్లత్యంతమ్ముఁ దదీశు నంశకణముల్ వ్యాప్తమ్ములై పోయెడిన్
వ్యత్యాసాకృతిఁ గర్మవాసనలచే హా! పుట్టుచుం గిట్టుచున్. 55

గీ॥ పూర్వవాసనాయుక్తముల్ సర్వజీవు
లెన్నఁబడుచుండు క్షేత్రజ్ఞు లన్న పేర
మన సహంకృతి మతి చిత్త మను చతుష్ట
యంబుఁ గూర్ప నహంకార మనఁబరంగు. 56

గీ॥ దానఁ బ్రతిబింబితులయి ముదమ్ము శోక
మనుభవించుచునుందురు మనుజులెల్ల
భోగముల కెంకిమైనట్టి బొందిఁ జేరి
పొందు జీవులు బహుదుఃఖ ము న్సుఖమ్ము. 57

సీ॥ ఇంక విన్మి కాయ మిరుతెఱంగులు స్థావ
రమ్ములు నా జంగ మమ్ము లనఁగ
స్థావరమ్ములు భూమి జాత గుల్మ లతాదు
లంగముల్ గలయవి జంగమములు

గ్రుడ్లఁ బుట్టెడిఁ గొన్ని కొన్ని చెమ్మటఁ గల్గుఁ
బుడమి బ్రద్దలొనర్చి పొడముఁ గొన్ని
కర్మానుయాయులై కను మేను లయ్యవి
జీవుండు జంగమ స్థావరమ్ము

లందు నే దే శరీరమ్ము నందియుండి
యేనె సుఖయించుచుంటి బి ట్టేనె కష్ట
పడుచునుంటి నటంచుఁ దా నెడఁ దలంచుఁ దలఁపె
శివమాయ యని లోనఁ దెలియవయ్య. 58

క॥ అరయన్ గామక్రోధా
ద్యరివర్గము గూడి యయ్య హంకారముతోఁ
నరు జాగ్రిదాద్యవస్థలఁ
బఱచున్ శివరూపమొందుఁ బ్రాణుల్ సుప్తిన్. 59

శా॥ ఆ యీశుం డటు మాయతోఁ గలియ సౌఖ్యాసౌఖ్య భేదస్థితుల్
మాయావృత్తము నీ జగత్తు కననౌ మాహేశునం దెప్పుడున్
స్థేయంబై కొలిపించు శుక్తిరజతా ధిభ్రాంతి విజ్ఞాని కు
న్నే యేదుఃఖము నీ వెత న్వదలి శాంతిం బొందు మోరాఘవా! 60

వ॥ అన విని రామభూజాని మానిమణి కిట్లను. 61

క॥ మీ రిపుడు చెప్పు విషయము
లారయ నవి యెల్ల నిజము లైనంగా నీ
ప్రారబ్ధజనితమగు నీ
తారమణీ విరహవహ్ని తాపము చన్నే? 62

ఉ॥ పండితుఁడైనవాని మధు పానముసేయదె భూరిమత్తచి
త్తుండగు నట్టులట్టులిటు తోఁచి వివేకము పూర్వకర్మమే
దండివియోగవేదనము తద్దయఁ గొల్పుచునుండె మాని రా
ణ్మండన! సంచితాఘమను మన్మథుఁ డేచెడు నన్ను రేఁబవల్. 63

గీ॥ అక్కైపీడించుచుండు నహంకృతి యిఁక
నిక్కై జీవుండు బిట్టుబాధిపఁబడ్డ
విసిఁగి యివ్వపువున్వీడి వెడలకున్నె
నిల్పువెరవెద్ది తెల్పుము మునివర్య! 64

క॥ అనివేఁడి రఘురామునికిన్
మునివంశోత్తముఁ డగస్త్య ముని యిట్టనియెన్
ఘనభక్తి ప్రేమాస్పద
ఘనమంజులఘోషణమున గంభీరముగా. 65

// 3. విరజాదీక్షాలక్షణయోగము. //

గీ॥ చావనిచ్ఛగలాని కౌషధమువలెనె
హితముసెప్పిననేని హా! యితవుకాదు
కామముఖభీమ శత్రుసంఘమ్మువలన
బాధితుండగువాని కిక్ష్వాకుతిలక! 66

క॥ మాయావి రావణుఁడు కొం
పోయిన భూజాత సీత పొల్పఱియుండున్
తోయధిమధ్యమ్మున నిఁక
నే యుపమ న్నీ కది లభియించు నృపేంద్రా! 67

ఉ॥ ఎవ్వని కన్నుసన్నన చరింత్రు దిగీశులు కీశులట్టహా!
యెవ్వని యానతి న్సురటు లెప్పుడు వీచు సురాంగనాగణం
బెవ్వఁడు ముజ్జగమ్ములకు నేలికయయ్యె మహేశదత్తమా
న ప్సరపంక్తి నల్ల దను బాధిపు గెల్తువె పంక్తికంధరున్. 68

చ॥ సుతుఁ డొకఁ డింద్రజిత్తనఁగ సోదరు లిర్వురు కుంభకర్ణుఁడున్
నతరిపుఁ డవ్విభీషణుఁడు నా ననురేంద్రున కుండి రాయురు
న్నతగుణములుం బలాఢ్యులు గన స్మృతి వారలు నిర్జరేశ్వరా!
జితు లెటు లయ్యె కయ్యమును జేసి జయించుట లీవ రాఘవా! 69

చ॥ మఱియు సురాసురప్రభుస మాజములైన జయింపరానిదై
పరఁగెడి లంక యెవ్వనికి భాసిలు చుండును రాజధానిగా
నరులకు లొంగఁబోని తుర గాదిబలమ్ములు గల్గు వేని కొ
క్కొరుఁడవు నీవు వాని నెటు కూల్చెద వాజిని నాజినందనా. 70

క॥ అవివేకియైన బాలుఁడు
దివిచంద్రుని బట్టఁగోరు తెఱంగునఁ జిత్తో
ద్భవ మోహాయుతుఁడ వైతి యల
దివిజారి జయింప నెంచితే నీ మది హా! 71

చ॥ అనుడు రఘూద్వహుం డనెను; మహామునిసత్తమ! మత్ప్రియాంగనం
గొనకొని చన్న దొంగ సరి గొబ్బునఁ బట్టి కరాసిఁ గొట్టి నీ
తను గడియింపకుంట కుల ధర్మమె? కావున నీదు తత్త్వబో
ధనము ప్రయోజనం బగునె తద్దయు నా కిట బాట చెప్పవే! 72

క॥ కామాద్యరిషడ్వర్గము
నేమమ్ముగ నిల్పనీదు నిరతము స న్నో
స్వామి యహంకృతి యది పె
న్గామయి పాముయి గ్రసింపఁ గా నున్నదయో. 73

గీ॥ ప్రాణపదమైన యింతిని బగతుఁడు కొని
మదికి నవమాన మొదవింప మనుజుని కిల
నెవ్వనికిఁ దత్త్వజిజ్ఞాస నివ్వటిలునొ
వాఁడె పురుషాధముం డని ప్రాజ్ఞు లందురు.

క॥ ఆకారణమున నా కా
రాకాసులదొరను దున్మి రాఁగల తెరువున్
వాకొనఁగదె దయ వ్రాసి
నీకంటె గురుండు నాకు నెమకినఁ గలఁడే?

సీ॥ అనిన విని ముని రాముని కనియె నిట్లు
నాశనాశుని శివు శరణమ్ము కోరు
మతఁడు ప్రత్యక్షమై యభిమతములెల్ల
నీ కొసంగెడిఁ బేర్మి నిక్ష్వాకురమణ.

వ॥ అమ్మహేశ్వరుండు దానగుణచక్రవర్తి యెట్లందు
రామచంద్రా! తచ్చంద్రశేఖరుండు పూర్వమందు.

చ॥ ఒసఁగెను మింటిఁ ద్రిమ్మరుల కొప్పుగ బంగరునేలదాల్పుఁ దా
నొసఁగెను జుట్టుఁగైదువు మహోరగతల్పున కబ్జసూతికో
పొసఁగ నొసంగె ముజ్జగము భూరికపర్దజటాచ్ఛటాపగో
ల్లసితుఁడు గానఁ దాల్చెశశ లాంఛను వేల్పులబువ్వగాఁగృపన్. 7

ఉ॥ సరసిజసంభవాద్యమర సంఘములేని జయింపరాని య
య్యురుతరబాహువిక్రముని నోర్చెద వెట్లు రణమ్మునందు శం
కరపదభక్తు రావణునిఁ గంధరపంక్తి భయంకరున్ వెసన్
స్మరహరుఁడౌహరున్ 'శరణు స్వామిశివశంకర' యంచు వేఁడుమా

గీ॥ శంకరప్రతిపాదక సద్వ్రతమ్ము
సేయు మదె విరజాదీక్ష ధ్యేయమయ్యు
మహితతేజోమరత్వ మ మార్గమునను
వైరిసంహారకార్యము ల్వడయఁగలవు. 80

క॥ అని యా ముని తెలుప న్విని
యినకులజని యమ్మహాము నీశ్వరునకు హృ
ద్వినతుఁడయి ప్రణతులొనరించి
ఘన ముదితుండవుచుఁ బల్కఁ గాఁ దొడఁగె నిటుల్. 81

శా॥ మౌనిశ్రేష్ఠ! కృతార్థుఁడే నయితి నస్మద్వాంఛితార్థమ్ములెం
తే నిండారఁగఁబండె నేఁడెసదయా! యీశానుఁ డీవే యిటీ
దీనుం గావఁగ వచ్చితం చనుడుఁ ద ద్దీక్షన్ బ్రబోధింపవే
మానోద్రేకదశాస్యదానవథవున్ ప్రగ్గింతు నగ్గింతు నిన్. 82

వ॥ అనవుఁడు మునివిరించి రామభూవరు న్వరించి భవజలధిం
దరించితి నని నెంచి యిట్లనియెను. 83

క॥ సితపక్షైకాదశియును
జతుర్దశియు నష్టమియును సంయుక్తాగ్రా
తతసోమవారమును ద
ద్వ్రత మొనరింపంగ నివి శుభప్రదములవున్. 84

సీ॥ ఎవ్వాఁడు శాశ్వతుం డెవఁడు పరాత్పరుం
డెవ్వాఁడు పరమేశుఁ డెవఁడు శివుఁడు
బ్రహ్మేందిరేశ్వర పవనాగ్నిహోత్రుల
కెవఁడు జనకుఁడు నా భువిఁ బరంగు
నా సదాశివు భవు స్వాత్మలోపలఁ ద్రిక
రణశుద్ధి నాదిప్రార్థన మొనర్చి
యటుమీఁద నర్చించి యనలదేవునిఁ బంచ
భూతపూజలొనర్చి పొల్చికొల్చి
ద్వాదశాంతస్థితుం డైన భాస్వరూపుఁ
డై యయిదు నాల్గు మూఁ డీరు నైన నొండు
మాత్రనైననుగాని యే మాత్రనైనఁ
బాశుపతసద్వ్రత మొనర్ప వలయు నయ్య. 85

గీ॥ ఆ వ్రత క్రమ మెఱిఁగింతు నాలకింపు;
ముదయమున లేచి సంకల్ప మొదనొనర్చి
యగ్ని నర్చించి యుపవాసి యై యనంత
రమ్ము స్నాతుఁడై ధౌతవస్త్రము ధరించి. 86

సీ॥ శ్వేతయజ్ఞోపవీతమ్ము శ్వేతగంధ
మాల్యములు ధరించి విరజా మంత్రవితతి
ప్రాణముఖవాయువులఁ జేసి రాణ హోమ
మొనరించి సమిదాజ్యచరువుల నెడమొనర్చి. 87

క॥ ననన నేకాగ్రత నిల్పియు
ననువాకాంతోక్తరీతి "నాతేఅగ్నే"
యను మంత్రమ్మున ననలునిఁ
దన మది నారోపణమ్ము తగఁ జేసి మొగిన్. 88

క॥ భస్మము చేతం బూనుక
"అగ్నిరితి భస్మ" యనెడి వర మంత్రముచే
నా భస్మ మహిమఁ దలంచుచుఁ ద
ద్భస్మమ్ము ధరింప ఘోర పాతకహరమౌ. 89

ఆ॥ ధళితవహ్ని వీర్యంబై పరఁగు దానిఁ
బాల్చువతఁడు జితేంద్రియత్వంబు నందు
క్రోధసుప్తుఁడై భస్మశయనుఁడౌచు
పాతి నెపుఁడొయునున్న యప్పురుషుఁ డెన్న. 90

క॥ ఘోరతరపాతకనిచయ
దూర మ్మొనఁడోయు మఱియు భవరహితుండై
చేరును శివసాయుజ్యము
భూరి విభూతిం ధరించు పుణ్యాత్ముఁ డెటన్. 91

క॥ నేఁ జెప్పిన విధ్యనఁ జను
మానుడ! భవసహస్ర పూతాఖ్యలు నీ
కోజ నొసంగెద దానన్
యోజన లీడేరు నీకు యోచింప నిఁకన్. 92

మ॥ అని యా సూర్యకులాబ్ధిసోమునకు భూజాత్మేశుఁడౌ రామచం
ద్రునకున్ మౌనిశిరోవిభూషణుఁ డగస్త్యుం డిచ్చి వేయింటఁ బా
వనముల్ శ్రీశివనామముల్ స్వమతసంభావ్యేష్టసంధానముల్
ఘనలోకావనముల్ మునీంద్రుఁ డనె నుత్కంఠాత్మ దీపింపఁగా. 93

క॥ నా యిద్ద దొడ్డమంత్రము
శ్రేయంబున లుం జపింపఁ బ్రీతుండయి నీ
కా యీశానుం డగపడి
యానైకోట్యుల నొసంగు నస్త్రమ్ము నిడున్. 94

శా॥ దానం దానవు రావణుం దునిమి సీతం బొందె దింకం దద
స్త్రానూనాం చితశక్తిశోషణము సేయం జాలె దంభోనిధిన్
దానం జేసెదు శంకరుండు త్రిజగత్సంహారకార్యంబు దై
త్యానీకంబు జయింప శక్యమటె నీ కా యస్త్రమే లేనిచో. 95

క॥ కానఁ దదీయాస్త్రముకొనఁ
బూను మి వెస శంభుశరణుఁ బొందుము రామా
భానుకులాంబుధిసోమా!
మానవు నని య య్యగస్త్య మౌనిమణి యనెన్. 96

4. శివప్రాదుర్భావము.

క॥ ఆ రీతిఁ జేసి బోధన
చేరె నిజాశ్రమము మౌని శేఖరుఁ డంతన్
శ్రీరాముఁడు గోదావరి
తీరమ్మున రామగిరిని స్థిరపడి భక్తిన్. 97

సీ॥ శివలింగముం బ్రతిష్ఠించి మతి న్విర
జాదీక్ష కొని మేన బూది నలఁది
యటుమీఁదఁ దాల్చి రుద్రాక్షమాలిక లొగిం
గంగాజలాభిషేకం బొనర్చి

గోటిసూర్యప్రకాశునిం గోటిచంద్ర
శీతలుని నిత్యు నవ్యయు శ్వేతకాయుఁ
దనకు దానైన యా సనాతనునిఁ గూర్చి
జపము కావించె నాల్గుమా సమ్ము లంత. 101

మ॥ ప్రళయాభీలమహాంబుదంబు క్రియఁ బా రావారముం ద్రచ్చుచో
నెలమి న్మందరమట్టు లెన్నఁగ నుమాధీశుండు ముప్రోళులన్
విలయంబొందఁ బొనర్చువేళఁ దనచే వెల్గొందు బాణధ్వనిం
బలె నాదంబువినంబడంగ వెలయన్ భ్రాంతాత్ముఁడై రాముడున్. 102

ఆ॥ వె॥ తేరి చూచినంతఁ దేజరిల్లెడి గొప్ప
తేజ మతని మ్రోలఁ దెలియబడుడు
దాన విభ్రముడయి కానలేఁడాయె భీ
తాత్మకుండయిన కుజాధనేత. 103

గీ॥ ఆ మహాతేజమునఁ గన రామిఁ గన్ను
లొకముహూర్తకాలమ్మట్లె యూరకుండి
యాత్మలోపల మిగుల మోహమ్మునొంది
యిది యుమాప్రియుమాయ యం చెంచి మించి. 104

గీ॥ ఆ మహాధీరుఁ డెంతేని యాగ్రహించి
లేచి నిజధనుర్బాణము ల్సేతఁ బూని
బ్రహ్మవారుణాగ్నేయాది బహువిధాస్త్ర
వితతి మంత్రపూర్వకముగా వేయునంత. 105

క॥ తోయధిఁ బడు వడగండుల
చాయన్ శ్రీరాముఁ డేయు శక్తిం ద్రాజా
ద్యాయుధములు లీనమ్మై
పోయె మహాదేవకాంతి పుంజము కలియన్. 106

గీ॥ అంత రఘుకాంతు చేతి విల్లవసిపడియె
శరధిశరజాలముల్ వ్రస్సి శరధిఁ గలసెఁ
గరము వింతగ నద్దిలక్ష్మణుఁడు గాంచి 107
సంభ్రమాయత్తచిత్తుఁడై జాలిఁ గూలె.

గీ॥ రాముఁ డంతట మోఁకాళ్ళ భూమి నాని
కేలుఁదోయి ఫాలస్థలిం గీలుకొల్పి
యంబరాంబర శరణంచు స్వాత్మఁగోరి
వెస నిమీలితాక్షుండయై యొసగె నతులు. 108

చ॥ పరమపవిత్రమై సతము భాసిలు నబ్బవు నామముల్ మన
స్సరసిజమందు వేయిటిని సంస్మరణం బొనరించి యార్తుఁడై
మఱి మఱి చేసె రాముఁడు నమస్కృతు లాత్మపురస్సరమ్ముగా
మరల జనించెఁ బూర్వమటు మాద్యదుదగ్రరవమ్ము దిక్కులన్ 109

మ॥ చలియించెం గులపర్వతాన్వితధరాచక్రంబు వక్రంబు ని
స్తులమై కోటిసుధాంశుశీతసమమై శోభిల్లుచు న్నట్టిపై
న్వెలుఁ గొక్కండు బిగానతోఁచుడు మహావీపుండు రాముండుక
న్నులు వే విచ్చి కనంపదీయ సుషమన్ భూరిప్రమోదాఢ్యుఁడై. 110

సీ॥ పాలేటిఁ ద్రచ్చ సంభవమైన వెన్నము
ద్దగ నొప్పు నున్న న త్తనువుదాని
మరకతమణిపుంజ మహితరంజకమైన
కమనీయదీర్ఘ శృంగములదాని
నింద్రనీలద్యుతి నెక్కసక్కెములాడు
క్రమవినమ్రమహా కనులదానిఁ
గందరమ్మందున్న ఘంటికారావముల్
దశదిశాపూర్ణమై తనరుదానిఁ

శివప్రాదుర్భావము.

గుఱుచ మెడనున్న గంగడోల్త్రొఱయుదానిఁ
గనకనూత్న రత్నంపుఁ బగ్గములదాని
శ్వేతచామరములఁబోని చెవులదాని
భవ్యభూషణాంచిత వృషభమును గాంచె.

సీ॥ ఆ బసవనిపయి నాసీనమౌ దివ్య
మూర్తితోఁ గాంతివిస్ఫూర్తితోడఁ
కోటిచంద్రులకాంతి గోటమీటెడి తనూ
కాంతితో నలుమేని కాంతతోడ
విద్యుల్లతాద్యుతి న్వియ్యమందెడి జటా
జూటమ్ముతోఁ జర్మ శాటితోడ
నఖిల దిగంత పర్యంతకాంతిచ్ఛటా
స్వంబుతో శశికిరీటంబుతోడ

డంబు మీటెడి నీల కంఠంబుతోడ
బహుళసంతోషకలిత విగ్రహముతోడ
జటలయందున్న మిన్నేటి జాలుతోడ
నున్న చిన్మూర్తిగనె రాముఁ డన్నుతోడ.

సీ॥ నిండుచందము పసందు నెమ్మొగమ్మున నల్ల
కల్వలం గెల్వనౌ కనులతోడ
మరకతప్రభలతో మహితనీలోత్పల
సరములం గేరు తేజమ్ముతోడఁ
దారకాభ్రాజిత తత తమస్విని నాఁగ
సరుల ముక్తామాలికాళితోడ
గురుతర గోళవక్షోజభారముతోడఁ
గదలు సూక్ష్మావలగ్నమ్ముతోడ

సీ॥ పసిఁడిబెత్తము కేలఁ బట్టి బరాబరు
లొనరించుచుండ నంది కేశుఁ
గుడిప్రక్క బంగరు గుబ్బలిం బురిడించు
నాకారమునఁ బొల్చు నాఖువాహు
వామపార్శ్వంబున న్వాలుచుండు మయూర
వాహనారోహకు న్బాహులేయు
నుభయభాగమ్ముల నుగ్రాకృతుల్ మహా
కాళచండీశ్వరో ద్వేలబలులు

హారున కెమురుగ విక్రృత నాట్య మ్మొనర్చు
వీతిహోత్రాభుఁ ద్ర్యంఘ్రుని భృంగిరిటుని
వివిధరూపముఖమ్ముల వెలయు ప్రమథ
వీరభటకోటిఁ గనె రఘు వీరుఁ డంత. 119

క॥ పలు తెఱంగులయిన తేజీ
లలర న్మాతృకసమాజ మాపయిఁ గన సి
ద్ధులు విద్యాధరముఖ్యులు
బలుపంచాక్షరి జపించు వార ల్మఱియున్. 120

సీ॥ రుద్రగీతమ్ములు భద్రగానమొనర్చు
చున్న కిన్నరపాళి నెన్న మూఁడు
కన్నుల దొరపేరి ఘనమంత్ర రాజమ్ము
జపముసల్పెడి ద్విజ సముదయమ్ము
వీణెమీటుచు గీత వితతి పాడుచు మింట
నాఁడు దేవర్షి నా ట్యమ్మొసంగ
రంభాది వేశ్యలు రమణీయగేయ చి
త్రరథాధిగంధర్వ వరులు కొల్వ

శివుని కర్ణవిభూషలై చెల్వెసంగు
గీతము ల్పాడుచుం గపా లాతతబలు
లనఁగ సౌరాగము లెసంగి తనరుచున్న
దేవసభఁ గాంచి రాముడు తెలచెఁ దలంచి. 121

గీ॥ అయిలిథన్యుం డనని హర్ష మంది గద్గ
దమున నా శివాహ్వాయ సహ స్రము నిజాత్మ
మనన మొనరించు చ జ్జగ స్మంగళునకు
మాటి మాటికి భక్తి న మస్కరించె. 122

—॥ శ్రీ రా మా స్త్ర ప్రా ప్తి ॥—

సీ॥ అమలరత్న ప్రభా శాంతరాక్రాంతమా
ద్యుతిఁజిమ్ము చక్రచ తుష్టయమ్ము
శృంగారవిరచిత శ్వే తాతపత్రమ్ము
లలిరత్నతోరణా లంకృతమ్ము
విమలముక్తాఫల వృషలాంఛనాగ్రమ్ము
స్వర్ణఖురాశ్వసం వర్ణితమ్ము
సమరప్రసూనాచ్ఛ హారాభిరామమ్ము
వరపట్టతల్పవి భ్రాజితమ్ము
షట్పదాకృష్టమృగమద సౌరభమ్ము
ననుగమోన్మత్తదివ్య దంతావళమ్ము
ప్రళయవేళార్భటీఘన స్వనయుతమ్ము
శకట మకుటమ్ము నూత్నహా టకరథమ్ము. 123

గీ॥ వేణు వీణావినాదముల్ వేడుకలరఁ
బాడి యాడెడి కిన్నర వరులతోడ
మించు నదియ్యానమణిని గల్పించి యప్పు
డంబయుం దాను వృషవాహ నంబు డిగ్గి. 124

అ॥ వె॥ చెట్టువిడక తేరి పట్టతల్పంబందు
నధికముదముతోడ నధివసించి
విబుధసతులు వీచు వింజామరల వాత
పోతముల కెడంద మురియుచుండు. 125

ఉ॥ ఆ సమయాన నిండె నిఖిలాంబర భూవివరంబునన్ ధ్వనుల్
భాసుర దేవభామినుల బంధుర కంకణ నిక్వాణంబులన్
భాసిలు నంఘ్రికింకిణుల క్వాణములన్ సురభేరులన్ లస
ద్రాస సుపర్వవేణుముఖ రాగములన్ ద్విజకూజితంబులన్. 126

క॥ వరహస్త సారసద్వయి
హాగుఁ డెంతయుఁ బ్రీతి నెత్తి యాత్మీయ రథాం
తరమందు నుంచె నంచిత
ధరణీసాష్టాంగు జనక తనయానంగున్. 127

గీ॥ ఎలమి స్వకమండలూదకమ్ముల నుమేశుఁ
డాచమించియును రమేశు నాచమింపఁ
జేసి స్వాంకస్థుఁ జేసి యక్షీణ తూణ
బాణ భూరి ధనుష్పాశుపతములొసఁగె. 128

వ॥ అంత హంసకులావతంసున కా మిహికాంశువకులోత్తంసుడు
ప్రశంసాపూర్వకంబుగా నిట్లనియె. 129

శా॥ ఏతత్పాశుపతాస్త్రరాజమున కెందే నడ్డులేదయ్య వే
యేతెంచుం బ్రళయాగ్నియియ్యది ప్రయోగింపన్మహారౌద్రమా
భూతప్రేత పిశాచజాత హరమౌఁ బో చత్తునన్నత్తజిన్
జేతం బూను మలంతి కర్జములకై చేపట్టబల్ చెట్టయా. 130

సౌర కౌబేర పావక సౌమ్య రౌద్ర
వాసవాభిఖ్యరోపముల్ వరుసతోడ
నర్కయక్షేశ విశ్వదేవాంబుజారి
రుద్రవసువు లొసంగిరి భద్రగతుల. 135

క॥ అవ్వేల్పు లిడ్డ తూపులు
నవ్వుచుఁ దృప్తింబొనర్చి నతులిడికొనియు
న్నవ్వన్నెతోలు దాల్పున
శర్వసుభాజాధినేత హరున కనె నిటుల్. 136

గీ॥ ఓ మహాదేవ శంకర యోపరేశ!
దాఁట శక్యమె నరుల మున్నీటి నందు
దేవదానవులేని సాధింపలేని
లంక యట నుండ్రు భటులు నిశ్శంకసటులు. 137

చ॥ మఱియును వార లధ్యయను లాగమవేదులు జ్ఞానధుర్యులున్
గురుతర కామరూపులు నకుంఠితతేజసు లాహితాగ్నులున్
బరజిటు లెందఱో కలరు వారల దైత్యుల నెట్లు తున్మింతు సా
వరజుఁడనౌచు నెక్కటినుపాయము తెల్పు మఱొక్కటీశ్వరా 138

ఉ॥ నావుడు శంకరుండు శరణాగ్రణతావనుఁ డిట్లనుం దశ
గ్రీవు సహాత్మభూ సచివుఁ డెల్లఁగజేయుట కేటిచింత పో
నీవు తదీయ దైత్యధవు నింగడ తేర్పఁగలాఁడ వాజిధిలో
రావణ దానవేంద్రునకు రాజిలు నాయువు పూర్తియాయెఁజూ! 139

గీ॥ ఏల యన? వాడు దేవతాపాళి బ్రహ్మ
వేత్తలం బట్టి పీడించి వెలయుచుంట
నీశ్యధర్మమ్ము తలఁగి వర్తించుచుంట
నిలను వాని యాయుర్భాగ్యములు నశించు. 140

జ॥ పలు పలుకు లేల రామా!
యలరెడి నేతత్ప్రపంచ మంతయు నాచే
బలువృద్ధి నాశనంబులు
వలి నందుచునుండుఁ జూనె నరనాథమణీ! 147

ఆ॥ వె॥ ఏనెమి త్తిమిత్తి నేనే చరాచరా
త్మక జగమ్ము మ్రింగ దగ్గవాఁడఁ
జోరగ నీల్గు మేటి పొలదిండులందఱు
న్నారుస నాదు నోటఁ బన్థవాండ్రె. 148

గీ॥ కావున న్నీవ యన్నింటఁ గేవలమ్ము
భృశ నిమిత్తమాత్రుండవని వెడలు చుండు
మాత్మధైర్య ధుర్యుండవయి యందువలన
నెందునున్ జయముండెడు వందనీయ. 149

/ 4. ఆశ్వాసాంతము. */*

క॥ కరుణామృత నరుణాలయ
నిరతిశయానంద, నిత్య నిర్మల హృదయా!
హార! విలసవల్లి పుర మం
దిర! శ్రీ నీలేశలింగ! దివ్యసితాంగా! 150

తరల॥ పతితపావన వందితావన భక్తమానస సుసేవనా!
దితిజ శిక్షణ దేవ రక్షణ తీక్ష్ణ ఫాలతలేక్షణా!
వ్రతఫలప్రద వాంఛితార్థద వంచితాహిత మన్మథా
యతి మనస్థిత యాత్మభూస్తుత యాజి సంహరణాహితా 151

సుగంధి॥ దేవరాట్చతుర్ముఖాది దేవవంద్య పాదరా
జీవ! బాలచంద్రమౌళి శ్వేత నీలకంధరా!
భావ సంభవోగ్రదర్ప భంగ! ఫాలలోచనా!
తాపకార్శితౌఘ జన్మ తాపభార మోచనా, 152

గద్య.

ఇది శ్రీ మదుమారామలింగేశ్వర కరుణాకటాక్ష వీక్షణ సమాలబ్ధ
కవితా వైభవ, పవిత్ర హారిత సగోత్రభవ, దివ్యాంగ శ్రీగుంటు
వంశ పయః పారావార రాకా తారకా వర సుబ్బారాయ
సూరపమాంబా గర్భకుమార సర్వేశ్వర దత్త తనయ విబుధ
జన విధేయ, బాలకవి బిరుద భాగధేయ వీరభద్రాభి
ధేయ ప్రణీతంబై పద్మపురాణాంతర్గత శ్లోకానీకం
బుల కాంధ్రీకరణంబై యొప్పిడి శివగీతోపనిషత్తు
నందు, బ్రహ్మవిద్యయందు, యోగశాస్త్రంబు
నందుఁ బ్రథమాశ్వాసము సర్వము

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీ మ దాం ధ్ర శివ గీత

ద్వితీయాశ్వాసము.

* విభూతియోగము *

శ్రీ నియదంచితకేశా! భావజ్ఞమునీశహృదయపద్మదినేశా!
భావజగర్వవినాశా! సేవకభవభయహృదీశ! శ్రీవీరేశా! 1

వ॥ స్వామీ! యవధారుమీ :— 2

క॥ ఆ తీరున భూతేశుఁడు
సీతేశునకుం గృపాప్తిఁ జెప్పుడు నతఁడా
శీతాచలేంద్రతనయా
చేతోహరు హరుని గనియుఁ జేమోడ్పులతోన్. 3

సీ॥ శ్రీ మహాదేవ వి చిత్రమయ్యెడు నయ్య
నీవు చెప్పెడి నుడి నిక్కముగను
నిర్మలస్ఫటిక మణిప్రదీప్తామిత
సితశరీరుండవు మతిఁదలంపఁ
బురుషరూపధరుండవుం ద్రిలోచనుఁడవు
శ్రీకరచంద్రమ శ్శేఖరుఁడవు
నిఁట బార్వతీప్రమథేశాభిరతుడవై
మెరకలిన రూపధారివౌచు

కలుగుచున్నావు పంచ భూతాత్మకమవు
నీ చరాచరాన్వితజగం బెట్టు లిట్టు
పుట్టజేసితొ నాథ నీగుట్టు తెలియఁ
జెప్పవే కృప భూతేశ! చిత్తమొప్ప.

ఉ. నావిని రామమూర్తి కిటు నందితురంగుఁడు పల్కె; ధారుణీ
నాయక! పద్మగర్భముఖ సంయమి సంస్తవమైన ప్రశ్నమున్
నీ వొనరించి తందులకు నెమ్మది మెచ్చితి నెద్ది తెల్పి మహా
మోహకృతిఘోరసంసృతి మహార్ణవతారక మద్ది తెల్పెదన్.

చ. వినుమిం ప్రపంచమంచు గనిపించు చతుర్దశలోకముల్ సుధా
శన పలాశనుల్ నిధులు శైల మహోరగ యక్ష కిన్నరుల్
మునిసముదాయముల్ ప్రమథులున్ మఱిస్థావరజంగమాదులున్
గనఁబడు సర్వవస్తువులుఁ గాంచఁగ నెమ్మని మద్విభూతులే.

క. తొల్లి మదీయ మహత్త్వము
తెల్లముగాఁ దెలియ బ్రహ్మ దివిజప్రకరం
బెల్లను జేరెను హృదయో
ల్లాసముతోడ మంద రోద్యద్గిరికిన్.

ఆ. పోయి పోయి ద్రుహిణ ముఖ్యసుపర్వులా
యచలమునకు నగ్రమందు నిచ్చి
నన్నుఁ బిల్చి పొల్చి తిన్నని నుతులిచ్చి
నతులొనర్చి రయ్య హితులు శ్రితులు.

క. అన్నఁడు దేవవ్రాతల
[illegible] విజ్ఞానగరిమ నోజ హరింపన్
[illegible] మాఱకువకప్పన
[illegible]! [illegible] బుధావళి యడుగన్.

క॥ గెంటని ప్రేముడిఁ గని తెలి
గంటులతో నంటి వేల్పు గమి యిటు వినుఁ డే
నంటియు నంటక జగముల
నొంటరి నయి చేసి, పెంచి గెలుగిఁ ద్రుంచెదనున్. 10

గీ॥ ఏనె యాదిత్య విష్ణుఁడగా ప్రకాశించినాఁడ
నే సనాతనపురుషుండ నిత్యుఁడఁ
బరుఁడ బ్రహ్మణ్యుఁడను సత్తు నేనె
పావనుండను నాకంటెఁ బరుఁడు లేఁడు 11

క॥ సావిత్రియు గాయత్రియు
భావింప స్మృతులు శ్రుతులు సద్యోమంత్రముల్
నా విధములె ధర్మవిధులును
నే వెలయుదు వేదములుగ నిత్యుఁడ నయ్యా! 12

క॥ స్రష్టను ద్రష్టను నేనే
స్పష్టముఁ జేతొగ్ని గౌర వమ్ము న్నే నే
త్రిష్టుప్ఛందోమంత్రము
నుష్టుప్పులు జగతి యను సనూ నాగమముల్. 13

సీ॥ నే జగదీశుండ నేను లోకేశుఁడను
భగవానుఁడను పరమేశ్వరుండ నేనె
యజ్ఞేశ్వరుండను బహు యాగహోమంబులుఁ
దేజంబు శాంతి దాంతియును నేనె
విద్య యవిద్యయు వేదశాస్త్రయు
ముపనిషన్మార్గములు మాతను నేనె
బ్రహ్మాండసృష్టి కల్ప సంకల్పసంయోగుండను
దాత దానమ్ము గ్రహీత నేనె

యరయ నిహపరమ్ములను న క్షరము క్షరము
సర్వతోముఖుడను నేనె సర్వభూత
జాలము స్థూలసూక్ష్మాది సరణి నేనె
శాశ్వతాహ్వాయమాన్యర్థ కే శ్వరుడ నేనె 14

క॥ తమమును జ్యోతిస్సును ధీ
క్షేమము సహంకారవిషయ కంజోద్భవ వి
ష్ణు మహేశ్వరు లింద్రాగ్నిల
యమ నైరృతి ముఖ్యులౌ దిశాధిపు లేనే. 15

క॥ ఈ పార్వతి యీ కందుం
డీ పని నెడఁగొట్ట లేదు నియ్యుల మున్నా
నీ పంచభూతములు శశి
యీ పగటి వెలుంగుఁజుక్క లేదుజగాలున్. 16

క॥ ఇన శశిముఖములు గ్రహములు
నేనయం బ్రాణములు కాల మృత్యుజనిసుధా
ద్యనుభూతములుఁ బ్రపంచం
బున నుండినవి మఱి యుండఁ బోడ మెడి నవియున్. 17

క॥ అవి యివి యని యను టేటికి
ప్రవిమలమవ్వ సర్వ మీ ప్రపంచము నేనే
సువివేకమ్మున దెలియుఁడీ
దివిజానఘలార! యనుచుఁ దెల్పితి మఱియున్. 18

తే॥ అని నోంకారరూపుఁడ నయ్యు మధ్య
భాగమ్మువాది స్వరూపుఁడన్ బోల్పఁగడను
విశ్వరూపుఁడ జపియించు విమలమతుల
కు త్తమాంగస్థలమ్ము నా నొప్పుచుండు. 19

గీ॥ వసుధఁ దినఁబడినది, త్రాగఁ బడిన యదియుఁ
జేయబడినదియును మఱి చేయఁబడెడి
దప్పరాపరసూర్య నారాయణుఁడును
నన్నుగా నెన్నుఁడో వేల్పు మిన్నలార! 20

ఆ॥ వె॥ నే జగద్ధితమ్ము నేనె ప్రాజాపత్య
సూత్మ్రనాశరహిత సుగసగములు
నాదు సుస్తిమో స్త మగాప్రిహ్యాముం బవి
త్రిము విలక్షణమ్ముఁ గథ్యముగను. 21

ఆ॥ వె॥ ఈ ప్రపంచమందు నెనయు సమస్తమ్ము
సంహరించువాఁడ సకల జంతు
వుల మనమ్ములందు వెలయుదున్ స్థూలసూ
క్ష్మాకృతులుగ నేన యమరియుందు. 22

గీ॥ ఉత్తమ్మున నెవ్వని దుత్తమాంగ
మంఘ్రిలుండెడు మఱి దక్షిణాశయందు
నట్టిసర్వోత్తముఁడఁ బ్రీమా తాత్మకనుగు
నట్టి యోంకార మేన చుం డమగలార! 23

క॥ నిజభక్తులఁ జేర్పించెద
వృజి నౌఘుం బడెపి యుస్మ దీయ సుగతికిన్
గుజనావళి నిరయమునను
నజుఁడే నోంకారమూర్తి ననవరతముందన్. 24

గీ॥ ఋగ్యజుస్సామ వేదమ్ము లేనె కాన
బ్రహ్మవిదులకు యజ్ఞకర్మములయందు
బ్రహ్మనై ప్రగానము బోధ పఠియించుచుంట
చేఁ బ్రణవరూపమున విరాజిల్లువాఁడ. 25

సీ॥ మహి ననుత్పజీవులయందు మాంసపిండ
మెట్లు వ్యాప్తమై యుండునో యట్లె సర్వ
లోకములయందు నే నుందు లోన వెలిని
గాన నే సకలవ్యాపి యండ్రు నన్ను. 26

కం॥ అంబుజసంభవ విష్ణువు
లుంచు న్సురవరులు మాను కాద్యంతంబుల్
కనుం జేరంగని కతన నను
[illegible]ప్రాప్తుఁ డనంతుఁ డండ్రు పండితచంద్రుల్. 27

తే॥ జన్మజరామృత్యు కలితభయద
ఘోరసంసారవారాశి తారణమ్ము
సేయుదు మదీయ హృద్భక్త శేఖరుల ను
దారుఁ డనఁ జెల్లువాఁడ నా కారణమున. 28

తే॥ అండజస్వేదజాది దేహములయందు
జీవరూపాల నణువుగాఁ జెలఁగుచుండు
వాఁడఁ గాఁబట్టి భావింప వసుధయందుఁ
బండితోత్తములకు నేని బయలుపడను. 29

ఆ॥ వె॥ ఘోరతృష్ణ మునిగి దారి కానని వాడు
భక్తసంసక్తి కేని బాటనౌదు
మెఱపురూపు చూపి మెలగుచుండుటచేత
వైద్యుతాఖ్యుఁడ నని పలుకువాఁడ. 30

కం॥ ఏకారణమున లోకము
నేకాకృతి నుండి సృష్టి వృద్ధులు పిదపన్
లోకాంతి లయముఁ బొందున్
ఆ కారణమున మహేశ్వరాఖ్యం గంటిన్. 31

తే॥ వెలిని లోనుండి ము జ్జగము నిండి
వెలిఁగి యిల ప్రపంచమునకుం దెలియుదగ్గ
నాత్మసాక్షిముగ నుంట సర్వమునకు
చేతనత్వంబు నొసఁగ నా నిర్వహించువాఁడ. 32

గీ॥ ఆ త్రిమూర్తుల మించి తుల్యు ద్వితీయుఁ
డయిన వాఁ డొండు లేమి నీ యఖిల భూత
కోటి మచ్చేతమునఁ జేర్చి కొనుటవలన
"రుద్రమేక జగత్త్రయ" నా రూఢిఁ గాంతు. 33

గీ॥ కన మహాత్ములం దాత్మయోగంబు చేత
నష్టభూతులం బట్టి యుత్కృష్ట ఘనత
నెవ్వఁ డఖిలార్థ భావముల్ సృష్టి సేయు
న మ్మహేశ్వరుం డే నిజం బనుఁగులారం! 34

గీ॥ ఆత్మ విజ్ఞానమున సర్వ మరసి భక్త
సత్తముల కాత్మయోగ మొసంగి నిఖిల
లోక సంహారి నై యెల్ల లోకముల గ్ర
హింతు విడుతును జూడఁ డి భగవంతుఁడ నయి, 35

గీ॥ పుట్టువాఁడ మఱియుఁ బుట్టినవాఁడను
బుట్టఁబోవువాఁడ జెట్టివాఁడ
సర్వతోముఖుండ సకల దిక్కులు నేన
భోగములవాఁడ నాకు భోగములు లేవు. 36

క॥ భూతగ్రామ భువనజ్ఞా
విద్యానము సేయువాఁడ విశ్రుతముగ జ
గత్పూజపద ముఖములు నీ
స్వర్భవనాది ప్రసంగ సకలము నామం. 37

చ॥ అసుర సమస్త సంగసహ సాధ్య దిక్పతులందు నిగ్రహోగ్రమా
త్రము నగు ప్రత్యుతానుప్రవ విగాజిలు మంచిడి సన్నుఁ బాలక
ప్రముఖులుగా, మహాంబుజ నివాసునిఁగా, నెవ రంగ్రమె వాడు ని
త్యము మంత్రి సుస్థిరస్థితిఁ బ్రహార్ష మహార్షి వరిష్ఠు లారయున్. 38

సీ॥ అమలుఁ డే నే కొకండ నయి యన్నిటి కాదిమ కారణుండనై
[illegible]ము పిమ్మట నీ జగము లన్ని సృజించియుఁ బెంచుచుండెదన్
[illegible] నై యనుచు నెమ్మది నేరు గ్రహింత్రు—నన్ను వా
[illegible] శాంతిఁ గాంతురు న నారతముం బ్రముదంతరంగులై.

సీ॥ [illegible] వాసలకు నా నది జీవములోని యాత్మకుం
[illegible] కారణుండ నయి కాలుచునుండెడి న న్నెఱింగి యా
[illegible] భజన సల్పెడ రెవ్వరు సంతతమ్ము హృ
[illegible] వారలకుఁ దక్కక తక్కెడు శాంతి నిక్కమై. 40

తే॥ [illegible] మాటలకును నొండె మానసానకు నొండె
[illegible] నమ్ము దాకృతి యని
[illegible] నెఱింగి నను సుధీంద్రుఁ డతండె
[illegible] భయమ్ము కనక వఱలుచుండు. 41

ఉ॥ [illegible] సూక్తు లొగి నేర్పరులై వినుఁ డయ్య! కేవల
[illegible] నజస్రము మామక నామ పంక్తి హృ
[illegible] మొనర్చు చుత్సుకులు నై యలరారుచు నుండువార లెం
[illegible] ముహూర్తి నా దరి వసింత్రు సుఁడీ మరణించు నప్పుడున్. 42

ఉ॥ [illegible] ప్రపంచమునఁ గానఁగనైన సమస్త వస్తురా
[illegible] విభూతులె యు నంతయు విశ్వము పుట్టుచుండెడిన్
[illegible] నిలుచు మఱి నాశము నొందెడు నద్వయస్వరా
[illegible] నుండెద సమస్తజగంబుల నం చెఱుంగుఁడీ! 43

[illegible] రూపమున నారయ నేను మహాపదార్థమం
[illegible] గనఁగఁ దోఁచెద నెప్డుఁ బురాణ పూరుషుం
[illegible] నుం బరముఁ డన్ విమలుండ హిరణ్మయుండ నం
[illegible] ఢా! యమృతాంధసులార! ధీరతన్. 44

ఉ॥ [illegible] లింగొన [illegible] లి [illegible] కీర్తియు కీర్తినై
[illegible] నాలకించెదన్
[illegible] గన్నవారుము
[illegible] జిత్స్వరూపుడన్ 45

ఉ॥ [illegible] గ్రహ [illegible] మాంతనై
[illegible] జన్మకాలము నై
[illegible] గ్రహించు న
[illegible] నై [illegible] పదంబు సెందెదున్. 46

క॥ [illegible]
[illegible] గ్రహించు [illegible]
[illegible]!
[illegible] ప్రజలన్. 47

క॥ అని [illegible]
[illegible] నుండి [illegible]
[illegible]
[illegible]. 48

7. [illegible] యోగము.

ఉ॥ [illegible]! కోరినట్టి నా
[illegible]! కల్లు [illegible] లిం
[illegible]
[illegible] మతిన్. 49

సీ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] గణుల. 50

కం॥ వాకొంటి వెన్నొ మాటలు
వాక్సంగతు లొగి నయిన మనస్స్వాస్థ్యం
బే కాలాంత లేకుంటన్
శ్రీకంఠా! తెలియనయితిఁ జెప్పవె మరలన్. 51

వ॥ నాప్రశ్న శ్రీరామునితో నుమామనోభిరాముం డిట్లనియె 52

ఆ॥ వె॥ కొలఁది బీజమందు గొప్ప చెట్టగునట్టి
మఱ్ఱివిత్తనమ్ము మాదిరిగనె
పుట్టి, పెరిగి, గిట్టు భూతజాతంబెల్లఁ
దెల్లముగను నాదు దేహమందు. 53

ఉ॥ వేయుఁగ నీటిలో లవణ పిండము రూపఱి లీనమౌను ద
త్తోయముఁగాంచఁబూర్వవిధిఁ దోఁచెడిచాడ్పునఁ, బ్రత్యహంబునం
దా యినబింబమం దెటు మహాప్రభ పుట్టు, నటుల్ జగాలు నా
కాయమునన్ జనించుచు బ్రకాశమునొంది లయించు రాఘవా 54

వ॥ అను నప్పార్వతీశ్వరున కుర్వారాసుతేశ్వరుం డిట్లను 55

కం॥ ఈ వెంత చెప్పినను త
ద్భావము మదిఁ బట్టువడదు భవంద్రిగ్భ్రాంతుం
డైవై పెఱుఁగని తెఱఁగున
నీ వచనము లాత్మఁ దెలియ నేరకయుంటిన్. 56

కం॥ ఏమి యొనర్చెద నని యా
రాముం డల శీతశైల రాజతనూజా
కామాననాభిరాముని
తో మఱియును నిట్లు చెప్ప దొడఁగెన్ శివుఁడున్. 57

శా॥ రామా! స్థావరజంగమాత్మకము సర్వంబు న్విరాజిల్లుఁజూ
డా మైనియ్యది చర్మచక్షువునఁ గానన్ లేవు; శక్యంబె? మ
త్త్వమహత్త్వాళికిఁజూడ నా దయనుగా కస్మత్ప్రభ ; గాన నే
నా నీ కిప్పు డొసంగెద దివ్యదృక్కు— గొని ధైర్యాత్మ న్విలోకింపవే! 58

సీ॥ అని పల్కి శివుడు దివ్యజ్ఞానలోచనం
ఇచ్చి శ్రీరామున కెచ్చరించి
క్రొక్కారు మెఱుఁగు లోకమ్ము నిండి మెఱసిన
వరుసఁ దళుక్కని కరము మెఱసి
భయము గొల్పెడు నొక పాతాళగుహావక్త్ర
సృష్టిఁ దోఁచిన రూపు బిట్టుజడిసి
రఘురామభూజాని ప్రణతుఁడై సాష్టాంగ
వందన మిడి కనుల్ సఱల విచ్చి

కనినాఁడు పెనుగ లక్ష్మీశాస్య గహ్వరమున
సప్తకుల పర్వతము లేడు సంద్రములును
పంచభూతమ్ము లింద్రాదులను సర్వ సూర్య
చంద్రతారాగణంబు లాకసము జనుల నోలి. 59

క॥ జరిగినది జరుగనున్నది
జరుగుచు నున్నదియు మఱియు జనియించుటలున్
పెరుఁగుటలు నాశ మొందుట
లరసి మహాద్భుతభయమ్ము లంటె న్మతియున్. 60

గీ॥ అల చతుర్దశభువనంబు లమరియుండె
నందు రెండవబ్రహ్మాండ మనెడి చోటఁ
త్రిపుర సంహారము న్దేవ దితిజ రణము
విష్ణుని దశావతారముల్ వెలయఁ గాంచి. 61

గీ: తత్త్వ విజ్ఞాన మంది వందనము తెలిపి
మాట మాటికి కొనియాడుచు మామహేశు
నుపనిషద్వాక్యములచేత నొప్పుభక్తి
నిట్లు వినుతింపఁ దొడఁగె సీతేశ్వరుండు. 62

సీ॥ బాలచంద్రకిరీట స్వర్వాహినీజూట
 వహ్నిల్లలాట తుభ్యం నమోస్తు
స్వర్ణపర్వతచాప భక్తమానసదీప
 భాసురరూప తుభ్యం నమోస్తు
భూరివేదకరండ పోషితబ్రహ్మాండ
 భవహరశౌండ తుభ్యం నమోస్తు
సద్భక్తమందార సర్వలోకాధార
 యుపహృతమార తుభ్యం నమోస్తు.

అఘ తమిస్ర పతంగ తుభ్యం నమోస్తు
అద్రిజాతనుసంగ తుభ్యం నమోస్తు
వరవిలాసాంతరంగ తుభ్యం నమోస్తు
భవ్య వసుధాశతాంగ తుభ్యం నమోస్తు. 63

క॥ ఆపన్నార్తి విభంజన
కాపాడవె నన్నుఁ గరుణ ఘనసంసారా
కూపారభూరి భీతిన్
బాపి త్రిలోకైకనాథ! భాసురబోధా! 54

క॥ క్షితియందుఁ బుట్టి పెరుఁగుచు
హతమయ్యెడునట్టి కుజ లతాదులగతి నీ
ప్రతిభూతకోటి సృష్టి
స్థితి లయముల నొందు నీదు దేహమునందున్. 65

గీ॥ రుద్రులన్ బ్రహ్మ లింద్ర మరుద్గణమ్ము
యక్ష గంధర్వ సిద్ధ సాధ్యాది సమితి
గంగ మొదలగు నాహాసుల్ కంఘుతెల్ల
నిల్చి పొల్చును నీ మేట నీలకంఠ! 66

ఆ॥ వె॥ జనుఁడు శుక్తి రజత మని భ్రమించెడుమాడ్కిఁ
దాడె పా మటంచుఁ దలచురీతి
నిఖిల మీ జగమ్ము నీ కంటె నితరమ్ము
లే దటం చెఱుంగ లేఁడు జడత. 67

క॥ ఏతల్లోకప్రికరము
నీ తేజఃకలన వెలుఁగు నిస్తులగతిఁ దా
నీ తేజ మొక్కనిముసము
ద్యోతము కాకున్న నది యెుట హో సున్నకదే! 68

ఆ॥ వె॥ కొలఁదిచోటతగు నె వలఁతినవస్తువుతాల్ప
నణువు వింధ్యశిఖరి నానఁగలదె
యీ మహాజగమ్ము లెలమి నీ మాయచే
నీదు నోట నుండు నిక్కువముగ. 69

ఆ॥ వె॥ రజ్జువందు సర్ప రా జను విభ్రాంతి
యెట్లు భయము గొల్పు నట్లె జనన
మరణములను బొంద దరయ నీ యందు మా
యాప్రికల్పితాబ్జ జాండ మభవ! 70

ఉ॥ నీ దగు నీ శరీర మిఁక నిక్కముగా సకలప్రపంచవుం
బా దని యంట నా తెలివి మాలినబుద్ధి నె యంచు నెంతు నీ
వే దయివార లోకముల నెన్నఁగ నంతట నిండియుం జిదా
మోదమయుండవై నిరత మున్ వెలుఁగొందెద వేమి హేతువో? 71

శా॥ లోకంబం దొనరించు మంచిక్రతువు ల్పూజాదికప్రిక్రియా
నీకంబున్ భుజియించె దీవు మఱియున్ నీ వేకదే సర్వమున్
నీకంటెన్ బరమైన వస్తువేదియుఁ లేకుండుటన్ సత్ఫలా
నీకం బిచ్చెదనంట నిక్కమగునే నిర్వ్యాజతేజోనిధీ. 72

సీ॥ సచ్చిదానంద భా స్వత్సుధాంభోరాశి
హంసాయ మదన విధ్వంసకాయ
భూరిపాతక కాల నీరద పరికర ప్ర
భంజనాయ త్రిలోక రంజనాయ
సతత విప్లవ మహా సంసార సాగర
తారణాయ హిమాంశు ధారణాయ
జగదేక హరణ సంజనిత హాలాహల
భక్షణాయ సురైక రక్షణాయ
అద్వితీయ మృషాత్మ వృత్త్యనుభవాయ
అమల హృన్మందిరాయ కాలాత్మకాయ
భక్తలోకైక వేద్యాయ భవహరాయ
దివ్యరూపాయ వరదాయ తే నమోస్తు. 79

ఉ॥ అని యిటు లీశు బ్రోల సత్స్తోత్ర పరిణుతించి నమస్కరించి యా
దినకరవంశ సన్మణి హృదిం గడు వింతగ విశ్వరూపముం
గనుఁగొని మోదమంది శితి కంఠునితో వచియించె నిట్లు లో
మునివరులార యంచు ముని ముఖ్యుఁడు సూతుడు సెప్పె నొప్పుగన్

క॥ ఓ సర్వాంతర్వ్యాపక 80
నీ సత్కారుణ్య కలన నిఖిలముఁ గంటిన్
నే సుఖవుగఁ జాలింపుమి
భాసుర భవదీయ విశ్వ భయదాకృతినిన్. 81

ఆ॥ వె॥ ఇట్లు రాముఁ డనుడు నీశుండుం దన విశ్వ
రూప మంత రూపు మాపి పిదప
జూడు రామచంద్ర! లేడు వేఱితరుం డొ
కండు నాదు మించి కాంచ జగతి. 82

క॥ అని యప్పరమేశుం డన
విని రఘుమణి కనులు మూసి విచ్చి యతండున్
గనెఁ బడమి తొల్పు మిహితల
కొనఁ బులిగింబెమ్ము వయిని గూర్చున్న శివున్. 83

ఉ॥ ఐదు మొగాలతో జడల యందు ధరించిన చంద్రరేఖతో
బూది నలందియున్న మెయి పూర్ణరుచి న్నిరసించు కాంతితో
నాదట నాగహార గర ళాంకిత కంఠముతో వెలుంగు న
య్యాదిమమూర్తిఁగాంచి ప్రమదాత్మ నమస్కృతులాచరించియున్

గీ॥ ఆ మహాదేవు నాజ్ఞప్తి యంది యష్ట 84
శ్రీ రఘూత్తముఁ డెదురుగాఁ గూరుచుండ
నిండువేఁడుక నతని శివుండు కాంచి
పలికె నిట్టులు నత్కృపా కలిత హృదిని. 85

క॥ నీకుం గల సందియములు
నీకున దెల్పెదను బ్రశ్న వేయవె యపుడే
నాకంటె గురుఁడు లేఁ డిఁక
నీకు న్వివరించి తెల్ప నిజముగ రామా! 86

** 8 అ. గర్భోత్పత్త్యాధి కథనము. **

చ॥ అన విని సూర్యవంశమణి యా రఘురాముఁడు మేశుఁగాంచి యి
ట్టను; సకలేశ్వరేశ్వర! కృపాకర! యెట్టులు లింగదేహమం
దొనర జనించు నీ తనువు? లుర్వి జలాదిక పాంచభౌతికం
బున స్థితి నాశనంబు లవి పొందెడు నే విధిఁ దెల్పవేఁడెదన్. 87

శా॥ నా విశ్వాత్మకుఁ డీశ్వరేశ్వరుఁడు మా నాథుండిటుల్ వల్కు రా
మా! విస్పష్టముగా వినంగదవె! యీతన్మాంబ్వాది భూతంబులం
దీ విశ్వంభరముఖ్యమై సలిల వహ్ని ప్రాని లాకాశముల్
భావార్హమ్ముగఁ దోడ్పడం గలుగు దీవ్యద్దేహ సందోహముల్. 88

మ॥ ఇల ముఖ్యమ్మగు పంచభూతములచే నింపొందు నిక్కాయముల్
వెలయుం జుమ్మ జరాయు జాండజము లుద్భిజ్జమ్ములున్ స్వేదజ
మ్ములు నాఁగ న్మఱి వీని కన్యముగ నొప్పు న్మానసాంగ మ్మొకం
డు లలిన్ దత్తను వద్దివౌకసుల కుండున్ భానువంశోత్తమా! 89

క॥ అరయ జరాయుజకాయము
పురుషాభ్యుదయంబొనర్ప మూలంబౌచున్
బరఁగెడి నద్దానిని నీ
కెఱిఁగింతు న్ముందు విను దినేశకులేందూ! 90

గీ॥ శుక్లశోణీతజనితమై సొబగుమిగులు
నడియచూపె జరాయుజ మ్మవఁబరంగు
ఋతుదినమ్ముల వీర్యమ్ము సతులగర్భ
గోళమునఁ దద్రజమ్ముతోఁ గూడికొన్న. 91

గీ॥ అదె జరాయుజమగు, వీర్య మధికమైన
యెడల మగబిడ్డ, శోణిత మ్మెక్కుడైన
నాఁడుబిడ్డయు; నవి యుద్ది యైనయేని
షండపిండమౌ నది రామచంద్ర, వింటె! 92

క॥ ఋతుమతియైనది మొదలుగ
నతివకు ఋతువనిరి షోడశాహస్సులు నా
ఋతుదినముల బేసిని సరిఁ
బతి గలియ న్బడయుఁ బడఁతి పడఁతిం బురుషున్. 93

గీ॥ పదియునాఱవదినమందు మదవతులకు
గర్భధారణమైనచోఁ గలిమి వెలయ
జననమయ్యెడు ఱేఁడగు తనయవర్యుఁ
డండ్రు తద్గర్భమునఁ బ్రాజ్ఞు లవనిజాని. 94

చ॥ ఋతుమతి యైనపిమ్మట మృగేక్షణ స్నానమొనర్చి కాంచుఁ గాం
క్షితమతినేని మో మతనికిం దగు రూపసి పుట్టుఁగావునన్,
మతిముదమారఁ జూడ నగు మానవతుల్ పతిమోము ప్రేముడిన్
ఋతుమతియై తనర్చుసతి కెయ్యెడ నీవ్రత మాచరింపనౌ 95

సీ॥ స్త్రీఋతుస్నానమ్ము సేయునాఁ డాసతిన్
గూడరాదు మగండు ; కూడెనేని
భ్రష్టుడుం, బరసతీ రతుఁడువిద్యాహీనుఁ
డతిదరిద్రుండవు నతఁడు పొడముఁ
బంచమదివసాన నంచితాత్మజ పుట్టు
షష్ఠదినమ్మేని సత్సుతుఁడగు
సప్తమాహమ్మున జనియించుఁ బాలతుక
యైశ్వర్యయుతుఁ డబ్బు నష్టమమున

నవమమునఁ గన్య ; దశమది నమ్మునందుఁ
బుట్టు శిష్టవరిష్ఠుండు పుత్రకుండు
పదునొకండందు సౌందర్యవతి పొసంగు
ద్వాదశానఁ జిరంజీవి తనయు డొదవు. 96

గీ॥ రహిఁ ద్రయోదశదినమేని రమణికులట,
సద్గుణాత్మజుఁడు చతుర్దశమునఁ బరఁగుఁ
బంచదశమందు నందన వఱలు షోడ
శమ్మునం దుద్భవించు భూచక్రవర్తి. 97

క॥ కావున ఋతుదివసమ్ముల
నీ విధి నిజసతిని గలిసి యితరదినాలన్
స్త్రీ విముఖాత్ముండౌ న
[illegible]జ్ఞుఁడు బ్రహ్మచారి నరుఁ డనఁబడెడున్. 98

శా॥ స్త్రీగర్భాశయమున్ జరాయువని సూరివ్రాత మూహించుఁద
ద్భాగంబందు రజమ్ము శుక్లమొగి సంప్రాపించుటం గల్గుఁగా
దే గర్భంబు ; తదీయజాతమనుపుట స్త్రీమంతు లజ్జన్మినిన్
రాగంబొప్ప జరాయుజమ్మనిరి సౌరక్ష్యమ్ములు రాజిలన్. 99

గీ॥ ఆరయం బక్షిసర్పాదు లండజములు;
స్వేదజము లందురిల నుసి కాదులన్ని:
కుజలతా గుల్మ ముఖములు కోద్భిజములు:
మానసాకారు లన్నియు మర్త్య లెన్న. 100

మ॥ జగుగంబొప్పుడు జన్మకర్మవశతన్ సంయోగకాలమ్మునన్
దరుణీ మన్మథ మందిరమ్మున మహా సందాన రేతస్సుత
ద్ద రజోమిశ్రితమై ద్రవమ్ముగను గన్ పట్టమ్ము ద్వివరాన కో
సరసీజాక్షతరులాభిసారము వినుమా! సంపూర్ణ విజ్ఞానివై. 101

మ॥ చెలువారన్ సలిలాకృతి ద్రవము పేశీకోశరూపమ్ము నిం
పలరంబొంది ద్వితీయమాసమున బిండాకారముద్నాల్చుఁద
త్కలలం జెన్న ; దృతీయమాసమునకుం గల్గుంగరాద్యంగముల్
దలయుం జీవము నిల్వ లింగ తనువొందా నాల్గు మాసాలకున్. 102

గీ॥ పరఁగ నాల్గవ నెలయందె ప్రభవమందు
సంఘటీకరము లాదియు ముఖ్యాంగములును
జనని గర్భమ్ము లోపలన్ శ్మశ్రుదంత
సంతతులు లోపల పురస్థ శోభనమను. 103

ఆ॥ వె॥ జనని గర్భమందుఁ జలియించుఁ బిండమ్ము
దక్షిణాశయందుఁ దనుభవుండు
తనయయేని వామమునొనర మెలఁగు నపుం
సకము మధ్యమం దెసంగు మంచు. 104

కం॥ పురుషుండు పుట్టు బోటికి
నిర్ధావము లుద్భవిల్లు స్త్రీశిశు వైనన్
పరఁగుం జలనముఁ జపలత
యురయుం జూలాలి కందు రార్యవరేణ్యుల్. 105

కం॥ పై రెండు మిశ్రమంబవు
నారయ షండుం గనియెడి యగ్గర్భిణికిన్
నారీమణి కెటులుండునో
కోరిక లటులుండుఁ గొడ్కు గొనముల్ నడతల్. 106

ఉ॥ కావునఁ, బూర్ణగర్భయుత కాంతకు స్వాంతమునందుఁ దోఁచు వాం
ఛావళిఁ దీర్చు టుత్తమము సర్వజనాళికి; రెండు చిత్తముల్
దా వహించు గర్భవతి దానదె దౌహృదినాఁబరంగుఁ జు
మ్మా విధిఁ దీర్పకుండిన లతాంగికిఁ గోర్కులు, సంభవించు గ
ర్భావరణస్థ పుత్త్రునకు నంగవిహీనత శక్తిహీన్యతల్. 107

గీ॥ అయిదు నెలలను విజ్ఞాన మావహిల్లి
పలల శోణిత పరిపుష్టి గలిగియుండు
షష్టమాసాన నలరుఁ గేశమ్ము లెమ్ము
లు న్నఖమ్ములు న్నరము లు త్పన్నములవు. 108

ఉ॥ ఏడవ మాసమందుఁ బ్రభవించెదుఁ జూవె బలంబు వర్ణముం
గూడ శరీరభాగములుఁ గూడ బ్రపూర్ణతతోడ నవ్యెడన్
వాఁడ పదంతరీత కర పల్లవ కర్ణ పిధానుఁడై మదిన్
జేడియ గర్భవాసమునఁ జేసి భయంపడియుండు ఖిన్నుఁడై. 109

కం॥ ఆవిస్మృత జ్ఞానుం
డై వేసట నొంది తలఁచు స్వాత్మన్ దుఃఖ
స్థావరమౌ మంచితింగట!
యీ విధమునఁ బయటఁ బడుదు, నీ వెత దీఱున్? 110

గీ॥ మర్మ విచ్ఛేదకమ్ములు మదిసయింప
రాని పాతకాన్విత శరీరమ్ము లొంది
నాఁడ సంతప్త వాలుకన్ గ్రాఁగఁబడిడి
కష్టదశసంచు నంటి శోకమ్మునందు 111

ఆ॥ వె॥ గర్భవహ్నినలనఁ గ్రాఁగిన వాత్రపై
త్వ్యాది సారబిందు లమితములుగఁ
బరితపింపఁజేయుఁ బరఁగఁ జేశీకోశ
మున సణఁగియున్న నను సతంబు. 112

మ॥ జననీ గర్భమున న్మలంగు క్రిము లెంచం గంటకంబుల్ విభే
దనకృత్య క్రకచమ్ములై యెముకలున్ దష్టమ్ములై డొల్చి పై
తునెటుల్ భ్రూణము పూతిగంధమయమై దుర్భేద్యమై యొప్పెడిన్
వినుతింతున్ జగదీశ్వరు న్ననుపఁ గుంభీపాతకిన్న న్నిటన్. 113

క॥ భీమంబగు గర్భమ్మునఁ
జీము న్నెత్తురును గ్రోలి చేష్టడితిఁ గసన్
నే మలమూత్ర క్రిమినయి
బాములఁ బడుకన్న నరక బాధ లేఁకున్నే? 114

శా॥ ఈ రీతిం దలపోయు చాసనుఁగు డానెంతేనియుం డస్సి ము
న్నాగూఢిం బడియున్నపాటు లెదలో నత్యంతమహా జన్మ సం
చారంబుల్ బహుశుక్కురమ్ము లేక మోక్షం బెట్టు చేకూరు? నే
దారిం గన్పడ దీశ్వరా! యనుచు నాత్మ ధ్యానియై యుండెడున్ 151

క॥ ఎనిమిది నెలలకు నా శిశు
వునకుం ద్వక్చలన మబ్బుఁ బొడమెడు నోజ
స్సును దేజస్సును నెమ్మది
కనిశము సుకమిాయ నవియ యాధారమ్ముల్. 116

ఆ। వె। పొదువఁబడియు మావి మొదలలేకుండియుం
బీడితాంగుఁడయ్యు భీతి నొంది
ప్రాణ మింతలేక వఱలు జడంబట్టి
బ్రతుకు మాతృకుక్షి బంది డింది. 117

తే। నెమ్మిలోడ నదృష్టవశమ్మువలన
మాతృగర్భమ్ము నష్టమ మాసమున నె
యెడలి ప్రసవమిన్నింబడ్డ జీవింపఁడాతఁ
డోసర నోజీవిహీనత్వ మొందుకతన. 118

తే। తొమ్మిదవ మాసమున బిడ్డ నెమ్మదిగని
సమ్మతిం గనియుండియు జననమునకు
భారవాహుండు తడవుండు పగిదిఁ గొంత
కాలముం గొందఱటె యుండ్రు గర్భమందు. 119

ఉ। ఆతరి మాతృగర్భమున నర్భకుఁ డామె భుజించు నన్న ము
ఖ్యాతుఁడౌచుఁ దింటును క్షుధార్తిదపించుచు నామెక్రోలునీ
ళ్లాతతవాంఛఁ ద్రావి దగనంత మొనర్చుచు సంతసించుచున్
భూతలమందుఁ జొన్పుమని మ్రొక్కఁబరేశునకార్తి సుగ్గుచున్

క। ఎమ్ములచేఁ గ్రమ్మిన యం
తెమ్మవు నయోన్యానిఁ బీడిత తనుండయి తా
నవమ్రార్గమున జరాయువు
బమ్మునఁ జుట్టంబడియు వెడలి రక్తముతోన్. 121

తే। ప్రసవమొనరఁ బడి తా నధోముఖుఁడు శిశువు
వ్యాసమని యేడ్చు భూవాయు వంటునంత
గర్భగోళ మ్మువల లసత్కాయుఁ డాతఁ
డొంటి బాధకు సయిపలే కొక్కపెట్టు. 122

గీ॥ మాంసకోశమ్మునఁ దె నుండి మాఱుసేయ
శక్తియుక్తులు లేకుంట స్వజన వితతి
సతత సంరక్షితుండౌను శ్వానముఖ భ
యంకర క్రూరదంష్ట్రాళి కండఁబోక. 123

క॥ పసితనమున మది మఱుఁగున
వసియించుటవలన జనకు భావించెను ర
క్షసుఁడని తనుజని మఱి ర
క్షసిగాఁ గనుఁగన్న జననిఁ గని విసిఁగింపన్. 124

గీ॥ అమిత కష్టమ్ము శైశవ మందువలనఁ
గరము కఫవాతపిత్తాళి గప్పఁబడెను
నెంతకాల మంతదనుక నెద సుషుమ్న
నాడినుండి వెల్వడఁదయ్యె వాఁడిమి నుడి. 125

గీ॥ ఆ కతాన నయితికాద యూ రఘుమణి
రోదన మొనర్ప బిడ్డకు గూఢిమాతృ
కుక్షిగుహనున్న యంతకు ఘోరనరక
మంతకంటె నున్నదటె సీతాధినాథ. 126

గీ॥ యౌవనోల్బణ మారంభమైనతోస
మదన సంజ్వర విహ్వల మానసుఁడయి
పాడు సంగీతములు తన కీడు వేఁడు
లేఁడ యని యెంచు గర్వించు లీల మించు. 127

క॥ కామక్రోధాద్యరివ
ర్గామిత బద్ధుఁడయి ధర్మమార్గ విదూరుం
డై మాణవకుఁడు చెడిమెడి
భూమింగాఁబట్టె గురులు బుద్ధి యిడనవున్. 128

చ॥ అనయము మీన కేతన శరాహత మానస కంపమానుఁడై
మను చుఱు హేయభాజనము మండుక పాటిలి గర్భసన్నిభం
బును బిళితాస్థిధాతుతతిఁ బొల్చు సతీమదనాలయంబుపై
ననురతుఁడై చరించెడిని యౌవనవంతుఁడు ధూర్తుఁ డుద్ధతుఁడై.

మ॥ జగముం జూడఁడు కొంచమేని యతఁడజ్ఞానాంధుఁడై సుందరం
బుగ నాడీ పలలాస్థి చర్మయుత సంఘాతాంగముల్ గల్గు స
మ్మగువల్ పల్కెడిమాయలం బడి భ్రమలోన్మాదమ్ము సం గ్రాలెడిన్
జిగురుంబోండ్ల స్తనాననోష్ఠవిషయుల్ చింతించు స్వాత్మమ్మునన్.

క॥ జీవముపోయిన రమణులు
యౌవనవతు లెట్టు లుండ్రో యరయఁడు మూఢుం
డా వెలదులె భయద ప్రా
ద్దేవత లటులోఁతు రాత్మ దృష్టిం గనుచో. 131

గీ॥ పిదప రోగభూయిష్ఠమ్ము భీకరమ్ము
నైన వార్ధకదశకయి స్వార్తి జూర్తి
మున్గి జీర్ణకోశము చెడిపోయియున్న
మానలేఁడు కుత్తుకబంటి పూనితినుట. 132

చ॥ కదలెడుదంతముల్ గలిగి కన్నులు చెన్నఱిఁయున్న నేమ్మగా
క్కుదరగమై కలంప వగనొందుచుఁదిక్త కషాయపానముల్
వదలక చేయుచున్ వపువువాయఁగనేరక నుంచ నొక్కఁడుం
బ్రిదుకఁ దలంచుఁగాని మది భావన సేయఁ డొకింత ముక్తికై. 133

గీ॥ సర్వరోగాన్వితుండయి స్వకులబంధు
తతి తిరస్కృతుఁడయ్యు దిగ్ధమలమూత్ర
హేయకాయుఁ డనాచారుఁడై యతండు
ఖట్వమే శరణమ్మయి క్రాలుచుండు. 134

ఉ॥ మందబలేంద్రియుండవుచు మానసమందు నిరంతరంబుఁ దా
నందని మంజులాన్నము మహా సుఖభోగ చయంబుఁ గోరుచుం
డుం దనుఁ జేయు బాలురు కడుం బరిహాసము, కోపమానుఁడై
నిందపొసర్చి డింది పగ నిస్తుల దుఃఖము పొందుచుండెడున్. 135

క॥ హా రుగ్వార్ధక్యామిత
దారిద్ర్యాదుల మునింగి దైనందిన శు
గ్భారము మోయుటకుఁ బెన్
దారుణమౌఁ జూవె మరణతాపము రామా! 136

గీ॥ సాగరాంతరజలములన్ డాఁగియున్న
పన్నగమ్మును గొనిపోవు పక్షిరాజు
పగిది బంధుల కవుఁగిళ్ళఁ బరగుచున్న
జీవి మృత్యుదేవతనోటఁ జిక్కుఁజూవె. 187

క॥ కాంతా ధన తనయులఁ దా
నెంతయు విడనాడలేక యేడ్చెడి మనుజున్
గంతులు వేయుచు మృత్యువు
గొంతుక పిసికికొని చను నకుంఠితగతినిన్. 138

గీ॥ మర్మముల బ్రాణవాయువుల్ మసలకుండి
పాదహస్తాదిసంధులు వదలుచుండ
మరణబాధ నున్న జను సమస్తదుఃఖ
ముల్ స్మరింతురు కాదె ముముక్షులు హృది. 139

ఉ॥ భీకర రూక్షరూప యమభృత్య సమూహ కరస్థ పాశబ
ద్ధాకృతి జీవియై మెలఁగు నత్తఱి మృత్యువు మ్రింగు వానినిన్
సాఁకఁగఁ జాల రాశ్రితులు సన్నిహితాత్మభవాప్తలీశుఁడే
శోక మడిం దలంపఁదగు గాఢసుభక్తిఁ దదీశు నిప్పుడే. 140

మ॥ అవివేకావృతుఁడై నతుండయి నిజాత్మాభీల మృత్యూగ్రవ
క్త్రవసుండయ్యును జ్ఞాతిమిత్ర నికరప్రాజ్ఞోపహూతిన్ సము
బ్భవ దైన్యేక్షణపాళిఁజూపి వినితాఁబల్కం బ్రయత్నించుచుఁగా
కవశోక్తి ప్రకరుండు జీవినుతిసేయండా పరేశు న్మదిన్. 141

చ॥ ఒకదెసఁ గాలపాశము మఱొక్కదెసన్ సుతదార భాంధవ
ప్రకట శుగుక్తిపాశమును వావిరి లాగుఁచునుండ రెంటిచే
వికలతనొందు నాత్మ సువివేకుఁడు తత్సమయంబునందు నం
దక బలు తొట్రుపాటు హృది ధ్యానమొనర్చు మహాపరాత్పరున్.

క॥ ఎక్కళ్ళుగలిగి తుది వెత
లెక్కడగుడుఁ బొక్కుచు సురులెడలనియతనిన్
జక్కఁగ నేలంజాలెడి
దిక్కెయ్యది యీశ్వరాత్మ దృక్కొక్కఁడెచూ. 143

ఆ॥ వె॥ చావనున్న దేహిభావించు సంసార
యంత్రమెక్కితి నెటు లవలచక్క
నేరువాఁడ గాల ఘోరకింకరులీడ్చి
యేడ్చినవిడకకొని యేఁగుచుండ. 144

ఆ॥ వె॥ ఏమిసేయుదునిఁక నేని మఱుఁగు సొత్తు
వేని విడుతునెట్టు వెతలనొర్తు
ననెడి తలఁపులఁ బడి హావడిఁబడి జీవి
ప్రకృతిశక్తి తొఁగియ బ్రాణమెడలు. 145

ఉ॥ ఆపయి యాతనాతనువు నందు వసించి పరేతరాడ్భట
ప్రాపిత ఘోరయాతనల పాలవు నవ్వెత లిట్టివట్టి వం
చేపునఁ జెప్పలేరెవ రహీనకవి ప్రథితార్యపండితుల్
బాపురె పాపజేఁడుగురు వాగ్వరులైన నిఁకెవ్వరేనియున్. 146

చ॥ నిరతము లిప్తచందనము నిస్తుల కస్తురి సుందరంబు భో
గరతము పుష్పహారముఖ కమ్రసువాసితమైన మేను త
త్పరమపదార్థజీవుఁ డెడఁబాసి చనంగను దాని నెవ్వరే
నరయరు ముట్టరున్ గృహమునందున నుంచ రొకింతకాలమున్.

ఉ॥ పిమ్మట గట్టెలం దగులఁబెట్టి యొనర్తురుగాదె దాని భ
స్మమ్ముగ లేక కాకకుల జంబుక కుక్కుర గృధ్రజాల భ
క్ష్యమ్ముగు సద్దికోటిశత జన్మలకు న్మతి కానవచ్చునే?
యమ్మయు నయ్యయుం గొమరులాలును నుండిన నేమిలాభమా॥

మ॥ తన కర్మంబునఁబుట్టుచు న్మరల నంతంబొందుఁ దానొక్కఁడే
కనవిశ్రమ కుజంబుపోలిక యవుంగా జీవలోకంబు భూ
జనిపై సంజలఁజేరి పక్షులటులై స్వవ్యాపృతీష్టమ్ములై
చనునట్టుల్ త్యజియింతుర చచ్చినజనున్ సర్వాప్తభార్యాసుతుల్.

క॥ అరయ జననమునకు నం
కూరము మరణమ్ము. మృతికగుం బుట్టు వటుల్
బోరన మనుజని కిమ్మరి
సారెవలెం గ్రిమ్మఱు మృతి జని యుగ్మమునన్. 150

చ॥ కడుపున శుక్రరూపమును గాంచినదాదిగఁ జచ్చుదాఁక నే
నొడివిన కష్టసంతతి మనోవ్యథ సంసరణామయమ్ము నాఁ
బడునది మాన్ప నన్యసదుపాయము లేదు నృపాలచంద్ర! యె
ప్పుడుహృది నాత్మసంస్మరణముం బొనరించుటె మందుదానికిన్. 151

క॥ కావున, నో మునులారా!
సేవింపన్వలయు నీశుఁజిన్మయు నెపుడున్
భావమ్మున నిజభక్తిన్
భావిలసిత సతతముక్తి వడయుటకొఱకై. 152

** శక్తి నిరూపణము. **

ఆ. వె. ఆరయుచు సంతసుండనయి యనుపమ సత్కృపా
కలితస్వాంతుండనై మఱిఁ బలికె నిట్లు
నాశక్తిఁ గాంచి సర్వజ్ఞుఁడీశుండు
దేవ స్వశక్తిమయము తెలుపఁదొడఁగె. 153

ఉ. విను మిరసంభవా! యఖిల విశ్వము నావలనం జనించుచుం
గను క్షయింపఁ జా నది గదున్ లయమయ్యెడి శుక్తిరౌప్యమ
ట్లనుపమలీలఁ జేసినాఁడ నదియంతయు వెండిగఁగాక శుక్తిగాఁ
గనఁబడు గోచరాకృతిఁగను పట్టుమనయ్య విచక్షణాళికిన్. 154

తే. నిత్యశుద్ధుండను బూర్ణుండ నిర్గుణుండ
సచ్చిదానందరూపుఁడన్ శాశ్వతుఁడను
నే నహంకృతిసంగతి లేనివాఁడ
విశ్వకారణుఁడౌమన విద్యఁగూడి. 155

సీ. అట్టి నిట్టిది యన నలవికాని యవిద్య
తగము త్రైగుణ్యయై తనరి మీఱె
నొనర సత్వము రజమ్మును దమమ్మును నాఁగ
సత్వగుణమె జ్ఞాన సదనమన్న
యమలవర్ణ మదె దుఃఖాస్థిరబుద్ధి
యగు రజోగుణమద్ది యరుణమెన్న
జడభావనము, కృష్ణ సాంద్రవర్ణము తమో
గుణము స్వార్థపరత్వ ఘోరమయ్య
యరయ నీ త్రిగుణాత్మకమైన శక్తి
యఖిలకార్యోదయంబై విస్మయముగ
నిలను సంసృతిజతభావము లుదయింపఁ
జేయుచున్నది ప్రకృతి నా ప్రసిద్ధిఁ జెందె. 156

క॥ ఇలఁదొట్టి పంచభూత
మ్ములు మామకయోగమాయఁ బుట్టె న్దానన్
విలసితములౌ జగమ్ములు
కలకాలము వఱలు భౌతికము లిబ్భంగిన్, 157

క॥ తలిదండ్రులు తిను నన్నము
వలనన్ షట్కోశ వపువువర్ధిలుఁ గోశ
మ్ములు మూఁడు తండ్రివలననం
గలుగు న్మఱిమూఁడుతల్లికతన న్వఱలున్. 158

క॥ జననీజ జనక జాతము
లన రసజము లాత్మజమ్ములన సత్వజముల్
పౌనరన్ స్వాత్మజములు నా
గను షడ్భావమ్ములెన్న గానిత్తనువుల్. 159

గీ॥ అందు మంజుల కర పదాద్యవయవములు
మెదడు రుధిరమ్ము వప యకృద్గుదము మఱియు
హృదయము న్నాభి గుల్మంబు మొదలగునవి
జనితమవు నెన్న నివియన్ని జననివలన. 160

గీ॥ శ్మశ్రు రోమ కచమ్ములు స్నాయు నాడు
లెలమి నఖరముల్ దంతమ్ము లింద్రియములు
మున్నయిన స్థిరవస్తువు ల్పొడమి పొదలు
జనకభావమ్మువలన నో జానకీశ! 161

గీ॥ తుష్టి పుష్టి నిరాశయు త్సుకతవృద్ధి
వర్గములు గాంచుఁ గాయ ముత్పత్తియందు
స్థూలరూపాత్మకమ్ములై క్రాలు నవియె
రసజములనంగ నలరెడు రామచంద్ర! 162

గీ॥ కామ రోష విషాద సుఖప్రభృతులు
ధర్మము నధర్మముం బ్రయత్నము వివేక
మాయు రింద్రియ భావన లాత్మజములు
ప్రాణి కర్మానుసార మారంభమవుట. 163

సీ॥ జ్ఞానేంద్రియములైదు శ్రవణత్వ గక్షి జి
హ్వాఘ్రాణములు నాఁగ నలరుచుండుఁ
దద్విషయములు శబ్ద స్పర్శరూపముల్
రసము గంధ మనంగఁ బ్రబలుచుండు
వా క్పాణి పద్గుదో పస్థలై దారయఁ
గర్మేంద్రియములు నాఁ గ్రాలుచుండుఁ
దద్గుణమ్ములు సూక్తి దాన యానమ్ములు
విణ్మూత్ర వివరముల్ వినవె మఱియు

నేత దుభయాత్మకముసుమ్ము హృదయమన్న
మన సహంకృతి మతి చిత్తమనెడి నాల్గు
నంత రింద్రియములు వానియందు స్మరణ
భయ వికల్పాదు లురుమనః క్రియలునావె. 164

గీ॥ నిశ్చయాత్మకమై సదా నెగడు బుద్ధి
కోరినటుసేయు నింద్రియా గోచరంపు
వస్తురూపంబుఁ జిత్తంబు నిస్తులముగఁ
గనుమ యేనయనుటె యహంకార మనఘ. 165

గీ॥ మఱియు నింకొకపేరితో మసలుచుండు
నయ్యె చిత్తమంతఃకర ణాహ్వయ మదె
ప్రకటితంబుగ సత్వమ్ము రజము తమము
నాఁగ మూఁడువిధమ్ములై నడచుచుండు. 166

క॥ ప్రేముడి ధర్మపరత్వము
నేమమ్మును శుభ్రతయును నిరుపమ సుగుణ
స్తోమంబు సాత్వికం బన
నీ మహి నలరారుభూమి జేశ్వరవింటే! 167

గీ॥ మఱియుఁ గామంబు క్రోధంబు మదము మత్స
రంబు లోభంబు మోహంబు రాజసములు
నిదుర వంచ నాలస్యముల్ మొదలగునవి
తామసగుణోద్భవము లండ్రు తత్త్వవిదులు. 168

క॥ ఆరోగ్యము చాతుర్యము
భూరి ప్రసన్నేంద్రియత్వ మున్సాత్త్వికముల్
ధీరుడవై కొనుమవ్వి శ
రీరము మాత్రాత్మకంబు శ్రీరఘురామా! 169

గీ॥ కావునన్ దద్గుణంబులు గైకొను మిఁకఁ
జెవియు శబ్దంబు వాక్కులాఘవము భూరి
కార్యనిపుణత్వమున్ లావు ధైర్యమరయ
నాకసముచేత జనియించె నవనిజేశ! 170

గీ॥ వాయుజనితంబు చర్మంబు స్పర్శనేంద్రి
యంబు ముడుచుట విడుచుట యడరు టెగయు
టడఁగుటయుఁ జరించుట మెత్తనవుట గట్టి
తనము దాల్చుట ప్రబ్బుట లినకులేశ! 171

వ. ప్రాణాపాన వ్యానోదాన సమానమ్ములనెడి పంచమహావాయువు
లును, నాగకూర్మ కృకర దేవదత్తధనంజయంబులనెడి పంచోప
వాయువులును నిద్దశానిలమ్ములయందుఁ బ్రాణవాయువు ప్రప్రథ
మంబై ప్రాముఖ్యంబుగలదయి పరంగెడిని. ప్రాణవాయు వనం బ్రతి

జీవి నాభి మొదలుకొని కంఠంబుదనుకం బ్రవర్తిల్లుచు నాసికారంధ్రం
బులనుండి నాభీకుహరంబున హృదయపద్మంబున. కరిగి క్రమ్మరు
చుం గ్రమ్మరుచుండెడిది. అద్దియ పల్కుటకు నుచ్ఛ్వాస నిశ్వాస
మ్ములన్ నడ్పుటకు ముఖ్యాధారమ్మయినది. 172

గీ॥ కనుమ, యింకనపానమ్ము కాయభృత్తు
లగుద మేఢ్రకటుల జంఘలంగన దుద
రోరు జానువుల న్నాభి భూరికంఠ
వృషణ దేశమ్ములం గ్రాలు నిద్ధచరిత! 173

గీ॥ దాననే మలమూత్రముల్ ధరకు జాఱు;
వ్యానవాయువో శ్రోత్రగుల్ఫములఁ గనుల
నాసికా జిహ్వలం గ్రాలి నడుపుచుండుఁ
గూర్మి రేచక పూరక కుంభకములు. 174

చ॥ అనయముఁ దాద్విస ప్తతి సహస్రసిరోత్కర రంధ్రమార్గముల్
చనునవలంబులోఁ గలిసి చయ్యన దేహమునంత వ్యాప్తమా
మునుకొని భుక్తపీత రసముంగొని చేయును గాయవృద్ధి నిం
పొనర సమానగంధవహుఁడో రఘుమండన దైత్యఖండనా! 175

చ॥ కరచరణాంగసంధుల జగా తిరుగాడు నుదానమెన్నఁగాఁ
దిరుగఁగ లేచునట్టులుగ దేహముఁజేయు ద్వగాదిధాతు సం
చరణమెనర్చు వ్యాప్తమయి చక్కగ నయ్యుపవాయుపంచకం
బురుతర తద్గుణంబుల నొకొక్కటిఁ దెల్పెద నాలకింపవే. 176

సీ॥ నాగసమీర గుణంబు లెక్కిళ్ళును
వాంతులు మొదలైన వింతలయ్యె
కూర్మప్రభంజను గొనముల నెన్నుచోఁ
గనుఁగవ మూయుట ల్గనుట లన్న

కృకరవాయుగుణాలో ప్రకట క్షుధయుఁ దప్పి
తుమ్ముటలోనైన తోయము లయ
దేవదత్తానిలభావముల్ నిద్దుర
యవహితత్వమ్ము బిట్టలనతయును
ప్రకృతిచే నేడ్పు నగవులుం బ్రభవమందు
నర్ధనంజయ గంధవాహంబువలన
నని యెఱుంగుమ రామ, సీతాత్మకమల
మిత్ర! మిత్రకులపవిత్ర మృదులగాత్ర!. 177

ఉ॥ పావకుచేత రోష మురుపాకకృ దుత్కటబుద్ధి శౌర్యమున్
ధీవిభవమ్ము ధైర్యము సుతీక్ష్ణత సాహసముల్ జలమ్ముచే
వావిరి చెమ్మటల్ ద్రవము భాసుర శైత్య దయాగుణంబులో
భావన సేయుమా మృదుల భావహితాశ్రిత రక్షణంబులో. 178

క॥ ఇలవలన వెలయు నరములు
వలలం బెమ్ములును మెదడు త్వగ్వాసనలున్
విలస న్నిశ్చలతయు మ
జ్జ లలిత శుక్లమును ముక్కు క్షతజము బరువున్. 179

ఉ॥ జంతువితానము ల్తినెడి సర్వపదార్థపు సారమన్నన
శ్రాంతము మూడుభాగములు సల్పెడి యజ్జఠరాగ్ని దాననౌఁ
గొంతమలంబు మాంసమును గొంత మనస్సుగఁ గొంత కాన, వే
దాంతులు ప్రాణ మన్నమయ మంచువచించుట లాయెరాఘవా!

ఆ॥ వె॥ వారియందు స్థూలభాగమ్ము మూత్రమౌ
మధ్యమంబు నెత్రు మజ్జికనిష్ఠ
భాగమౌను జీము ప్రాణమ్ము నిల్పుట
కవలఁ ద్రోయుటకును నవియె మొదలు. 181

గీ॥ జీవనాత్మకమౌఁ గాన జీవమనిరి
ప్రాణము; న్మఱి వహ్నిలోఁ బ్రథమభాగ
మస్థులు మెదడౌ మధ్యమ మంత్యభాగ
మగును వాక్కు-దాన వచన మంద్రుదాని 182

గీ॥ పరిభవమందును మాంసమ్ము రక్తమందుఁ
బొదలు నప్పలలమ్ముచే మెదడుదానఁ
బొడము నెముకల నయ్యస్థి పుంజమునను
గ్రొవ్వు కలుగును వీర్య మాక్రొవ్వువాసంగు 183

క॥ కావునఁ బిశితమునందే
యావిర్భావము నెందు నఖిల సిరమ్ముల్
భావింపంగం గ్రొవ్వున
నేవీర్యము పుట్టు రఘుకులేంద్ర నృపేంద్రా! 184

సీ॥ వాతసంశ్లేష్మ పిత్తాతతరుక్త్రిక
దాహూఢ నాడీత్రయమ్ము గలదు
భాసురమ్ముగ బదిదోసిళ్ళు జలమందుఁ;
జెలఁగు ముత్తిగ దోసిళుల రసంబు
నెనిమిదౌ క్షతజాత మేదు పురీషమ్ము
నాఱు శ్లేష్మము పిత్తమైదు లేక
నాలుగు మూత్రమ్ము నలిమూఁడు మెదడుండు
రెండు క్రొవ్వొండు మఱొండు శుక్ర

మట్టిదోసిళ్లు పరిమాణమై లసించు
నందు నఱదోసిలి యెవీర్యమైన నమర
నమిత బలమిచ్చు నదియె దేహమున కెల్ల,
వింటివే రామచంద్ర ధోర్వీర్యసాంద్ర. 185

సీ॥ జలజములు కపాలములు రుచకములు తరు
ణములు నలకముల్ నాఁగ బంచక్రమాలఁ
దనరుఁ బ్రీతి దేహి దేహమ్ము ననుగణింప
మూఁడునూర్లయర్వదిగ నెమ్ములు నరేంద్ర! 186

గీ॥ అరయ నిమ్నాటపది సంధులస్థుల కయు
రౌరవస్కంధసేచన ప్రసరమండ
లము లులూఖ లారిష్టతుండములు సంద్ర
ములును మఱియు శంఖావర్తములు ననంగ 187

ఉ॥ ఈ తనువుం ద్రికోటిపయి నేబదిలక్షల రోమకూప సం
ఘాతము లంటియుండె మఱి గడ్డము మీసలు కేశజాలముల్
ఖ్యాతిగ మూఁడులక్షలని యార్యవరేణ్యులు పల్కిరయ్య (శ్రీ)
భూతలనాథ! తెల్పితి ప్రబుద్ధుఁడవై కను మెల్లఁ దెల్లమా 188

గీ॥ ఆ స్వరూపంబుతో నెప్పు డలరుచున్న
కాయమునకంటెఁ గాంచలో కత్రయాన
హేయమైన పదార్థ మింకెదియు లేదు
ప్రథితసద్గుణవిస్ఫూర్తి రామమూర్తి! 189

ఉ॥ కావున, నీ శరీరమునఁ గ్లైడి ప్రేముడిచే నహంకృతిన్
ధీ విభవాఢ్యులే పరమ నిస్పృహతం జరియింతురయ్య యా
వా వివరింప రామ పురుషోత్తమమూర్తివి, చెప్పనేల నా
భావవిదుత్తమా యిటులె బాములు పుత్త్రుడు బుద్ధి[illegible]. 190

క॥ (శ్రీ) హేతుప్రద మిక్కథ
హైమవతీ భర్తవలన నాలించియు(శ్రీ)
రాముఁడు నిశ్చలతన్ గనె
భూమి న్మానవులు వినినఁ బొందరె కోర్కుల్. 191

ద్వితీయాశ్వాసాంతము.

కం. శ్రీపతి పూజిత చరణా!
వ్యాపిత భవమదితపంక భాస్కరకిరణా ॥
కీలిత నానాభరణా!
పాపజనభరణ కాలదర్పకహరణా! 192

మాలిని. కమలనయనరూపా కాంచనాహార్యచాపా
విమలధవళగాత్రా విశ్వతంత్రైకసూత్రా
నమదమితప్రవిహారా సత్యవాక్యప్రచారా
నమితమునిసుపర్వా నష్టకందర్పగర్వా. 193

కం. దండితధరగర్వ ఖండన!
మండితశిరస్స్రవస్సు మండన! దనుజో
ద్దండితభయంకరఖండన
పండిత! వీరేశలింగ! వార్ధినిషంగా ॥ 194

గద్య.

ఇది శ్రీ మదమరారామలింగేశ్వర కరుణాకటాక్ష వీక్షణ సమాలబ్ధ
కవితావైభవ, పవిత్ర హారిత సగోత్రభవ, దివ్యాంగ శ్రీగుం
టువంశ పయః పారావార రాకా తారకా వర సుబ్బా
రాయ సూరకమాంబాగ్రికుమార సర్వేశ్వర దత్త
తనయ విబుధజన విధేయ, బాలకవి బిరుద భాగ
ధేయవీరభద్రయాభిధేయ ప్రణీతంబై పద్మపురా
ణాంతర్గత శ్లోకానీకంబుల కాంధ్రీకరణంబై
యొప్పెడి శివగీతోపనిషత్తునందు, బ్రహ్మ
విద్యయందు యోగశాస్త్రంబునందు
ద్వితీయాశ్వాసము సర్వము
సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీమదాంధ్రశివగీత

తృతీయాశ్వాసము.

** 10. జీవస్వరూప నిరూపణము. **

శ్రీ నాథాది బుధావన
నానావిధ పతిత పావనా ఖరసాంద్రా
జ్ఞానవనదావ దహనా
భూనుత శ్రీ విలసవల్లి పురవరభవనా. 1

గీ॥ అవధరింపుము మునుల కిట్లనియె సూతుఁ
డేపుమీఱెడి వపువు స్వరూప మెల్లఁ
గమలహిత వంశజనికి శంకరుఁడు తెలుపఁ
బ్రశ్న మొనరించె రఘురామభద్రుఁ డిట్లు 2

సీ॥ భవభయదూర సర్వజ్ఞ సర్వేశ్వరా!
యఖిల జంతువుల దేహంబులందు
నింద్రియాగోచర సాంద్రుఁడౌ జీవుండు
వసియించువాఁడో సంభవుఁడో మఱియు
జీవుఁడన్ పేరెట్లు సిద్ధించెనో స్వభా
వంబా? యవిద్యాన్వితంబొ చెపుమి
జీవత్వ మన నేమి? జీవ రూపం బెద్ది?
జ్ఞానాత్మకమ్మొ యజ్ఞాన మయమొ?

యితరమైనదో? మఱియెట్టు లీశరీర
మందెడినోగాక ముందింకఁ బొందఁ బోదో?
యంతయుం దెల్పవే దయానంత హృదయ!
యనుడు రామునితో నిట్టులనియె శివుడు. 3

ఉ॥ వాసవ ముఖ్య దేవముని వర్యులకేని యగోచరంబమై
భాసిలు నీరహస్యము భవద్గురు భక్తికి మెచ్చి యే నుప
న్యాస మొనర్తు నిశ్చల మనస్కుఁడవై విని దీని నేరికిన్
వీసముగాని యీవు వినిపింపకు మెన్నడు జానకీపతీ! 4

గీ॥ వినుము దాశరథీ ప్రతి బింబ రూపుఁ
డయిన జీవునిం దెలియుట కాదియందు
బింబరూపుఁడౌ బ్రహ్మంబు పేర్మికూర్మి
నెఱుగవలయును గాన, వచించుచుంటి. 5

సీ॥ నేను నిత్యుండ వినిర్మలుండను బర
మానందమయుఁడ సర్వాత్మకుఁడను
మానసాగోచర మహితుఁడ న్సకలేంద్రి
యముల కెఱుంగరా నట్టి దిట్ట
నవ్యయాత్ముఁడ ననవరతాచల
నిఖల దిక్పూర్ణుండ నిరత యశుఁడ
నన్నెరుఁ గనలేరు మిన్న తపసులేని
జ్ఞాని విజ్ఞాని సంజ్ఞాయశోభి

రాములేని మాధవ సురబ్రహ్మ లేని,
రూప పరిణామ విరహిత వ్యాపకుఁడను
మిన్ను మన్ను నిండియు నంటకున్న నన్ను
లోని కన్నున్న మానులే పూని కంద్రు. 6

ఆ॥ నిగమముల్ గూడ నెవని వర్ణించునట్టి
మనసుతోఁ బొందనేరక కను విరామ
మట్టి మోదాత్మక బ్రహ్మ మైన నన్నుఁ
దెలియువానికి భయమెటం గలుగ దన్న. 7

చ॥ ఎలమి సమస్తజీవులు వసించు నిరంతరము న్మదాత్మలో
పల మఱి సర్వజంతువుల ప్రాణములందును నుండు నంచు లోఁ
దెలియుదు రేసు వారు దృఢధీరులు భూతములందు సహ్యాతన్
జెలఁగి చరించు సూరులు వశీకృత మానసులేని కంద్రునన్. 8

క॥ నెఱి సర్వభూతలోకము
పరమ మదీయాకృతి యని పరికించి దయా
కరుఁడై సమతం జను బుధ
వరుఁ డొక్కఁడె నన్నుబోని పరుఁడు నరేంద్రా! 9

ఆ॥ తలపఁ బరమాత్మ సర్వభూతములయందు
గూఢతరముగ నుండి యగోచరమవు
మఱియు బ్రహ్మవిజ్ఞాన సంపన్నుల కెద
సూక్ష్మబుద్ధిచే నయ్యది చూడఁబడెడు. 10

ఆ॥ ఆవరితుఁడ నవుదు నేననాద్య విద్య
నైన నవ్యాకృత బ్రహ్మనై పౌనర్తు
నిఖిల సృష్టిని నే నవ నీనుతేశ!
భేద రహితుండ విహితుండ మోదయుతుఁడ. 11

మ॥ కలలో మూఁడు జగంబు లేవిధమునన్ గాన్పించుఁ బ్రత్యక్షమై
తెలివిం గల్పితమై పొసంగు నటులే దీపించెడిన్ సంస్థితిన్
విలయం బొ్మందెడు నయ్యె లోకములు భావింపం బాలోకిలన్
జలజాతాప్తకులాబ్ధిసోమ, వినుమా సంపాలితో స్వప్రభా! 12

గీ॥ నే సమస్త విద్యలచేత నిండియుండి
లింగదేహరూపమున మెలంగుచుండుఁ
బుణ్యపాపమ్ములం బొంద బొందిలో వె
లుంగు సూక్ష్మాకృతిఁ దదీయ లింగతనువు. 13

గీ॥ ఆశరీరము జ్ఞానేంద్రియమ్ము లైదుఁ
బంచ కర్మేంద్రియమ్ములు వాయు పంచ
కమ్ము మానస బుద్ధ్యహంకార చిత్త
ములును సమ్మిళితమ్మయి యలరుభూప? 14

ఆ॥ వె॥ అల్ల లింగకాయ మందవిద్యాయుక్తుఁ
డయి మెలంగి భగవ దాత్మ బింబి
త మవ్వ తెల్వినొంది తనరు క్షేత్రజ్ఞుఁడుం
బురుషుఁ డనెడి సంజ్ఞఁ బొసఁగుఁ బరుఁడు. 15

శా॥ ఆ లింగాంగము నొంది వాఁడె నిరతంబై యొప్పు నప్పుణ్య పా
పాలం గుప్పుచునుండుఁ జూవె మఱియు న్భావింప నీ లోకమం
దా లోకంబున రాకపోకలు గలాఁడై పొల్చు నెంతేనియున్
హేలన్ స్వప్న సుషుప్తి జాగ్ర దురుభీ ప్రీ పీడలం గాంచుచున్ 16

గీ॥ పంచ దంతఃకరణ దోష సంచయమున
నాత్మ యుంగూడ దోష సమన్వితమ్ము
నంగఁ దోఁచు న్ముకుర మలినమ్ము వలన
ముఱికిగా నగపడెడి నెమ్మోముభంగి. 17

వ. ఆత్మాంతఃకరణ ద్వయమ్ము సంయోగమ్ము నంజేసియుఁ దాదా
త్మ్యాధ్యాసనమ్ములం బట్టియు నైక్యాభిమానమ్మయై పరమాత్మాం
శంబైన జీవుండు సుఖదుఃఖమ్ములందు నట్లుండుంగాని నిజాన కాతని
కింతయును లేవు. 18

గీ॥ ఎండమావు లెడార్ల నీరుండునట్లు
తోఁపఁ జేసెడుఁ గాకున్నె తోయమ్ములట?
జ్ఞానశూన్యుల కాత్మదోషమ్ము వలనఁ
దోఁచు గర్తృత్వ భోక్తృత్వ దోషబుద్ధి. 19

గీ॥ అన్నరూపమౌ స్థూల కాయంబులోన
నానఖాగ్రము వ్యాపకంబయిన పగిది
జీవుఁడున్ సూక్ష్మకాయ సంభావిత హృదిఁ
జిక్కి విధిహతిం బొక్కుచు స్రుక్కుచుండు 20

గీ॥ నాభి పయిభాగమందుఁ గంఠమ్ముక్రింద
రూఢిఁ జరియించు వాయు స్వరూప మెప్పు
డప్పవన చాలనమ్మున కంతరమునఁ
జిత్తముండు సనాళ రాజీవమట్లు 21

గీ॥ తగ నధోముఖహృదయ పద్మమున కుత్త
మ మగు రంధ్రంబొకండు సూక్ష్మముగ నుండు
నదియె జీవున కునికిపట్టదియె బ్రహ్మ
మద్దియె దహరాకాశ మనఁబరంగు. 22

క॥ శతభాగంబుల నొక్కటి
శతభాగంబయిన శీర్షజముగతి జీవుం
డతిసూక్ష్మాకృతి కావున
నతికష్టం బతనిఁ దెలియు టర్యమనంకా! 23

గీ॥ సంయుత కదంబపుష్పకేసరము లట్లు
లెడఁద నాడులెల్ల వ్యాపించి యొసఁగు [illegible]
హితబలమ్ముల నిడుచుండు హృదయము [illegible]
హితములన నవ్విపేరొందె శ్రుతుల [illegible] 24

గీ॥ ఆ నరమ్ములు యోగి సంఖ్యాతములయ
యరయ డెబ్బదిరెండువే లయ్యె నయ్య
వందపై నొండు ముఖ్యమై వఱలు నవియె
భాస్కరాంశువు లట్లాత్మ వ్యాప్తములవు. 25

ఆ॥ వె॥ నదుల నీరుఁ దాల్చి పొదలురీతి నరాలు
కర్మఫలముఁదాల్చుఁ గాదె తలఁప
వందొకండు నరములం దొండు తలదాఁక
వ్యాప్తమై వెలుంగు నవనిజేశ! 26

గీ॥ అదియెచుమ్ము సుషుమ్నాఖ్య నలరు నాడి
యనుభవించెడు నదియె యనంతకర్మ
ఫలము నద్దానదానినిం బండితేంద్రు
లారసి యనంత యనిరి ప్రఖ్యాతిగాను. 27

వ॥ అయ్యె కోత్తరశతనాడులుం దశేంద్రియమ్ములం బ్రవే
శించి తద్విషయాభిముఖమ్ములయి వెల్గుచు నవియు స్వప్నాదిఫలమ్ము
లనుభవించునవియునై పుట్టినవి కాఁబట్టి 28

గీ॥ ఆ సుషుమ్నము న్నైనఁ బోనాతుఁడు
కేవలానందమూర్తి ముక్తిరమఁ గాంచుఁ
దన్నివాసాభివృద్ధి చైతన్యరూప
ము నె మునులు జీవుఁడం చందు్ర భూపచంద్ర! 29

గీ॥ కానరానట్టి రాహువు కమలవైరి
మండలమ్మునం గన్పట్టు చుండునట్టు
లఖిలజగముల వ్యాపించి యలరు నాత్మ
లింగతనువందు నట్టైకా నంగఁబడెడు. 30

చ॥ జలములఁ దెచ్చు మృత్కలశ సంఘముతోడ నభంబు వచ్చున
ట్టులు కనుపట్టు, సర్వగతుఁడుం బరిపూర్ణుడునైన యాత్ముఁడున్
దొలఁగఁగ లింగదేహమును తోనె బయల్పడినట్లు తోఁచు, ని
శ్చలుఁడు తదాత్మఁడెక్కరణిఁ జంచలతన్ వహియించు రాఘవా!

ఆ॥ వె॥ భానుఁ డఖిలదిశల వ్యాపించు తెఱఁగున
జాగ్రిదంచితదశ సకల మెఱిఁగి
విపుల ధీ బలమున విలసిల్లెడిం గ్రియా
విరహితుఁడగు జీవుఁ డురుతరముగ. 32

గీ॥ కర్మములఁబట్టి ఫలము జాగ్రిదుపదశన
పొందుటకు లింగతనువందుఁ బొడము కోర్కె
లెల్ల నరములతోఁ గూడి తెల్లమవును
జెడదులింగకాయము ముక్తి నడయుదాఁక. 32

గీ॥ ఆత్మవిజ్ఞానమున నవిద్యావినాశ
మొనరఁ జేయుచుఁ దోఁచును తన స్వరూప
మోదముం బొందుటే యమ్మి మోక్షమనఁగఁ
దెలియనగు రామ ; కమలాప్త కుల లలామ! 34

గీ॥ ఘటములో ఘటాకృతియగు గగన మెట్ల
నా ఘటంబు నశింప నయ్యాదియు నంత
స్వస్వరూపంబుతోఁ గూడు చందమున నె
తనువు విడనాడి జీవుండు నెనయుఁ బరము. 35

సీ॥ కనుమి జీవుండు జాగ్రిదవస్థ కరమ్ము
నశియింపగా స్వప్న దశఫలమ్ము
నడయు జ్ఞానావస్థ నదలి నష్టంబొందు
మఱియు జాగ్రిదవస్థ మహితకర్మ
వలనఁ జిత్తమునకుం గలిగి సంస్కారమ్ము
స్వప్నఫలంబవున్ వాంఛచేతఁ
దన మాయచేఁ దానె తగమాయలోఁ జిక్కి
వే ఱొం డవస్థకై వెతలు పడ్డు

క॥ మతి కర్మ జ్ఞానాదిక
భృత పరలోకంబువడయు వేడుకను ననా
గత జననపరూపమును గను
నతఁడా జీవుండు స్వప్న మందవనీంద్రా! 42

ఉ॥ మిన్నుకనంగ నేగి కడిమిం బరిగ_త్తిన డేగ డస్సియుం
జెన్నటి ఱెక్కల న్మోగిచిచేరెడు గూటికినట్టులే చుమీ
బన్నములొంది జాగ్రదురవ_ర్తన స్వప్న సుషు_ప్తులందు నిం
కెన్నటి కిట్టిబాములను నీయకువేయను జీవుఁ డీశ్వరున్. 43

శా॥ నాడీమార్గముచేత నింద్రియసుఖానందమ్ముఁ దా నందుచున్
జూడం గార్యములం గ్రహించుకొని విజ్ఞుడైక్యముం బొందునే
జాడన్ స్పష్టముకానియీశ్వర లసచ్చైతన్యమం దాత్ముఁడా
జాడన్ సర్వజగన్నివాసుడగుఁ గంజాతా_ప్త వంశాగ్రణీ! 44

చ॥ నిరతము కాముకాత్మ రమణీమణి, మన్మథకేళి భ_ర్తతో
జరపెడువేళ బాహ్య గతసంగతులేవియు స్వాంతమందుఁ దాఁ
బరిగణియింపనట్టులు ప్రపంచ సుఖాదుల నెన్నఁబోఁడు ము
_క్తిరమను బొందగోరెడి సుధీమణి, దాశరథీంద్ర ధీమణీ. 45

గీ॥ అంది ప్రాజ్ఞాత్మతం జీవుఁడల్లె విజ్ఞు
డై! మహానుభావుండునై యలరు కతన
నెంచగా గారణాత్మ నా నిలఁబరంగు
స_త్త్వగుణధామ రఘురామ సార్వభౌమ! 46

మ॥ అవివేకాత్మక సూక్ష్మవృ_త్తి నలజీవాత్ముండు నిద్రాంతమం
దు వచించుం దన చి_త్తమిత్తునకు నెంతో హాయిగం గూర్కితిన్
భువ నాలోకన సేయలే దల స్వయం భూదర్శనంబంది మో
క్షువరిష్ఠస్థితి నందినాఁడనని శశ్వత్సు_ప్తి యద్దేచుమీ. 47

గీ॥ మఱియు నీలోకమునయందుఁ బరమునందు
నైన జాగ్రదాదులు మాఱ్పులొచు వచ్చు
చుండు జీవుండు సౌఖ్యంబు నొందినట్లె
పొందు సంజ్ఞానముంగూడ పుడమిఱేఁడ. 48

గీ॥ మనసుబుద్ధ్యాదికరణ సమాజమగ్ని
వెడలు విస్ఫులింగౌఘమ్ము విధినిగర్మ
వశతఁగారణాత్మను వెలువడి శరీర
ములను జనించెడు జాగ్రద్దశను నరేంద్ర. 49

గీ॥ సలిల సంపూర్ణకుంభమా జలధిమగ్న
మయ్యునానీటితోడనె నదియులేవ
నెత్తబడినట్లు జీవాత్ముఁ డెత్తివచ్చుఁ
గారణాత్మను వెల్వడి కాయమునకు! 50

క॥ ఆరయ విజ్ఞానాత్మ
కారుండగు కారణాత్మ కావుటనీశుం
డారయఁబడెడి న్నిఖిలా
కారమ్ముల నవిచెడంగఁ గన్పట్టెడునే? 51

శా॥ ఏ కాకారముగల్గి వెల్గు రవిదానెట్టుల్ తటాకాదులం
దాకారంబుల నేకమై సతత మొప్పారం బ్రకాశించున
ట్లేకూటస్థుఁడు నిర్వికారుఁడయి యెంతేని న్వికారమ్ముగా
వ్వీకన్వచ్చుచుఁ బోవుచున్నయటు కాన్పించున్ జుమా రాఘవా!

మ॥ ఘనుఁడాత్ముండుస్వయంప్రకాశుఁడయినన్ గాయేంద్రియాతీతుఁడై
నను మోహంబను నంతరాయమొకఁడు గ్రాణింపనార్తిస్థితిన్
గనిమెన్వేఱయి బ్రహ్మమందు విచలత్కాంతాత్మజాప్తాశ్రిత
ప్రణుతుండై చెడె సంసృతింబడలి యవ్యక్తప్రకృత్యుక్తుఁడై. 53

క॥ ధారణి నేరే నీయది
పారాయణముం బొనర్ప భక్తిశ్రద్ధన్
దారితజని మృతిరిపులై
చేరుదురు పరాత్పర పదసేవల కనఘా. 54

_ 11. ఉపాసనా మహాత్మ్యము. *_*

క॥ అవధారు శౌనకులకుం
బ్రవిమలుఁడ సూతసూతి పౌరాణికుఁడి
ట్లు వచించియు రామునితో
శివుఁడాడిన చందమెల్లఁ జెప్పఁదొడంగెన్. 55

క॥ ఆకర్ణింపుమి యింక
న్నీకున దేహాంతగతియు విన్పింతు మొగిన్
నాకవిధి వధ్రువహరి వర
లోకావళి ప్రాప్తి జలజ లోచనరామా! 56

క॥ తినునట్టివి క్రోలెడు నల
ఘనవస్తుల రసముచేతఁ గల్గెడు స్థూలం
బునకుం లింగాంగమునకుఁ
దనరంగం బ్రాణవాయు ధారణము నృపా! 57

క॥ విను రుజనైనను ముదుసలి
తనమున నైనను జనించు తచ్ఛ్లేష్మముచే
తను నుడుగ జఠర వహ్నిప
చనములు గావన్నపాన సర్వార్థములున్. 58

జ॥ ఆ యన్న పానసారము
సాయపడమి తనువు నీరసత వహియించుఁ
గాయాంతర్నాడీతతి
కాయాహారంపుసార మాధారమనఘా. 59

గీ॥ ఒడలి నరములకుం బుష్టి నొదవఁజేయు
వాయువునకు సమానాఖ్య వఱలెనదియ
యన్నపానాదిసార మింతైన నిడమి
స్థూలలింగ తనూబంధ నాలుతలఁగు. 60

క॥ పండిన పండులు చెట్టుల
నుండి భరంబునను నవియె యుర్విం బడున
ట్లొండొండ హృదయగుహాయం
దుండిన యల్లింగకాయ మోపక యుడుగున్. 61

గీ॥ ప్రాణ మింద్రియవాసనా భరితమవుట
నాదిఘాతి కాధ్యాత్మికైక్యమ్ముఁగాఁగఁ
జేసికొని తక్కుగాడ్పులఁ జెట్టపట్టి
పయికి నూపిరి విడిచెడివయి మెలంగు. 62

మ॥ అల జీవాత్ముఁడు కూడి వాసనల విద్యాకర్మసంయుక్తుఁడై
బలు తెల్విం గలవాఁడునై మెలఁగి తాఁ బ్రాప్తుం గనుంజుమ్ము క
న్నులయం దున్నవరాల తెన్నునయినన్ మూర్ధస్థమా కీకసం
బుల మార్గంబునునైనఁ జేరి పయికి న్భూజామనోవల్లభా. 63

గీ॥ సర్వసంవ్యాప్తమౌ నాకసమున కెట్లు
ఘటజలాదుల వ్యవహారగతి గలుగునొ
యట్లు గల్గెడు లింగదేహ ప్రవేశ
మా పరమాత్మున కర్కకులాంబుజార్క! 64

గీ॥ మరలి కర్మానుసారమై పరశరీర
మందు జొఱఁబడు మోక్షమ్ము నందుదనుకఁ
జేప యేటి కూలద్వయిం జేరుభంగి
నందు నిందును జన్మంబు లందుచుండు. 65

గీ॥ పాపభోగంబులం దాసపడి చనంగ
యమభటాళిచే బంధితుండై యతండు
యాతనాశరీరంబు సమాశ్రయించి
నిరయబాధలనొందు దానిశ్చయముగ. 66

గీ॥ ఇష్టసంపూర్తికొఱకు కావించు భూరి
సప్తసంతాన ముఖ్య యజ్ఞములలోన
శ్రౌతనిర్మిత వీతిహోత్రింపు బోగలఁ
జేరి పితృలోకమాతండు సేరునంద్రు. 67

శా॥ ఆ యజ్ఞమ్ములొనర్చుడు న్మొదట ధూమాకారమున్ రాత్రిదా
నా యోజ న్మఱి కృష్ణపక్షమును నింకామీఁదటంబొందెడిన్
శ్రేయోదాయక దక్షిణాయనము భూరిశ్రాద్ధలోకమ్ము స
త్కాయుండై బహుసంపదల్వొర సెడింగంజారిలోకంబునన్. 68

ఆ॥ వె॥ చంద్రలోకమున మసలు నా సుధాంశుతోఁ
గలిసి యెంతదాఁకఁ గర్మఫలము
లోలయు నంతవఱకు నల కర్మఫలమంత
రించునంత భువిఁజరించువచ్చి. 69

సీ॥ ఆ సోమ లోకమ్మునందు భోగశరీర
మును వీడియున్ లింగ తనువునంది
సక్రమంబుగ నాకసంబయి వాయువై
జలరూపమై మఱి జలధరమయి
వర్షరూపమునకు వచ్చి తనూధార
ణార్హమౌ ధాన్యమ్ములయ్యు మఱియుఁ
గర్మచోదితముగ గ్రోలుచుం దీరీతి
పుట్టుజీవులలోనఁ గట్టకడకు

నొడలు దాల్పంగ గొందరు యోనిసొత్తు
రరయ గొందఱు శిలలు స్థావరములౌదు
రింకఁ గొందరు జంగమాకృతులుగంద్రు
క్రిములు కీటకములు ఖగ మృగములుగను. 70

సీ॥ తల్లిదండ్రులు భుజియించు ద్రవ్యములగు
నన్నపానాకృతుల్ దాల్చి యా యనంత
రము రజశ్శుక్రయుతమయి ప్రభవమందు
చుందు రయ్యోనులం దూఱు మందమతులు, 71

క॥ ఆపయి జననంబొందుదురు
స్త్రీ పురుష నపుంసకులుగఁ జేసెడి కర్మ
వ్యాపృతిజీవుల గతి యిది;
యీపయి వచియింతు ముక్తి వృత్తాంతంబున్. 72

క॥ శాంతత మున్నగు సద్గుణ
సంతతి నార్జించి వెలయు జ్ఞాని యనఁగ వేఁ
డెంతయు నాతఁడె విధి లో
కాంతరముం జొచ్చు దేవయానియు నొచున్. 73

సీ॥ దేవయానముపయిన్ దివ్యరూపమ్మున
నల సత్యలోక పర్యంతమరిగి
పరఁగెడి దిన శుక్లపక్షమ్ములుగ నయి
యటుపయి నుత్తరాయనము వత్స
రమ్మయి పిమ్మట రవి సుధాకరలోక
ములు సొచ్చియటనుండి ముదితహృదయుఁ
డౌచు విద్యున్మండ లాంతర్గతుండమై
యుండ దివ్యాకారుఁ డొకఁడు బ్రహ్మ

లోకముననుండి యాతటి ల్లోకమునకు
దివ్యతేజంబు తోడనే తెంచివాఁడు
జీవు సంధించి పుల్లరా జీవభవుని
లోకమునకుఁ జెచ్చెర వానిఁ జేకొని చను. 74

ఆ॥ వె॥ ఆ విధాతృలోక మందు దేజఃకాయ
మంది స్వేప్సితమ్ములొంది బహుళ
కాల మచటనుండి కాంచు జూ వే వాఁడు
బ్రహ్మతోడముక్తి పదము పిదప 75

గీ॥ పరివిమలబ్రహ్మరతుఁడయి వఱలునతఁడు
నిర్వికారాంతరంగుఁడై నెగడు ధరణి
నప్పలననంగి చొప్పడు నుప్పుపోలె
వాని ప్రాణముల్ లీనమా వానియందె.

మ॥ కలలోనం గనుపట్టు రూపములు మేల్కాంచంగనే [illegible]
ట్టులయా నన్నియు బ్రహ్మవేత్తలకు దోస్తో విన్మ్త్ర [illegible]
తెలివిం గర్మముఁగూడ నెవ్వనికి ధాత్రిన్ సున్న [illegible]
కలుగున్ మూఁడవలోకమా నరకము [illegible]

గీ॥ అట్టి రౌరవ నరకమ్ము లనుభవించి
పూర్వజన్మ కర్మాప్తిచేఁ బుడమి జీమ
దోమ లోనైన నీచజంతువులలోన
నెద్దియోయయి పొడముచు బిద్దుచుండు.

క॥ ఈ విధముగఁ దెలిపితినే
జీవునిగతి యింక నీకుఁజెప్పెడి దున్నే
కావలసిన పడుగుము నను
యావచ్ఛంకలను నింక నార్యస్తోంకా.

వ॥ అనవుడు రాఘవుఁ డిట్టనియె. 80

శా॥ విద్యాకర్మయుగమ్మునన్ ఫలము వే వే గాంచునట్లు చి
ద్వ్యక్త్యంబొప్పఁగఁ జెప్పినాడవు మహాదేవా! యటంచంద్రలో
కోద్యత్పద్మజవిష్టపాదులనిఁ కే యోజన్సుభోగ్యాలు సం
పాద్యాలయ్యెడు యక్షలోకమున నప్పాకారిలోకంబునన్. 81

గీ॥ పొందు నొక్కఁడు దేవత్వము న్మఱొక్కఁ
డమరరాజత్వ మద్ది విద్యాఫలంబొ
కర్మఫలితంబొ యను శంక కల్గెనాకుఁ
దీస్ప మద్దానిఁ గృపనింక ధృతమృగాంక 82

మ॥ అని శ్రీరాముఁడు వేఁడ శూలి ప్రమదవ్యాకోచ చిత్తాబ్జుఁడై
యినవంశ్యాగ్రిమరామ! శ్రద్ధవినుమా యేవానికిం దెల్విచే
తన చేష్టాళి వెలుంగు దత్ఫలములుండై వారు నీరోగయౌ
వన శూరత్వబలాది సంపదలు రూపశ్రీలు భోగ్యంబులై. 83

ఆ॥ వె॥ ఎదురువారు లేక యేడుదీవులనేల
నేలుచున్నఁ గల్గు నెట్టిప్రమద
మట్టిదాని మాను షానంద మనఁజెల్లు
వేఱొకండు గలుగు నూఱుపాళ్ళు 84

ఆ॥ వె॥ నరుఁడు తపముచేతఁ బరగి గంధర్వుడౌ
నతని కధికమోద మట్టిదశను
దివికి వందరెట్లు దేవగంధర్వాన
కమరు హర్షమెన్న నతనికంటె. 85

సీ॥ ఒనరనీగతి నుత్తరోత్తరమ్ముగఁ గ్రింది
వారికన్నన్మన్న వఱలుచున్న
వారలకెక్కుడు నూరేసిమడుగు లా
సురలోకగంధర్వ వరులకన్న

జిరలోకవాసులై చెల్వొందు పితరుల
కావల నా కర్మ దేవులనఁగ
నలరు నా జానామరులకు నా పిమ్మట
నాక వాసుల కింక నాకపతికి

స్వర్గపతికన్న నల బృహస్పతికిఁ బిదప
నతనికంటెను దత్ప్రజాపతికి నవల
నా ప్రజాపతికన్న బ్రహ్మకు జనించు
నమితమోదంబు ; హంసకు లావతంస. ౮౩

సీ॥ మఱి విన్మ స్వర్గాన మహితవిజ్ఞానంబు
సుకములు భోగముల్ సొరిది హెచ్చు
నంతకు నెచ్చగునవి లేవిఁకెందును
వేదవేదాంగముల్ విడక చదివి
నిష్కాముకుండయి నిష్పాతకుండునై
యాత్మవిజ్ఞానంబు నందె పరఁగు
నట్టిదిట్టకుఁ బట్టు నాత్మతుష్టియుఁ బుష్టి
మొగినొగిం గాఁబట్టె పూనికనును ?

కడకు లోకభోగములన్ని కలవుసుమ్ము
యాత్మవిజ్ఞానము గడించి యాత్మతత్త్వ
విజ్ఞుఁడైనగాని విముక్తి నెలయు లేదు
ప్రథితగుణసాంద్రుఁ డీనఁజేసి రామచంద్ర!

గీ॥ బ్రహ్మజిజ్ఞాస కలవాఁడె బ్రాహ్మణుఁడగు
మహి మహిత వృత్తినిమునింగి మసలఁబోఁడు
మేనినంటియునంటక మెలఁగువాఁడు
దురిత కార్యాచరణలకుం దూఱలేఁడు.

ఆ॥ వె॥ బ్రహ్మవేత్తలయిన బ్రాహ్మణజనులనే
ప్రస్తుతింతుర్భూసు పర్వులంచు
నేఁడు దీని నెఱుఁగువాఁడె జీవన్ముక్తుఁ
డై సుఖించునందు రార్యమునులు. 89

ఆ॥ వె॥ కోటిబ్రాహ్మణులకుఁ గూడుపెట్ట లభించు
నెంతభూరిపుణ్య మంతఫలము
ప్రాప్తమౌను జ్ఞానమందు బ్రహ్మజ్ఞున
కొకని కన్నమిడ్డ నుర్వరేంద్ర! 90

క॥ కనవిన్నాణియ యవు బా
పనినిం ద్వేషించి యలఁచు పాపాకరుఁడీ
ల్గు నరకతుల్య క్షయరుజఁ
గని విన్నాఁడవె వసిష్ఠ ఘనగురువలనన్ 91

గీ॥ క్షితి మహోపాసకున కధోగతి గలుగదు
గాన, నీవయ్యుపాసనా క్రమ మెఱింగి
చెందుమి సుఖమ్ములంచు నాశీర్వదించె
ప్రేమతో నుమావిభుఁడు శ్రీ రామవిభుని. 92

ఆ॥ వె॥ అనుచు సూతమౌని యా మునీట్టుల కిట్టు
తెలుపనరుసమంది తెలచి వలచి
పిదప నేమిజరిగె వేడ్కఁ బల్కు పెయంచు
మునులు వేఁడ సూత మఁనియు ననియె. 93

** 12. ఉపాసనావిధి. **

ఆ॥ వె॥ అవధరింపు శౌనకాదులట్లు సూత
మౌనినడుగఁ దెల్పు దా నిటులని;
రామభద్రుఁ డంత రాజశేఖరుఁ గాంచి
నమితశీర్షుఁడై యానందొడంగె. 94

గీ॥ (శ్రీ) మహాదేవ దేవేశ చెప్పఁగదవె
నాకు వివరమ్ముగ నుపాస నావిధాన
మయ్యుపాంగమ్ములును వేళ లాచరింపఁ
దగ్గ నియమమ్ములు స్థలమ్ము లుగ్గడించి. 95

క॥ అని యడుగు రామునికి గిరి
తనుజాతారాముఁ డనియెఁ దద్దయు శ్రద్ధన్
వినుమా, యుపాసనస్థల
ఘన నియమములు, న్మదంశ గతులు సురాళుల్. 96

చ॥ ఇతరసురాళి భక్తిమెయి నెవ్వరుపాస నసల్పుచుం [illegible]
వ్రితహితభక్తులందఱును బాయక నామెయి సేయు [illegible]
మ్మతగతినైనవారలు సమస్తఫలంబుల భోక్త నన్ను [illegible]
మతి నెఱుఁగంగలేక నస మగ్రఫలంబె భజింతు [illegible].

గీ॥ వేఱుగాఁ గుంచ నాకంటె విశ్వమెల్ల
నెల్లక్రియలకు భోక్తనై [illegible]
ననని జనకృత [illegible]
దాతనేనని తెలియు [illegible]

శా॥ (శ్రీ) రామా! జను లేను [illegible]
మారాధించెద రత్తి [illegible]
పారం గోర్కు లో [illegible]
భూరిశ్రద్ధను భక్తి [illegible]

గీ॥ త్రాఁబొనర్చిన [illegible]
వగపునొందియుఁ దక్తితన్ [illegible]
భక్తినర్పించు [illegible]
ధరఁ బవిత్రుఁడై [illegible]

క॥ ఏ నరు డేకమనస్సున
నేనే నీవనెడి బుద్ధి నిశ్చితుఁ డౌచున్
ధ్యానము నన్నుఁ బొనర్చునొ
వానికి నే నస్సులెవియుఁ బడయవు సూవే. 101

గీ॥ ప్రథిత సంపదారోపసంవర్గములన
విశ్రుతాధ్యాస యన జతుర్విధములనుచుఁ
బలికిరార్యు లేత దుపాసనలు నృపాల
వానివివరింతు నాలింపు మూని శ్రద్ధ. 102

ఆ॥ వె॥ అందు మొదటిదాని నాలకింప వెరామ
యలఁతివస్తువుఁ గని వలఁతి యనుట
మన స నంతమయిన దని యుపాసన సేఁత
యదియె సంపదవిధి యండ్రు బుధులు, 103

గీ॥ కాయముపయి నారోపణ సేయువిధము
నందు రారోపవిధి యని యనని జేశ
పరఁగ నుద్గీథయందలి ప్రథమభాగ
మెట్టు లోంకారమయ్యెనో యట్టుభూప. 104

క॥ ఆరయ ధీపూర్వకముగ
నారోపణసేయు టదియె యధ్యాస యనం
గారాజిలు నెట్లన నది
ధీరత స్త్రీయందు వహ్నిధిషణుం డవుటే. 105

క॥ పవనము సర్వప్రాణుల
స్వవశంబొనరించికొనెడి వడువున నెల్లన్
స్వవశమ్ముసేసికొను నా
సవిధానోపాసనమ్ము సంవర్గమహా. 106

సీ॥ గురువు బోధించు విధిని నంతరము తనకు
దేవతకులేని కరణిని దేవతాత్వ
మొందు టంతర్గతంబు నా నొప్పుదాని
కితరమౌ నుపాసనయె బహిర్గతంబు 107

సీ॥ పెఱ తెలివిచేతఁ గప్పంగ వీలుపడని
దైన జాతిలోఁ గూడిన జ్ఞానవితతి
న య్యుపాసనాదేవత నైక్యమొందు
టే యుపాసన మనఁజెల్లు నృపలలామ! 108

సీ॥ పరఁగ నొడివిన బాహ్య సంపత్తులందు
నిశ్చయంబగు బుద్ధిని నిల్పుటయు యు
పాసనము కర్మవేళ తప్పక యుపాస
నాంగముల దిక్కు దృక్కుంచు టదియె సేవ, 109

సీ॥ తెల్పుచుంటి నుపాసనో దీర్ణ నియతి
క్షేత్రతీర్థమ్ము లెన్నక చిత్త మతని
కెచ్చోటను లగ్నమై చొచ్చు నచ్చటుండి
తగ నుపాసన సల్పంగఁ దలపవలయు. 110

మ॥ నియమం బొప్పఁగ నిర్జన స్థలమునన్ నిష్కాముకుండై జితేం
ద్రియుడై కంబలి మంజతల్పమున నెం దే శాంతి నాసీనుఁడై
మెయి భస్మంబు ధరించి యుంచి శిరమున్మౌని న్మెడన్ సూటిగా,
నయభక్తిన్ స్మరియించి యాత్మగురునిన్ సల్పన్వలె న్యోగమున్

సీ॥ ఏ నరుండు విజ్ఞాన ధి యానరునకు
మానసముతోన వంగి స్వాధీనమౌను
స్వేంద్రియానీక మెల్ల సీ తేళ విన్ము!
సారధికి రథాశ్వతతి వశ్యమువు పగిది.

చ॥ దినమణివంశజాగ్రణి! హృదింగనుమా? యదిమాయలాఁడి, బు
ద్ధి నెఱిఁగి నడ్పఁగావలయు ధీరుఁడు దానిని సంతతమ్ము నూ
తున కవశమ్ములై మెలఁగు దుష్టతురంగము లట్టు లింద్రియా
లనవరతంబు దుష్పథవిహార మొనర్పఁగఁ జూచుచుండెడున్. 113

ఆ॥ వె॥ ఎవఁడు తెల్విలేక భువిఁ బవిత్రుఁడుఁ గాక
మనసు చంచలతను మానఁబోక
ముక్తిఁ గెల్వఁ కనఁడో మూర్ఖుండు మఱిమఱి
యాజవంజవంబు నందు నతఁడు. 114

గీ॥ సర్వవశ మానుండౌచు విజ్ఞానియాచు
నిరతచరితపవిత్రతన్ నెగడు నెవ్వఁ
డతఁడు పరముండు పుట్టువు నందఁబోని
ముక్తిపదమందు జమ్ముఁ సమ్మోదమలర. 115

చ॥ సరసులు మెచ్చ జ్ఞానవరసారధిచేత నిజేంద్రియాళులన్
తురగములన్ సమాధి హృదితోరపుఁబగ్గము లగ్గలించి ప
ట్టి రహినడల్చి లాగియుఁగ డించి తనూరథమున్ బ్రవర్తిలన్
జరపెడి గొప్పనెప్పఱియె సంయమిశక్తుఁడు ముక్తుఁ డారయన్. 116

ఆ॥ వె॥ హృదయపద్మరజము మొదల ఱఁగాఁ జేసి
శుద్ధముగ నొనర్చి శోకరహిత
మైనదిగఁ బవిత్రమయినదిగా నెంచి
నన్నుపాసనం బొనర్పు మచట. 117

దండకము :–శ్రీమన్మహాదేవ దేవేశ! వాణీశ! మానసనీశ ముఖ్యామరా
చింతితానంతరూపా! చిదానందరూపా! త్రిలోకైకభూపా! మహా
మేరుచాపా! ప్రశాంతాప్రమేయా! విశుభ్రాభ్రకాయా! లసద్భ
క్తముద్దాయ! గంగోత్తమాంగా! ధృతవ్యాఘ్రచర్మాంబరాంగా!

రవీంద్వగ్నిచనేత్రా! మునిస్తోత్రిపాత్రా! సుకల్యాణచారిత్ర! భూతి
ప్రలిప్తోరుగాత్రా! భుజంగాళికేయూర! హాలాహలాహార! సోమా
ర్ధకోటీర సన్మంగళాకార! నిత్యామరేంద్రాదియోగీంద్ర సంస్తూ
యమనాంఘ్రిరాజీవ! దేవాదిదేవా! స్వభక్తాభయాస్తోకదాన
ప్రశస్తా! త్రిశూలైకహస్తా! నమస్తే నమస్తే నమః 118

క॥ అని నన్ను సన్నుతించియు
నొనరించియు నాత్మ నరణి నోంకారము నా
ధ్యానఁజేసి యుత్తరారణి
ఘనసుజ్ఞానమునఁ ద్రచ్చఁ గననగు నన్నున్. 119

ఆ॥ వె॥ వేదశాస్త్రవితతి విజ్ఞులై వఱలిన
వారికేని పట్టు వడను నేను
యెవఁడు నన్ను విశద హృదయాన ధ్యానించు
నెంచి వానినే వరింతుఁజూవె. 120

శా॥ శాంతత్వం బెదలేనివాడు చెడు నశ్శాంతంబు శ్రాంతుండుశు
శ్రాంతుండై రఘురామచంద్ర మఱి దుష్కార్యాకంఠుడౌను వి
శ్రాంతిం గాంచఁగలేఁడు నన్ననఁడు మోక్షం బందఁబోఁడయ్యనీ
మంతుల్ సెప్పెడి బోధల న్వినఁడు నూ పూర్ణాండవంశోత్తమా

శా॥ కాలుం దేజముతోన నెజ్జగము జాగ్రత్స్వప్నసుష్ప్యాదుల
న్నాలాయమ్ముగఁ దత్కళాధికపరబ్రహ్మమ్ము నేనంచుఁ దా
నోలిం గుర్తు నెఱుంగువాఁడె భయమో హాసగ్రసంసారబం
ధాళి న్నిర్గతుఁడై విముక్తుఁడగు విద్యావృద్ధచారిత్రుఁడై. 122

సీ॥ మూఁడవస్థల వెల్గొందు భోగ్యభోక్తృ
భోగములకు విలక్షణంబుగ నెసంగు
సర్వసాక్షి చిన్మాత్రతన్ జరుగుచుండు
నతఁడె యీశుండు పరమాత్ముఁ డనఁబరంగు. 123

గీ॥ కోటిభానుప్రభానిధి ఘోరసుషుమ
చంద్రమఃకోటిశైత్యమ్ము జలజబంధు
తారకాకళతాగ్ని నేత్రత్రయమ్ము
గల్గునట్టి గనుంగొనునష్ట కలుగుముక్తి 124

గీ॥ ముజ్జగాలఁ గ్రాలుచునుండుఁ బూర్ణుఁడనయి
భూతమయుఁడనై యినకుల భూష! పూష
భూరితేజా! కుజాభిలాషా! రిపుఘ్న
సకలసాక్షిని జుమ రామచంద్రధీంద్ర! 125

క॥ ధర నెవఁడు సర్వభూతాం
తరవర్తిగ నున్నమూల తద్బీజము న
న్నరసి భుజించెను నతని కె
స్థిరముక్తిపదంబు, పెఱుకు జేకుఱ దదియున్. 126

మ॥ అనలుం డేగతి యీత్రివిష్టపములం దంతర్గతుండౌచు నో
య్యనవర్తిల్లుఁ బ్రవిష్టుఁడై యఖిలమూర్త్యాకారుఁడై పొల్చుచుం
డునో యారీతిగ నెల్లభూతములయందు న్వ్యాపినై లోకశో
కనితాంత ప్రమదంబు లంటకయ వీకన్నిల్తు బాహ్యంబునన్. 127

ఆ॥ వె॥ ఎవఁడు నన్ను దెలియు నినతేజునిగ మహా
త్మునిగఁ బరమపూరుషునిగ నతఁడె
పండితోత్తముండు ధన్యుఁడాతని కింత
కంటెఁ గలదె ముక్తిఁ గాంచు తెరువు 128

గీ॥ కనకగర్భు స్సృజించి ప్రామినుకు లతని
కొసఁగి దేవతావళి నతులొందు దేవ
నాయకుండగు నన్ను సనాతనుఁడని
యెఱుఁగు ధీరుండు వడయండు మృత్యుభయము. 129

చ॥ శమ దమ శాంతి దాంతి ముఖ సద్గుణసంతతినంది యివ్విధిన్
విమలమతిన్ సనున్ దెలియు విజ్ఞుఁ డెవండొ యతం డఖండదుః
ఖములఁ దొలంగి యంతమునగాంచెడు ముఖ్యముగా మదాత్మనై
క్యము రఘువంశమండన! హితైకజగత్త్రికశత్రుఖండనా! 130

క॥ ఈరీతిఁ దెలుప సూతుఁడ
పారము దంబుధి నిమగ్న పరవశులై య
వ్వారల శౌనకు లడిగిరి
శ్రీరాముని కంత శివుఁడు చెప్పిన క్రమమున్. 131

** 13. మోక్షయోగము. **

ఆ॥ వె॥ అవధరింపు సూత నడుగ నాశౌనకుల్
ప్రీతినొంది యనియె సూతఋషియు
శివుఁడు విన్నిన విని చెల్వొంది సీతాధ
వోర్వరాధిపతియు నోలి నడిగె 132

క॥ పరమశివంకరశంకర
యెఱిగింపవె మోక్షులక్షణోద్ధాంశమ్ముల్
కరుణమెయి శ్రితవశంకర
గిరిజాహృదయేశ! వ్యోమకేశమహేశా! 133

క॥ ఆరీతి నడుగు రాముని
కారూఢదయాకరహరుఁడను సాలోక్య
శ్రీరాజత్సారూప్య
స్ఫారభక్తై వల్యాసార్ష్ట్యి సాయుజ్యముల్. 134

గీ॥ సంతతమ్మును నన్ను నిష్కామహృదిని
బూజకావించు విజ్ఞాని పొందినాదు
లోకమం దిష్టకామ్యంబులు న్నమాన
లోకనముఁ జెందియుంట సాలోక్య మనఘ! 135

గీ॥ కొల్చునెవ్వాఁడు తెలిసి న న్గోర్కు లెడలి
వాఁడు నాతో సమానరూపమ్ము నంది
భవ్యమామకలోకసం వాసుఁడౌట
రూఢి మెఱయంగ నదియె సారూప్యమయ్య. 136

ఉ॥ అర్యులు మెచ్చ నిచ్చవి శివార్పణమంచు నెవండొనర్చు స
త్కార్యము లందు భోగమును దానము హోమతపః ఫలమ్ము నౌ
దార్యముతోడ నాకిడు సతండు మదీయ సులోకమత్సమో
త్పర్యటుడై సమస్తవిభవమ్ముల నొందెడి ముక్తిసార్ష్ట్యమా. 137

క॥ ఈ వసుధ శాంతి దాంతి గు
ణావళిఁగలవాఁడె కూడు నద్వైత మహా
కైవల్యము బ్రహ్మైక్యము
నూవే యదె రామచంద్ర! శుభగుణసాంద్రా! 138

గీ॥ ఎవడు శాంత్యాది సుగుణౌఘ మెల్లఁ గలిగి
ననుఁ బరాత్పరుఁడని నమ్మి కనుచు నెసంగు
నమల తేజోన్వితుండయి స్వాత్మ నైక్య
మొందు నయ్యాతఁడదియె సాయుజ్య మనఘ! 139

సీ॥ అద్వైతమనగ సత్యజ్ఞానసమధిక
పరిమదంబు, కేవల బ్రహ్మ మఖిల
ధర్మశూన్యము, సర్వ ధర్మమాన్యము, స్వప
దాత్మభేదము లేని యచలమయ్యె
గోచరింపనిది వాక్కులకును మదికి న
ద్దాని శుద్ధియె సున్న తలఁపవయ్య
స్థావరజంగమాత్మకము దృష్టమ్మగు
నంతయు నా యందు నం తెగాక

యంతరిక్షోను గన్పట్టి యంతరించు
నట్టి గంధర్వపట్టణం బట్టులాద్య
విద్యచేఁ గల్పితంబగు విశ్వమెల్ల
తెల్లముగవిన్మ కన్ను నీయుల్ల మలర. 140

గీ॥ మతిని మన్నిరుపాధికాకృతి నెఱుంగ
నెపుడు ద్వైత విజ్ఞానరాహిత్య మవునొ
యపుడు నే మనోవాక్కుల కందరాని
వాఁడనై యుందు నొకఁడనే భానువంశ్య! 141

గీ॥ అరయ స్వప్రకాశుఁడ విజితాఖిలారి,
పరమసచ్చిదానంద శాశ్వతయశుండ,
నాకు వేఱయి భూతపంచకము దేశ
కాల విదిశలులేవు రాఘవ నిజమ్ము. 142

క॥ నాకన్య మేది లేదయ
లోకాలోకంబుదనుక లోకాకృతి నా
లోకన సేయుదు మాయా
స్తోకచరిత్రుఁడను నన్నుఁ జూడఁ దగ రొరుల్. 143

క॥ కన సాధ్యముకానిది నా
ఘనరూప మ్మెరికేని కాకుత్స్థమణీ!
తనుమానస భృజ్జనులకుఁ
గనులకు నగపడను గగన కాయుఁడ నవుటన్. 144

చ॥ అన నినవంశచంద్రుఁడను నభ్భగవంతునితో నుమేశ్వరా!
మనుజుని కెట్టులబ్బుఁ జెపు మా పరమేశ్వరభక్తిరక్తియున్
బనివడి వానినిం గనునుపాయ మమేయదయ న్వచియింపుక్ర
న్నన వివరింపు నింపు సుధ నా చెవిదోయికి ముక్తివాక్తతిన్. 145

వ॥ అను నా రాజశేఖరునకు రాజశేఖరుం డిట్లనియె. 146

మ॥ విను మా ధాత్రుపదంబుపీడియుఁ గృపావేశాత్ముఁడై మిత్రులున్
దనయుల్ సర్వమొకండుగాఁ దలఁచి శ్రద్ధన్ మోక్షశాస్త్రార్జనం
బునకై కానుకఁ జేతఁబట్టి గురునింబొందన్వలెన్ బ్రహ్మవి
జ్ఞుని వాంఛించి సపర్యఁ దన్పనగు నా సూరీంద్రు ధీసాంద్రునిన్. 147

గీ॥ అల్ల గురువల్లభుకటాక్ష మల్లనకని
సకలవేదాంతవాక్యార్థ సారమెఱిఁగి
నెమ్మిఁ దత్పూక్తితాత్పర్య నిశ్చయమున
నుంటయే శ్రవణమ్ము నా నొప్పునునృప. 148

మ॥ నిరహంకారము సంగవర్జనము నెంతే నిర్మమత్వమ్ము ము
త్కరశాంత్యాదిగుణంబులుంగలిగి స్వాత్మన్ దత్పరాత్మున్నిరం
తరమీక్షించుచుఁ జేయుధ్యానము నిధిధ్యానంబు నా నొప్పుఁజు
మ్మ రమాహృన్నలినార్యమా!సుగుణధామా!సార్వభౌమాగ్రిమా!

క॥ ఇల సర్వకర్మనాశము
వలన మోక్షమ్మువడిగఁ బడయన్వచ్చుఁ
ఫలముంగోరక చేతనె
విలసన్ముక్తి ప్రదపథ విధ మరయు మెదన్. 150

ఆ॥ వె॥ జనవకోటినుండి సముపార్జన మొనర్చు
చున్నఁ జెడకకర్మమున్నది యఘ
పుణ్యయుగము రూపముగఁ బొల్చుచున్నది
దాని నింద్యజింపఁ దరమె రామ! 151

క॥ జ్ఞానోదయమౌపిమ్మటఁ
బూనిక లేకున్న విధిని బుణ్యాఘమ్ముల్
తా నొనరించిన నేనియు
దానన్బద్ధుండుకాఁడు తగ బుద్ధుండై. 153

క॥ ఆరయ నీ దేహమ్మున
కారంభంబయి తనర్చు నప్రారబ్ధం
బేరికి ననుభవమునఁగా
నీ రహితముకాదు జ్ఞాన నిశ్చితవృత్తిన్. 154

మ॥ మమకారమ్ము నహంకృతి న్విడిచి యేమాన్యుండు సాంగత్యభో
గములం బాసియు స్వాత్మలోన నకసౌఖ్యద్వంద్వమున్ వీడి భూ?
తలములందంతట దులదృష్టినిడి భూతస్వామి నర్చించు నే
మమునంగ్రాలుచు యాత్రిపుచ్చునతఁడే మత్సన్నిధిం గాంచెడున్!

ఆ॥ వె॥ పాముకూసమంచుఁ దా వెఱింగినదాఁక
భీతిఁగలుగఁజేయుఁ బిదపఁ బాయు
నట్టిరీతిఁజూచు నట్టివారికిఁ దోఁచు
భయముగొల్పకుండ పరమయోగి. 156

ఆ॥ వె॥ ఎపుడు సాధ్యములయి యెల్ల కామంబులు
నే సుధీంద్రు నెడఁదఁ బాసిచనునో
యప్పు డాతఁ డందు నఖిలయోగీంద్ర సం
ప్రార్థనీయమైన పరముక్తి 157

ఆ॥ వె॥ మోక్షమునకు స్థాన భూతమై వేఱొక్క
యిక్క యిందునందు నెందులేదు
ఆరయ నవివేక మనియెడి హృద్గ్రంధి
మోచనం బదెన్న మోక్షమన్న. 158

ఆ॥ వె॥ చెట్టునుండి కాళ్ళు పట్టువీడ జనుండు
పుడమిఁ బడెడునట్టె పుణ్యపాప
కర్మఫలము లెడలి క్రాలువాఁ డౌనేని
ముక్తిపట్టు సొచ్చు భక్తిపట్టి 159

గీ॥ క్షేత్రతీర్థాలనే న పవిత్రమయిన
శ్వపచగృహమందు నేని యువ్వఫుపుజీవ
ములను విడచినైనను మోక్షమబ్బు
జ్ఞానసంపదవలననే గన నృపాల! 160

ఉ॥ జ్ఞానముపట్టినట్టి బుధసత్తముఁ డుత్తమ మధ్యమాధమ
శ్రేణులు వేనిచేనయినఁ జెల్వుగ భాదితుఁడై మెలంగినన్
దా నెటఁ బండినం దినిన దద్దయు భక్ష్య మభక్ష్యముం గడున్
బూనికతోడ ముక్తిసతిఁ బొందు నిజ మ్మతఁ డెందు రాఘవా! 161

గీ॥ క్షీరములనుండి త్రచ్చుచో వేఱుపడ్డ
వెన్నయాపాలఁ గలియని తెన్నుగాను
పార మెన్నఁగలేని సంసార మంటి
యుండియును జ్ఞాని యంటకయుండుఁ బూని. 162

క॥ ఈ మోక్షయోగ మెన్నఁడు
కామించి పఠితుఁ వేరు కాంతుఁ నిజేచ్ఛల్
భూమిన్ దేహాత్మారి
ష్టామయబాధలఁ దొలంగు నర్కకులేంద్రా! 163

క॥ కావునఁ, బఠియింపు నృపా!
నీ వీ యధ్యాయ మెపుడు నిశ్చతమతి సం
సేవించు మభవు భవునను
నే వెత లంటకయ కాంతు వెలమి విముక్తిన్. 164

వ॥ అని సూతుండు శౌనకాదుల కిట్లనియె. 165

** అశ్వాసాంతము. **

క॥ కమలానుజోత్తమాంగా
కమలాసనమానివ్హృదయ కమలపతంగా
కమలాక్షామరనుతపద
కమలా వీరేశలింగ గౌరీసంగా. 166

తోటకము॥ సురశాత్రవసంహర! శూలకరా!
పరమేశదిగంబర! భక్తభరా
యరిలోకవిభీకర! యద్రిచరా!
చరణార్చకమావర! చంద్రధరా! 167

క॥ శ్రీరజతగిరివిహారా!
భూరిబ్రహ్మాండ భాండ భువనాధారా!
కారుణ్యామృతపూరా!
వీరారిచమూవిదార! వీరేశహరా! 168

గద్య.

ఇది శ్రీ మదుమారామలింగేశ్వర కరుణాకటాక్ష వీక్షణ సమాలబ్ధ
కవితావైభవ, పవిత్ర హారిత సగోత్రభవ, దివ్యాంగ శ్రీగుం
టువంశ పయః పారావార రాకా తారకా వర సుబ్బా
రాయ సూరమాం బాగ్రకుమార సర్వేశ్వర దత్త
తనయ విబుధజన విధేయ, బాలకవి బిరుద భాగ
ధేయవీరభద్రయాభిధేయ ప్రణీతంబైన పద్మపురా
ణాంతర్గత శ్లోకానీకంబుల కాంధ్రీకరణంబై
యొప్పెడి శివగీతోపనిత్తునందు, బ్రహ్మ
విద్యయందు యోగశాస్త్రంబునందు
తృతీయాశ్వాసము సర్వము

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీ మ దాం ధ్ర శివ గీత

చ తు ర్థా శ్వా స ము.

** 14. పంచకోశోపాసనము **

శ్రీగౌరీహృదయేశ్వరా ! వాగీశప్రముఖదేవ వవవరద, మహా
యోగీంద్రచిత్తమందిర! భోగివలయు! విలసవల్లి పురవరనిలయా!

ఆ॥ వె॥ ఆలకింపుమయ్య యా శౌనకుల కిట్లు
చెప్పఁదొడఁగె సూతుఁ డొప్పరియయి
శివుఁడు దెలిపినట్లు చెవులార వినియిట్లు
ప్రశ్న సేసె రామభద్రుఁడంత, 2

సీ॥ శంకర ! నీరూపు సచ్చిదానందంబు
నిరవద్య నిష్క్రియా నిష్కలంబు
శాంతంబు దాంతంబు కాంతం బురునిరంజ
న మవాఙ్మనో గోచర మచలంబు
నరయుచో స్వాత్మవి ద్యాతపోదృశ్యంబు
సర్వసంపూర్ణంబు సర్వలోక
మూలంబు ప్రకృతికా వాలంబు సకలభూ
తాంతర్బహిర్వ్యాప కావ్యయంబు

కారణంబుల కాదిమ కారణంబు
మూర్తి సంపూర్తి శూన్యంబు నార్తి జూర్తి
యట్టి దిట్టిద యనరాదు దిట్టతపసి
గముల కలకట్టులకునేని శానరాదు. 3

క॥ అది తెలియఁగోరి మఱుకువ
మదితో ఖిన్నుండనైతి మహితకృపాబ్ధీ
యెదియో గ్రహింపవలనవు
సదుపాయ మొకండు దెల్పు సర్వజ్ఞవిభూ, 4

క॥ నావుఁడు శివుఁడను ; రామా!
నీ నడిగినదాని వెరవు నెఱతెరు వొకటే
భావమిడి నొడువుచుంటిని
భావజ్ఞుఁడవై గ్రహింపు పార్థివచంద్రా. 5

గీ॥ ఆదిని వశిష్ఠసతిఁ జూపునట్టిరీతి
విమలమతి సుగుణోపాసనములచేతఁ
జేత మేకాగ్రత నెసంగు చేత నేర్చి
వానియందున నడిపింప వలె మనస్సు 6

గీ॥ జనన రోగ జరా మృతి సాంతదుఃఖ
నిలయమై యన్నమయమయి వెలయు స్థూల
కాయమున బ్రేమ మెండుగాఁ గలిగియుండు
జనులకు నహంకృతి మమత చనునె యట్టె 7

గీ॥ ఆత్మ చెడనిది జని మృతు లందనిదియు
నయ్యుహ్యాదయమన్ ప్రకృతికి నగ్గమాట
స్థూలదేహాకృతింబడి స్రుక్కవలసి
వచ్చెనని యెఱింగి తొలఁగ వలయు వలపు. 8

క॥ ఏ రీతిని బరఁగెడిని వి
కారాంగ విహీనముగను ఘటజలమందే
పారెడి గగనం బెన్నఁగ
నా రీతిం దనరుఁజూవె యాత్మనృపేంద్రా! 9

గీ కరము మూసలోనున్న బంగారమట్టి
ప్రాణమయకోశ మన్నది వఱలుచుండు
నన్నమయకోశమం దద్ది యాత్మకాదు
కాని, క్షుత్పిపాసాపీడ కల జడమది. 10

గీ॥ అమితసుజ్ఞాన ముద్ధామమైన దాత్మ
వేని నిజమాసమునందు వీక్షితమగు
నతఁడె సుఖశోకదూరుఁడై యలరు చర్వి
కాలు నిర్లేపుఁడుం బర బ్రహ్మమాచు. 11

గీ॥ అల పరబ్రహ్మరూపుఁడై యలరువాఁడు
దేనికేనియు భోగ్యంబు కానివాఁడు
నరయ నాతని కేదియు భోజ్యంబుకాదు
సత్వగుణధామ, రవికుల సారభౌమ! 12

గీ॥ విమలమతి విను మట్టి ప్రాణమయకోశ
మున మనోమయకోశమ్ము తనరుచుండు
నద్ది బుద్ధీంద్రియాన్వీత మయి వికల్ప
ములను సంకల్పముల నిండి వెలయుచుండు.. 13

క॥ మమతేచ్ఛాదులు మఱికా
మము క్రోధము లోభ మోహ మద మత్సరముల్
క్రమముగ నివె షడ్వర్గము
క్షమాధిప! మనోమయ తను గతి ధర్మమ్ముల్. 14

వ॥ మఱియు విజ్ఞానమయకోశం బొకండుకలదు. 15

గీ॥ అల్లవిజ్ఞానమయకోశ మందు సకల
నిగమశాస్త్రార్థసంచయ నిశ్చితమయి
కర్మవిషయప్రవర్తియై క్రాలునట్టి
బుద్ధి జ్ఞానేంద్రియములతోఁ బుట్టునయ్య 16

గీ॥ అట్టి విజ్ఞానమయకోశ మందుఁ గర్తృ
తాభిమానైహికాముష్మికాదిగతుల
నలరు నవ్వాఁడెపో వ్యవహారమునకు
జీవుఁడని చెప్పఁబడు రఘుక్షితితలేంద్ర. 17

గీ॥ క్ష్మాపరిభృతిభూతసాత్త్వికాంశమున బుట్టు
ధీంద్రియాదిక మగ్నినే త్రేంద్రియంబు
నభమునఁ జెవి భువిచేత నాసికయును
గాలిచేఁ ద్వక్కు జలముచే నాలుకయును.

వ॥ పంచభూతములవలనఁ జనించుట నవి పాంచభౌతికము లనంబడె. 19

గీ॥ ధరణి గగనాది పంచభూతముల సాత్త్వి
కాంశములఁగల్గు బుద్ధియు నల మనస్సు
నందు నమ్మనీషిక నిశ్చయాత్మకమ్ము
సంశయాత్మక మలమానసమ్ము సుమ్ము. 20

గీ॥ వాణి, పాణి, పదయుగాలు పస్థ గుదము
ననెడి కర్మేంద్రియాలైదు నైదుభూత
ములకు వ్యస్తంబులై నట్టి బలురజోంశ
ముల జనించెఁ గ్రమమ్ముగా భానుతేజ. 21

క॥ ప్రాణాపానవ్యానో
దానసమానములనంగఁ దనరారెడి పం
చానిలము లుద్భవించెడు
క్ష్మానాయక భూతపంచకరజోంశమునన్. 22

గీ॥ జ్ఞానపంచేంద్రియ ద్విపంచకము మఱియుఁ
బ్రాణముఖపంచవాయువుల్ పరిఢతమనసు
బుద్ధి యీ సప్తదశక ప్రసిద్ధమైన
ప్రకృతి యాకృతియే లింగ వపువుసూవె. 23

గీ॥ కనఁగ నీ లింగకాయంబు కాల్పఁబడిన
యినుపగుండువితంబున నెల్లపుడుఁ బ
రస్పరాధ్యాసయోగ విరాజితముగ
నొనర సాక్షిచైతన్య సంయుక్త మగును. 24

వ॥ అదియే యానందమయకోశ మయ్యాది యిహపరంబుల
యందు విద్యాకర్మఫలాదిరూపంబగు సమస్తవిషయ భోక్తృత్వంబు
నొందు ఫలభోక్తయని చెప్పంబడు. 25

క॥ అదియెప్డు సుప్తియందుం
బొదలునొ బింబస్వరూపమున నష్టాచు
న్నది విద్యామాత్రముతో
విదితంబుగఁ గూడి సాక్షి విశ్రుతఫణితిన్ 26

గీ॥ ఇంద్రియస్మృతిగతికి ద్రష్టృత్వమంది
యాత్మకుంగల్గు నింద్రియా ధ్యాసచే స
తమ్ము భోక్తృత్వ మధ్యాసి తనుదలంప
నెలమి సాక్షిత్వమొంది యే నెసఁగుచుండు. 27

గీ॥ సర్వసాక్షియా నీను తేజమ్మువలన
నెండయు న్నీడయుం బ్రకాశించుచుండు
నెల్లఫలముల నిడు భోజ యితయొకండె
యితరుఁ డా కర్మఫలము భుజించువాడు. 28

క॥ క్షేత్రజ్ఞుఁడు రథికుఁడుగా
గాత్రమ్మె శతాంగముగను ఘనధిషణయె త
త్సూత్రధరుండుగఁ బ్రగ్రహ
మాత్రమ్ము మనమ్ముగాను ఉమాధవ కనుమా. 29

గీ॥ ఇంద్రియానీక మశ్వంబు లింద్రియవిష
యంబులో హయ చలనస్థలంబులుగను
మానసేంద్రియ సంయుక్తమైన యాత్మ
భోక్తయా పూరుషుండని బుద్ధి నెఱుఁగు 30

సీ॥ ఈ రీతి నే జ్ఞాని యెల్లప్పు శాంత్యాది
గుణయుతుండై యుపాసన మొనర్చు
నలబ్రాహ్మణోత్తముం డనఁటి చెట్టందలి
యొక్కొక్క దొప్పయు నోలిలాఁగి
పిదపఁ దత్సారంబు ప్రీతిఁ గైకొనుభాతి
నన్నమయాదికో శాదులం దొ
కం డి కొండు న్నిరా కరణంబొనర్చి త
త్సారమై తగునాత్మ సంగ్రహించు

నిత్తెఱంగున శ్రుతివేత్త యెప్పుమీఱఁటి
మానసమ్మును నియమ సమాధి నిల్పి
యల నిరాకార నిర్గుణం బైన బ్రహ్మ
మందుఁ జిత్తము న్నడిపించి యలరునతఁడుఁ 31

క॥ మానసమునకు నగోచర
మైనట్టి, గ్రహింప నవశమై నట్టిది సు
జ్ఞానాదియుక్తిగోచర
మౌ నప్పరమాత్మయందు నైక్యంబొందున్. 32

సీ॥ అని యిట్టు శంకరుం డారామునకుఁ దెల్ప
విని, యిట్టులనియె నయ్యనకులుండు
వినికిచే గొందఱు వేదశాస్త్రిజ్ఞ
లౌదురు కొందఱు యజ్వులుగను

సత్యవాక్పరిపాల నాత్యంతరతులుగా
నాలించియుం గొందఱాత్మ నెఱుఁగ
కుందురు, కొందరు యుష్మదీయంబగు
మాయచే మిథ్యయన్ మతి జరింతు
రిట్లు భిన్నాత్ములౌట కదేమి కతమొ
తెల్పవే నాకు సత్కృపో దీర్ణహృదయ!
యోగిహృత్కమలాలయ; భోగివలయ!
జ్ఞానపీయూష నిలయ! సంశయము లోలయ? 33

క॥ నా రంజలి స్మరభంజకుఁ
డారఁగ వీక్షించి యనియె నాజికుమారా!
దారుణమన్మాయా గుణ
వారిధి తరియింతెభక్తి వారధి కనకే; 34

ఉ॥ చేరెద రెవ్వరే నను విశిష్టగుణంబుల భక్తి వారలే
తారకులై తరింతురు నితాంత భయంకరజన్మ మృత్యు సం
సారమహార్ణవంబు మఱి శ్రద్ధను భక్తిని నన్ను గొల్వమిన్
గోరిక నైహికాదులను గొందురు కొందఱు మందభాగ్యులై. 35

క॥ ఈవిత మారయ నేరక
యే వెంగలి కర్మకాండ భృత్యుం డగునో
యావాఁడు తల్లికడుపున
భావింపన్ మృత్యువాతఁ బడుఁ మఱి మఱియున్. 36

క॥ నానాయోనులఁ బుట్టు నో
కానొక జీవునకుఁ గోటి గతజన్మములం
దా నార్జించిన పుణ్యము
చే నెన్నఁడో బత్తియొదవి చేర్చు న్ముక్తిన్. 37

క॥ శతకోటి జన్మములకై
యితరంబగు పనులుమాని యెద శ్రద్ధమెయిన్
సతతము ననుఁ బూజించెడి
మతిమంతుఁడె పొందు జ్ఞానమార్గం బధిపా. 38

ఉ॥ కానను రాఘవా! యఖిల కార్యములం ద్యజియించి నన్గనన్
ధ్యానమొనర్చుచున్ జనవె యాత్మల నన్నిటిలోన బైటను
న్యూనిక నిండియుండి కని ప్రోచెద భక్తులఁ గోర్కులిచ్చి బల్
జ్ఞాన మొసంగి సంగికి న సంగతకూర్చి పొసత్తు ముక్తియుక్. 39

ఉ॥ నాయెడ భక్తినిల్పుట యన న్వినుతెల్పెద జానకీపతీ
యే యది యీ వొనర్చెదవొ యేమి భుజంతువొ, యెద్ది వేల్తువో
యీయఁగడంగు దానము తపించెడి యత్తపమెద్దొ యన్నిటిన్
జేయుము నాక యర్పణ ప్రసిద్ధిగఁ దద్దయు శుద్ధబుద్ధివై. 40

క॥ అని రఘురామున కీశుఁడు
వినిపించిన తెఱఁగదెల్ల విన్చెన్ సూతుం
డనుపమ హృష్టాత్ముండై
మునుకొని శౌనకమునీంద్ర ముఖ్యులకంతన్. 41

** 15. భక్తియోగము. **

ఆ॥ వె॥ ఆలకింపుమయ్యా యఖిల పురాణశా
శాస్త్రార్థవేదిసూత యతివరుండు
శౌనకాదు లడుగు సంశయమ్ముల కిట్టు
లుత్తరమ్ము సెప్పెఁ జిత్త మలర. 42

ఉ॥ ఆయెడ రాముఁ డీశుఁ గని హర్షముతో నినుఁ బార్వతీపతీ
నీయెడ భక్తిబుద్ధి యెటునిల్పుట, యయ్యది యెద్ది తెల్పు మ
య్యా, యెటువంటి భక్తిమెయి నబ్బెదు గొబ్బున నిత్యముక్తి సౌ
ఖ్యాయత వైభవంబులు దయాకర శంకర దేవదేవ నాన్. 43

మ॥ నియతాత్మ న్వినుమ రామచంద్ర! మతితో నిష్టాత్ముఁడై యాగమ
ధ్యయనమ్ము న్స్మృతి జన్న మన్న యవి చేయంగల్గు నవ్వాఁడు త
న్మయుఁడై చేయునతండె నాకుహితుఁడున్ మాన్యుండు భక్తుండు మో
క్షయుతత్వార్హుఁడు మామకార్పణముగా గావించుచున్ గ్రాలినన్.

సీ॥ శ్రీశైలమునఁ బుండరీకంబునంగాని,
దండకాటవియందు నుండియేని
పరమపవిత్రమై భాసిల్లు నీతిహో
త్రాలయమ్మునను న్న యమలభస్మ
ముం దెచ్చి యగ్ని ప్రముఖ పావనమ్మగు
మంత్రాళిచే నభి మంత్రణమ్ము
సేసి యథావిధి స్నైల్యార సర్వాంగ
కమ్ములకుం బూసి కాలఁజేసి

దానితోన నన్నుం బూజ పూనినల్పు
నాతఁడగు నాకు భక్తుండు స్వాప్తుఁడు, హితుఁ
డెఱుఁగుమా రామ! నీ మది నింతకన్న
మిన్నయౌ బత్తిలేదన్న! యెన్నిచూడ. 45

క॥ సిరమందు న్మెడయందు
న్నిరతము రుద్రాక్ష లెవరు నెమ్మి ధరింత్రో
గురుతర పంచాక్షరి జప
వరులేరో వారెనాకు భక్తుల్ సుమ్మీ. 46

ఆ॥ వె॥ భస్మకాయధారి భస్మశాయియు నయి
యెల్లకాలము విజితేంద్రియుఁ డయి
రుద్రు నన్నుఁగూర్చి రూఢి తపమొనర్చు
నతఁడు నాకు భక్తుఁ డర్కవంశ్య. 47

మ॥ సతమే వాడుపఠించు భక్తిమెయి శర్వాద్రుద్రసూక్తమ్ము శ్రే
ష్ఠత రాథర్వశిరమ్ము ముక్త్యుపని షత్సారోరుసూక్తమ్ము స
న్మతి శ్వేతాశ్వతరమ్ము నాతడె నిజాంగమ్మందు వేల్గొందు శ్రీ
శితికంఠుండయి వానికంటెఁ గలఁడే చింతింప భక్తుం డిలన్, 48

గీ॥ వెలయు నెద్ది ధర్మాధర్మ విధినిమించి
కార్యకారణాదులకంటె ఘనత మెఱసి
లలిని భూత భవిష్య ద్విలక్షణమయి
యట్టిదానిని విను తెల్పు దమలబుద్ధి. 49

సీ॥ ఏ పరమపదమ్ము ప్రాపింపఁజేయు ప
దార్థమ్ము దధినుండి త్రచ్చి తీయఁ
బడునల్ల మిసిమి కై వడిఁ దీయఁబడె సర్వ
శాస్త్రాగమోపని షన్ముఖముల
నే వస్తువుం గోరి యెదఁ జరింతురు యతుల్
బ్రహ్మచర్యవ్రతాజిహ్మగులయి
తత్పదార్థమ్ము క్లుప్తముగ నీ కెఱిఁగింతు
నాలింపు మే మది యందు వేని

యదియ యోంకారమక్షరం బదె పరంబు
నదియె బ్రహ్మంబు నద్దాని నరసి తెలిసి
నట్టిసూరియె బ్రహ్మలోకాధికారి
యెడద నీ వది యెఱిఁగి ధన్యుఁడవు గమ్ము. 50

గీ॥ ఏది సతము ఛందోధేను వృషభ నిభము
గా నలరు నద్దె యవధి మోక్షంబు ధృతికి
నక్షరంబు నావాలంబు నదియె సత్య
నిత్యపరమాత్మ బ్రహ్మము న్నిగమవేది. 51

గీ॥ దివ్యవిజ్ఞానపిహితమై తేజరిల్లు
బ్రహ్మకోశ మ్మనంజెల్లు ప్రణవమునకుఁ
గలవు మాత్రలు నాలు గ కారమును, ను
కారము, న్మకారము, మాత్ర కడసగమ్ము. 52

గీ॥ మొదటి మాత్రికు నధిదైవముల్ దలంప
భూతధాత్రియు, ఋగ్వేదము, న్విధాత
యష్టవసువులు, గంగ, గాయత్రి, గార్హ
పత్యవహ్నియుఁ బ్రాతస్సవనము లన్ని. 53

గీ॥ ఆ భువర్లోక, మావిష్ణు, వా భవుండు,
నయ్యనుష్టు బ్యజుర్వేద, యమునలు మఱి
దక్షిణాగ్ని, మాధ్యంది నా తతహవాళి
దైవతము లుకారమ్మున కోవిధినుత. 54

గీ॥ మూఁడవది మకారమునకు ముఖ్యదేవ
తలు సువర్లోక సామవేదములు రవి మ
హేశ్వ రాహవనీయాగ్ని లెఱుఁగు బ్రాహ్మ
కాంచ జగతీతృతీయమ ఖంబులెల్ల 55

గీ॥ అంత్యమందుఁ జతుర్థమా త్రార్థగునకు
యజ్ఞలోకగాము లథర్వ ణాంగిరసులు,
యజ్ఞపుచ్ఛ, విరా ట్త్వశి యాగ్నులు, శు
తుద్రి, సభ్యావసభ్యాలాదు రధిసురలు. 56

ఆ॥ వె॥ వానిరంగులు విను వసుధాసుతానాధ!
మొదటి దెప్పు, రెండవదియె భాస్వ
రమ్ము, మూఁడవదియొ ప్రిథిత చపలరంగు
దంత్య మందలిదియొ స్వచ్ఛ మనఘ. 57

క॥ పుట్టినది పుట్టఁబోయెడు
నట్టి విచిత్రములతోన యలరారుచుఁ గ
న్పట్టెడి యిజ్జగమంతయు
గిట్టితివోంకారమునఁ బ్రతిష్ఠితమునఘా. 58

క॥ జాతమ్ము జాయమానము
నై తగు నీవిశ్వమంత యల రుద్రుండే
యే తత్ప్రణవ మ్మొండెడు
నాతనిలోఁ గానఁ బ్రణవ మంగజహరుఁడే. 59

గీ॥ ఏ తదోంకారమందు స నాతనమగు
నా పరాత్పరుఁడు విలీన మౌటవలనఁ
ప్రణవ జప పరాయణుఁ డొగిం బరమపదము
నందు లే దిందు నింతేని సందియమ్ము. 60

శా॥ శైవాగ్ని న్మఱి త్రేతవహ్ని నయినన్ స్మార్తాగ్ని సంపాదితం
బై యెల్గొందు విభూతి దత్ప్రణవమం త్రాహ్వానముల్ సేసి నన్
సేవించున్ సత మెవ్వఁ డాతఁడు మహా శ్రేష్ఠుండు మద్భక్తులం
దీ విశ్వంబున నెవ్వఁ డీ డతనికో పృథ్వీసుతావల్లభా. 61

గీ॥ ఎవఁడు శాలాగ్ని దావవహ్ని ప్రసిద్ధ
భూతి నొడలికి నభిమంత్రి పూర్వకముగ
నలఁదు నవ్వాఁడు శూద్రుఁడే యైనఁగాని
విప్రు నధమునిం గెల్చు వే వెలుఁగుదొరయు. 62

చ॥ చెలువుగ బిల్వపత్రములచే నయిన న్గుశపుష్పపాళిచేఁ
బొలు పలరన్ననుం బ్రణవ పూర్వకమంత్రముతోడ నర్చనల్
సలుపు నెవండతండు నర సత్తమ! యుత్తమభక్తుఁ డింకస
ల్లలిత మదీయ హృత్ప్రియుఁడి లాతనయాహృదయాబ్జభాస్కరా!

క॥ సలిలము పత్రము పుష్పము
ఫలములలో నెద్దియేనిఁ బ్రణవముతోడన్
సలుపు నెవండు మదర్పణ
ఫలమందెడు నతఁడు కోటి పాళ్ళెక్కుడుగా. 64

చ॥ నిరతము సర్వభూతదయ నిక్కపుమాట జితేంద్రియత్వమున్
బరమశుచిత్వ మెన్నఁ దెరువాటుఁదన మ్మొనరింపకుంటయున్
గురుతర వేదసంపఠనఁ గూడి యెవండు చరించువాఁడె నా
కరయ హితుండు భక్తమణియౌను నభోమణివంశసన్మణీ! 65

చ॥ జలజహితుండు కుంభమున నేడ శంభునియాలయమందుఁ జొచ్చి పా
ల్పలర స్మరించు నెవ్వఁడత డైహికసౌఖ్యములన్ని పెంది బి
ట్టలరి తుదిన్ మదీయ దయకై పరమైక్యము నొందుసూవె కే
వలత యనంగ నయ్యదియె భాస్కరవంశపయోధిచంద్రమా! 66

మ॥ సితపక్షాష్టమి, నచ్చతుర్దశిని భాసిల్ల న్నిశాకాలమం
దతిభక్తిన్ ధరియించి భస్మ మొగి సర్వాంగమ్మునన్ నన్ను స
మ్మతి సర్చించు నెవండతండ యవు నస్మత్ప్రీతి కర్హుండు, నా
ద్వితిథుల్ తద్విధి సల్పఁ గూర్చు ఫలమెంతేఁ గృష్ణపక్షంబునన్ 67

క॥ ఏకాదశీదినమ్మునఁ
జీకటిపడుదాఁక నుపవసించి యెవఁడేఁ
బ్రాకటభక్తి భజించెడుఁ
జేకొనిననుఁ జెనుగు లెవియుఁ జెందవు వానిన్. 68

గీ॥ ఇందువార మేకాదశింబొందు దివస
ముపవసించి యాసాయమ్ము చపలత విడి
యెవఁడు హృద్భక్తి నన్ను సేవించు నతఁడు
వడయు సంతృప్తి పురుషార్థ ఫలము లెలమి. 69

క॥ పంచామృతమ్ముచే గ
వ్యాంచత్పంచకము చే సుమాంబులచేతన్
బ్రాంచన్మతి న న్నభిషే
కించు నెవం డతఁడె నాకు హితభక్తుఁ డగున్. 70

ఉ॥ పాలును నేయియుం జెఱకుపానక మామ్రఫలోరుసార మెం
తేలలి నారికేళజల మింక సుచందనవారిఁ దేనచే
నోలి మదీయ మజ్జనము నొయ్య నొనర్ప నొనర్చు రుద్రమం
త్రాళి సముచ్చరించు చెవఁ డాతఁడె మామక భక్తుఁడౌ నృపా.!

ఉ॥ గంగనునిల్చి భాస్కర ముఖమ్మయి బాహువులెత్తి పద్మినీ
సంగుని బింబమందు నను సంస్థితునింబొనరించి యయ్యథ
ర్వాంగిరసమ్మెవఁడు జప మంచితభక్తిఁ బొనర్చు, గేహమం
దుం గృహమేధి పొచ్చు విధితోడనె నాయెడ గూడువాఁడొగిన్

మ॥ తిలకింపంగ బృహద్రథంతరము నా దేవవ్రతో ద్వామదే
వ్యలసద్యాగ తదీయ దేహముల నెవ్వాఁ డస్మదగ్రమ్మునన్
సలుపు న్గాన మతం డిహమ్మున సమస్త శ్రీయుతుండై తుదిన్
విలసత్సంతత మామకీన దయకై వేపొచ్చు సాయుజ్యమున్. 73

శా॥ భావింపం జపియించు భక్తిమెయి నెవ్వాఁ డెల్లకాలమ్ము నీ
శావాస్యాదికమంత్రసంతతుల మ త్సాన్నిధ్యమం దొప్పగా
నా విన్నాణి మదీయలోకవరి వా సార్ష్టమ్ము సాయుజ్యమున్
వేవే కాంచెడుఁ జుమ్ము దాశరథ! విస్మి నిశ్చలాత్ముండవై!. 74

గీ॥ నీకు నాచేత నోలి విన్పింపఁబడ్డ
భక్తియోగమ్ము స్వేప్సిత ముక్తిదాయి
యింక నీ వెద్ది వినఁ బ్రీతి నిచ్చగింతొ
దాని నెఱింగింతుఁ గోరు తమ్మజాని రామ. 75

క॥ అని శ్రీరాముని కీశుఁ
డనినట్టులు సూతమౌని యా శౌనక స
న్ముల కుఁ దెల్పఁగ నటుపై
వినుకౌతుకముప్పతిల్ల వేఁడిరి వారల్. 76

—/ 16. మోక్షాధికారి నిరూపణము. /—

ఆ॥ వె॥ వినవె సూతుఁ బ్రీతి వేడ నాయతివరుల్
వారిదిక్కు యిటు పల్కెఁ బ్రకట
భారతీపదమున భాసిల్లు నూపుర
కలనినాదఫక్కి కంఠమొత్తి. 77

గీ॥ తెలిపితివి మోక్షమార్గమ్ము తేటపడఁగ
నింకమోక్షార్హుఁ డెవ్వఁడో యెఱుకపఱచి
తీర్పు నా సందియం బిప్డు దేవదేవ!
యనుచు నర్థించు రాముని కని యెహరుఁడు; 78

గీ॥ ఎలమి బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులును నంఘ్రి
జాత భవనాధి పానుప నీతులేని
స్త్రీపురుషు లెవ్వరేని ముక్తిస్థితికన
నర్హులే చూవె సీతామ నోభిరామ. 79

క॥ వానప్రస్థుండేని యు
వానప్రస్థుండయేని పాశుపతమ్మన్
మానిత సువ్రతమూనిన
మాని గృహస్థాదులెల్ల మాన్యులగ్రావే. 80

క॥ వే మాటలేల వినుమా
యీ మహిజడు డంధకుండు నే నపవిత్రుం
డేమఱి బధిరుండజ్ఞుం
డే మూగయునేని మోక్ష పృథుభాజనులే. 81

గీ॥ నవ్వులకునైన నన్నెంచి నడచునతఁడు
తారరుద్రాక్ష శివలింగ ధారణుండు
వాఁడు వీఁడననేల శైవప్రసిద్ధ
భక్తులందఱు మోక్షాప్తి పాత్రులెచుమి. 82

గీ॥ కాని శివలింగధారణుం డైనవాని
తోడ వైరమ్ము పూనెడి దుష్టమతులు
మాత్రమే నాటికింగారు మహితముక్తి
కాత్మభక్తికి రామభూజాభిరామ! 83

సీ॥ పశుపతివ్రతగురు వర్యుండనౌ నన్నుఁ
గాని రమాధవుం గాని యెవఁడు
ద్వేషించు నాతఁడా విర్భావమందియు,
మ్రందుచుం గోటిజన్మాలనంది
కర్మము ల్సేయుచుం గడగానఁ జేరక
కుందుచుండును బత్తి కుదురుపడక
సంసారియైపుట్టి స్వాంతనిర్మగ్నుఁడై
ప్రబలభంగము లొందె వడఁబడిందు

కర్మఫలంకాంక్షఁ జేయుచున్న కలఁతఁ బెట్టి
బెట్టిదంపు దుఃఖాలకుఁ బట్టు నట్టు
కాన నిష్కామకర్మముల్ పూనిసల్పు
చుండుఁ డీయండ్రు శిష్యుల కొజ్జ లధిప! 84

గీ॥ మహిమదీయ దయార్ద్రులై మనలువారు
కాశి ద్వారకఁ బుండరీకమున శ్రీగి
రిం దనువువీడు కాలమ్ము నందు నందు
చుండ్రు తారక బ్రహ్మంబు నూర్జితముగ. 85

ఉ॥ ఎవ్వనిహస్తపాదహృద యేంద్రియముల్ చరియించుఁ దిన్నగాఁ
నివ్వటిలుం దబంబుమఱి నిస్తులకీర్తియు విద్యయుం గరం
బివ్వసుధన్ సుతీర్థఫల మెక్కుడుఁ బొందు నతండు కానిచో
నవ్విధి తీర్థవాసమున నబ్బెడు నెంతయుఁ బాతకమ్మొగిన్. 86

గీ॥ అనుపనీతభూమీసురుం డాగమాధ్య
యన విధ్యోపదేశముల కనర్హుఁ డరయ
వేదహిత కర్మమున జని వెలయువఱకు
శూద్రసన్నిభుం డాతఁడు సుమ్మరామ. 87

గీ॥ కాని నామసంకీర్తన ధ్యానములకుఁ
గలదు మర్త్యులందఱ కధి కారమార్య!
స్మరణచేత సంసృతివిమో చనమవునయ
కాన స్మరణమ్మెముఖ్యమ్ము మానవులకు. 88

గీ॥ వలదు దేశకాలనియమ శక్తి—స్మృతికి
స్వాశ్రమాంగశ్రమాది భయమ్ములేదు
భూరియోగాసనాభ్యాసములు హులశక్తి—
ధ్యానయోగికిం గరగత మయ్యె ముక్తి. 89

చ॥ తిరుగుచునున్నవేళలను తిన్నగనిల్చియుఁ గూరుచుండియుం
బరగెడు నప్డు వెండియును బండిస్థిరస్థితినున్న యప్పుడున్
బరనిజకార్య కర్మముల పాలయికాని లెడివేళల న్ననున్
స్మరణమొనర్చు నన్నరుఁడు సంసృతిబంధము ద్రెంచి ముక్తుఁడౌ.

క॥ ఆరంభంబున్నాశం
బారయ లేదయ్యయఘము ధ్యానమ్మునకున్
భూరిశ్రమ నిష్ఠాత్మా
చారశ్రమ లేవిలేవు జననాథమణీ! 91

క॥ వ్యాజాశ్చర్యశ్రుతముల
నోజన్ శోకమ్ముభయము నొందెడివేళన్
రాజితమన్నామమిమ్మ
భూజనుఁడేఁడేని తలఁపఁ బొరయున్ సుఖతన్. 92

సీ॥ భూరిపాతకాకరుఁడయ్యు భూజనుండు
మరణకాలాన మామక స్మరణమేని
పరమపంచాక్షరిని నేసి పఠనసేయ
దివ్యసాయుజ్యమొందు సందియమువలదు. 93

మ॥ తలపన్ విశ్వమె శర్వరూపమని చిత్తంబందు వేఁడెంచు ని
శ్చలబుద్ధిన్ విరతమ్ము తజ్జనుఁడు శశ్వత్ క్షేత్ర తీర్థాదిసు
స్థలముల్ మెట్టఁ బనేమి; శైవులుసదా శృంగారమ్ము రుద్రాక్షలున్
జెలువారన్ ధరియించుటుత్తమము రాజీవాప్త వంశోత్తమా!

క॥ భూతియు రుద్రాక్షలు సం
ప్రీతిన్ ధరియించునరుఁడు విస్తారాఘూ
స్ఫీతుండైననుగానీ
పూతాత్మకుఁడౌచు ముక్తి వొందయునరేంద్రా. 95

సీ॥ శివయుతేతర కర్మముల్ సేయుచున్నఁ
జేయకున్నను వన హృదిక శివుని నన్ను
జపమనారత మొనరించు సజ్జనునకుఁ
గరతలామలకమగు మోక్షమ్మునుమ్ము. 96

గీ॥ అంత్యకాలమునందు రుద్రాక్షభూతి
ధారణమ్మందు నవ్వాఁడు ఘోరపాత
కోపపాతకుండైనఁ గోపమూని
వానిఁ గొనిపోవ రాలేఁడు భానుసూతి. 97

ఆ॥ వె॥ బిల్వమూలమందు విలసిల్లుచుండెడి
మృత్తికం ధరించు మెయినెవండు
యతనిఁ జేరరాదు యమభృత్యు లంత్యమం
దాత్మభీతులౌట నర్కవంశ్య! 98

క॥ అని యిట్టు లర్కకులజున
కనఘుఁ డలఘుఁ డీశుఁడన్న యట్టులు సూతుం
డనుపమ హర్షాకరుఁడై
యనుడు వినిరి శౌనకులు మహానందమునన్. 99

/— 17. పూ జా వి ధా న ము. /—

గీ॥ అవధరింపుము రాముఁడా హరునిఁగాంచి
యిట్టు లర్థించె నీశ!యీ విష్టపడుదు
నెట్టి పూజాస్థలాదుల నెఱుఁగఁదెల్పు
నీ ప్రతిమ దేనితోఁ జేయ నియమమయ్య. 100

॥క అని యర్థించెడి రాముని
కనియెన్ సర్వజ్ఞమాని యని యా సూతుం
డని శౌనకముఖమునులకు
వినుఁడని మెచ్చరికయిచ్చి విన్పించె నిటుల్. 101

గీ॥ మన్ను చందనమిసుక గోమయముమఱియు
భస్మ దారు శిలాలోహ పారద నుత
రత్నరౌప్య సువర్ణ తామ్రమ్ము లేని
కంచు తగరమ్ము ని త్తడి కప్రమేని. 102

గీ॥ మున్నయిన వేవియేని హృన్ముదముతోడఁ
గూర్పనౌదు మదీయాకృతి నేర్పుతోడ
లింగరూపమ్మునేని పొసంగఁ జేసి
కొల్వఫలమబ్బు శతకోటి గుణితమాచు. 103

గీ॥ మేదినీస్థలి నేఁడేని మృత్ప్రతిమనొ
నర్చి యర్చింపస్వాయురు న్నతులు వడయు
దారునిర్మిత ప్రతిమచే శ్రీరహించు
నెన్నఁగాంస్య విగ్రహపూజ నెదుగుఁగులము. 104

గీ॥ మఱియు లోహవిగ్రహము ధర్మము ఘటించుఁ
బుత్త్రవర్ధన మలఱాతి బొమ్మయిచ్చుఁ
గాన నివ్వస్తువుల శివాకారములుగఁ
జేసి సేవింప మేల్ గృహవాసుల కిల 105

ఆ॥ వె॥ బిల్వవృక్షమందుఁ బేర్మిఁదత్ఫలమందు
నెవఁడు భక్తియిడి భజించునతఁడు
సెంది సంపద లిహమందు జీవన్ముక్తి
యంత్యమందుఁగలియు నయ్య నన్ను. 106

గీ॥ శ్రీఫలముచెంత మంత్రముల్ సేయజపము
నందియ విపురశ్చరణ రఘు సైకమునకె
పొందఁజేసెడుఁ జుమ్మి సంపూర్ణ ఫలము
మహిసుతాత్మాభిరామ! యూపహృతకామ!. 107

క॥ శ్రీపర్ణవనములోన స
దాపర్ణవినిర్మితంపు ధామమ్మున హృ
ద్వ్యాపితభక్తిం జపము ని
లాపతి! యొనరించునెడ ఫలప్రాప్తియవున్ 108

ఉ॥ దానవ యక్షరాక్షసులు దా మొనరింపఁగ లేరు విఘ్నముల్
పూని ధునీ తటమ్మునను భూమి ధరాగ్రమునన్ శివాలయా
స్థానములోన నగ్గికడ దైత్యనిషూదను సన్నిధానమం
దైనను బిల్వమూలమున నైన జపమ్మొనరింప రాఘవా. 109

గీ॥ స్థండి లానిలజలవహ్ని ధరములందు
స్వాత్మ నాకాశమందు మ దర్చన మ్మొ
నర్చునే వాఁడులవమేని చర్చసేయ
భూరిఫలమందియావాఁడు సేరునన్ను. 110

గీ॥ ఆత్మపూజార్చనల శుద్ధి యరయ నెద్ది
మోక్షదాయకమద్దె ప్ర పూజలందుఁ
గానశ్వపచుఁడేని పౌనర్వ గగనకేశ
పూజ నిక్కమమ్ముగ ముక్తి పొందునండ్రు. 111

ఆ॥వె॥ ఆలకింపుమింక నర్కాన్వయశశాంక!
పూనునీవు జప విధాన మెఱిఁగి
కంబలాసనంబు కామ్యంబు లీడేర్చు
లేఁడితోలు ముక్తి లీలనిచ్చు. 112

ఆ॥వె॥ సిరులు ముక్తినిచ్చు నరయ బెబ్బులికృత్తి
యాత్మబుద్ధి నిడుఁగు శాసనమ్ము
పత్రరచితమందుఁ బ్రబలు నారోగ్యమ్ము
మన్నుఱాలు శోక మయములయ్యె. 113

క॥ దారువున రోగ మొదవెడు
నారయనసనమున వైభవానల్పు లబ్బున్
ధారుణి జపియించినఁ జే
కూరదు మంత్రమ్ము సిద్ధి కోవిదవర్యా. 114

గీ॥ తగదు వేరికే నేల మంత్రము జపింపఁ
బ్రాగ్ముఖుండుగ నేనియు దగ్ముఖుండు
గానయిన నయి జపియింప నూనవలయు
రామ! జగదభిరామ! సన్నామధామ! 115

గీ॥ ఇట్టు లారాఘవున కనె నీశ్వరుఁడని
తెలిపె సూతమహర్షి తదీయ ఋషుల
కురుగుణుల, కలమునులు బిట్టరుసమంది
వారలా మీఁద నేమని ప్రశ్నసేయ. 116

|| 18. జపలక్షణము. ||

గీ॥ అవధరింపుము సూతుఁ డయ్యాతివిధులకు
ననియె నక్షమాలావిధి నాలకింపు
సావధానమానసుఁడవై నీవు రామ
యనుచు భీముఁ డన్నవిధమ్ము నంతనెంచి. 117

ఆ॥వె॥ స్ఫటికమాల కూర్చు సామ్రాజ్య విభవమ్ము
పుత్రజీవమునను బొదలు సిరులు
జ్ఞానదాయియాఁగు శగ్రంథి రుద్రాక్ష
సర్వకామ్యముల నొసంగుజూవె. 118

క॥ పగడాల మాలయొసఁగును
జగజ్జనవశీకృతి ఘన శక్తిని ముక్తిన్
మొఁగ నిచ్చెడి నుసిరిగపం
డ్లఘుచిం బొనరింప జపమి లాజాధీశా! 119

క॥ ముత్తెములసరము కూరుచుఁ
బొత్తుగ విద్దియల నెల్లఁ బొల్పలరఁగను
క్రొత్తుగవశము పొనర్చు జ
గత్తుల మూడింటి మాని కపుమాల నృపా. 120

క॥ నీలమణీ మరకతకృత
మాలికలనొనర్ప జపము మనుజుండు మహా
భీలుండవు శాత్రవులకు
మేలిమి పేరిడెడి సిరులు మెఱయనృపాలా! 121

గీ॥ వెండిగుండులు దండగావింపజపము
నెమ్మదిం గోరుకొన్న కన్నియు లభించుఁ
బారదోదార నిర్మిత హార జపము
సర్వకామ్యార్థదమ్ము య శస్కరమ్ము. 122

గీ॥ నూఱు నెన్మిదిగల్గిన హారముత్త
మోత్తమమ్మగు శతకమ్ము నుత్తమమ్ము
మాల కేబది యేబది నాలుగైన
మధ్యమం బిర్వదేడైన మఱియలంతి. 123

ఆ॥ వె॥ ఇరువదైదుసంఖ్య నెనయుదామ మధమ
మండ్రు నూఱుసంఖ్య నలరు సరమె
యయినయెడ నకార మాదిక్షకారాంత
ముగ జపమ్మొనర్చి పొదలవచ్చు. 124

క॥ అనులోమవిలోమమ్ములఁ
గనుగొన వర్ణములమాలి కాస్థాపనముం
బొనరింపవలయు నొరులకుఁ
గనుఁగొనఁజేయంగఁదగదు కద! జపమాలన్ 125

గీ॥ వర్ణకృత మాలచేత జపంబెవండు
సల్పు నవ్వాని కొక్క వాసరమునకె జ
పంబుచేఁ బురశ్చరణ పూర్తింబొనర్చు
నట్టి ఫలమబ్బు జనక జాత్మాభిరామ. 126

గీ॥ సవ్యహస్తంబు గుదమందు స్థాపనంబు
సేసి మగగుజినునుప దక్షిణకరమ్ము
యోని ముద్రయనంగఁ జె న్నొందు నిదియె
యుర్వినాసనమ్ములలోన నుత్తమమ్ము. 127

క॥ జనుఁ డెవడు యోనిముద్రా
సన సంస్థితుఁడై జపమ్ము సల్పునొ మహిలో
ననువుగ వాఁ డేమంత్ర
మ్మును జపమొనరింప సిద్ధిబొందుఁ ద్వరగతిన్. 128

గీ॥ బాలమంత్రముల్ ప్రత్యర్థి పక్షగములు
వృద్ధములు సుప్తములు హీన వీర్యములును
దగ్ధమత్తాదులుస్మీలితములు గుద్ర
ఛిన్నములు స్తంభితములు మూర్ఛితములయ్య! 129

చ॥ చెలఁగెడి సర్వమంత్రములు సిద్ధియవుఁ భగముద్రతోడనే
యెలమి జపించు నాతనికి నెన్నఁగ నన్యుల కట్లుకాదు, యి
చ్చల నిడుమంత్రముల్ జపము సల్పఁగనౌను బ్రభాతమాదిగా
జలజహితుండు మింటెసడు చక్కికి నెక్కెడిదాఁక మాంత్రికుల్. 130

గీ॥ అంతకుంబైని జపియింప నవి ఫలమ్ము
లీయకుంటయుకాక కల్గించుఁ గీడు

లిట్టు లమ్మంత్రసంతతు లెల్ల జపము
యోని ముద్రస్థుఁడయి చేయు టుచితపథము. 131

గీ॥ మేదినీస్థలి నిత్యనై మిత్తికాదు
లా తపశ్చర్య లెక్కాల మందునైన
జపముసేయంగదాన దోసమ్ము రాదు
సద్గుణస్తోమ! రఘురామ సార్వభౌమ! 132

శా॥ కైవల్యోపనిషద్షడక్షరము నోంకారంబు రుద్రంబు శు
ద్దావాథర్వ శిరంబెవండు చదువున్ దాఁగోర్కులన్మాని సం
భావించు న్విజితేంద్రియుడవుచు నస్మద్రూప, మవ్వాఁడవున్
భావింపన్ శివరూప మాతనువుతో నాళీకబంధ్వన్వయా! 133

గీ। అనచు మెన్వఁడీ శివగీత యధ్యయనము
సేయు నెవ్వండు చదువంగఁ జేరివినును
వార లెన్నండు సంసృతిం బడలు పడక
సుఖితనుండుదు రి జీవన్ముక్తి సొచ్చి హెచ్చి. 134

ఆ॥ వె॥ అనుచు నిట్టుసెప్పి యా రాఘువునకీశ్వ
రుండు తాఁది రోహితుండు కాఁగ
ధన్యమయ్యె నాదు తనువంచు జానకీ
శ్వరుఁడు నలరె వినరె శౌనకులిటు. 135

మ॥ శివగీతోపనిషత్తు తెల్పఁబడె నాచే దీని నెవ్వాఁడిలన్
జవులూరన్ బఠియించు సంతతము శశ్వత్ప్రీతి నాలించుఁ దా
నవు నేకాగ్రహృదుండు వానికిఁ గరంబందుండు మోక్షంబుగా
న వినుండీ శివగీత నిశ్చలమతిన్ భక్తిన్మునీంద్రుల్ మఱిన్. 136

శా॥ ఆయాసం బిసుమంతపొందక యె లభ్యంబౌను మోక్షంబాగిన్
గాయక్లేశము మానసాకమరయం గా విత్తఘాతమ్ము సు
శ్రేయోవిఘ్నము స్వాత్మపీడయును నాస్తింగాంచు విన్నంతనే
సాయుజ్యమ్ము లభించుఁగానవినుఁడీ శ్రద్ధాళులై శౌనకుల్. 137

మ॥ అను నా సూతమహర్షి వాక్యములు డా మాలించి హర్షించి యి
ట్లని రాశౌనకులుల్ వినమ్రులయి మా యజ్ఞాన మాయాంధతన్
ఘునబోధాంజన మిచ్చి డుల్చితి వివేకైమోడ్పు లందంగ దే
యనఘా! మాకు గురుండ వీవయిఁక సూ తాగ్ర్యేంద్ర పౌరాణికా!

క॥ అని కొనియాడియు సూతుని
మును లనుపమతుష్టి మొక్కి ముదలందియు వే
చనినారు శౌనకాదులు
ఘనగోమతి కపుడు సంజ కావుటనీశా. 139

మ॥ చనగన్ శాలిశకాబ్దముల్ శరపడం చద్దిగ్గజాబ్ధారి సం (౧౮౬౫)
ఖ్యను రాజిల్లు స్వభాను భాద్రపద సమ్యక్శుద్ధపక్షంబునం
దను వా ద్వాదశిమందవాసరమునన్ బ్రఖ్యాతనీ గీతగీ
తిని నాంధ్రంబునవ్రాసి నీకడితి భక్తిన్ దేవ! వీరేశ్వరా! 140

మానిని॥ సకలభువన దీపా సంతతానందరూపా
యకలుషితచరిత్రా యంబుజాతాక్షమిత్రా
ప్రకటమహిశతాంగా భవ్యగోరాట్తురంగా
శకలశశివతంసా సాధుకాసారహంసా. 141

తోట॥ హతమన్మథవిగ్రహ యద్రిగృహా! దితిజేంద్రవిదారణ ధీరచణా
క్షితి భృద్వరజావర శ్రీపశరా! ధృతశీతమయూఖధనేశసఖా!

క॥ శ్రీవిలసవల్లివరనగ! రావాస! నితాంతమందహాస విలాసా!
భావభవగర్వనాశా! సేవక మానసనివేశ! శ్రీ వీరేశా! 142

గద్య.

ఇది శ్రీ మదుమారామలింగేశ్వర కరుణాకటాక్ష వీక్షణ సమాలబ్ధ
కవితావైభవ, పవిత్ర హారిత సగోత్రభవ, దివ్యాంగ శ్రీగుం
టువంశ పయః పారావార రాకా తారకా వర సుబ్బా
రాయ సూరమాం బాగ్రకుమార సర్వేశ్వర దత్త
తనయ విబుధజన విధేయ, బాలకవి బిరుద భాగ
ధేయవీరభద్రయాభిధేయ ప్రణీతంబై పద్మపురా
ణాంతర్గత శ్లోకానీకంబుల కాంధ్రీకరణంబై
యొప్పెడి శివగీతోపనిత్తునందు, బ్రహ్మ
విద్యయందు యోగశాస్త్రంబునందు
చతుర్థాశ్వాసము సర్వగ్రంథము
సంపూర్ణము.

శ్రీ. శ్రీ. శ్రీ.

తప్పొప్పుల పట్టిక.

పుట.	పద్యం.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
x	1	8	నడచుచునాడు	నడచునాడు
xI	3	3	జెట్టి	జట్టి
,,	"	4	కనియొ	కనియో
xII	11	1	వినుతి	వినుత
,,	14	2	ననూ	ననూన
xIII	15	2	జంరించు	జరించు
,,	17	1	ప్రతిష్ట	ప్రతిష్ఠ
,,	20	4	శశ్వన్విర్మల	శశ్వన్వినిర్మల
1	2	3	నయ్యుయు	నయ్యయు
2	5	3	నును	యును
6	26	3	కసుకవి	సుకవి
12	3	4	నెట్టలి	నెట్టని
,,	5	4	దపద్య	ద్యపద్య
14	5	3	భారక	భాకర
15	4	4	జానము	జ్ఞానము
16	10	3	విప్ర	వి్ప్ర
18	27	3	హ్రఘ్రాన	హ్లాదాశ్లా
21	36	2	జియే	యేజి
23	50	2	యింగి	యింగ
,,	52	4	పారయును	నారయుము
24	58	2	రమ్ములు	రమ్ములు
25	59	4	మెుండు	మొందు
26	63	3	తద్దయు	తెద్దయు
28	80	3	మమా	మామా
,,	81	3	రించి	రిచి
30	89	3	దలం	దల
35	113	6	నరుల	నలరు
36	118	2	భూక్షి	భూషి
,,	"	"	నంతా్య	నంతా
37	119	8	బలులు	బలుల
,,	"	10	ద్ర్యంఘు	ద్ర్యంఘ్రుని

పుట.	పద్యం.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
37	120	1	తెలంగు	తెలుఁగు
,,	124	1	వినాద	నినాద
39	125	1	చెట్టు	చెట్ట
,,	129	1	వకులో	మకుటో
40	133	2	పోలియ	పావియ
41	139	3	వాజిధి	వాజి
45	4	8	కవి	కల్లి
46	8	2	నిచ్చి	నిల్చి
48	14	1	లను	లును
49	23	3	ఉత్తమ్ము	ఉత్తరమ్ము
,,	"	2	యంరు	యందు
53	45	1	మక్కిలి	మిక్కిలి
,,	47	4	లిచ్చుట	నిచ్చులు
,,	46	1	పొందిన	పొందని
,,	49	1	పృటద	షట్పద
54	56	2	భవంది	భవది
,,	"	3	డైవై	దేవై
57	71	1	ప్రపంచవుం	ప్రపంచపుం
57	72	3	వేని	వెని
59	79	2	ధ్యంస	ద్యంస
59	79	10	హ్పన్మ్రంని	హృన్మ్రంచి
60	83	3	బడమితాల్పు	బుడమితాల్పు
63	99	4	సార	సార్థ
66	118	4	న్రోజీ	న్రోజ్జో
66	120	2	ద్రించి	దించు
67	123	1	సుండి	నుండి
67	127	2	మాసను	మానసు
67	128	2	మార్గ	మాత్మ్ర
68	130	1	యతీంద్గ	యతెంఁడ
70	141	2	వసుం	వశుం
,,	,,	3	బ్భవ	ద్భవ
72	156	8	ఘూర	ఘోర
77	177	8	బిట్టలనత	బిట్టలసత
78	183	3	నెముకల	నెముకలు
85	22	4	మద్దియె	ముద్దియే
86	26	1	నదుల	నదులు
89	44	2	విజ్ఞుడై	విజ్ఞుండై
,,	45	4	ధీంధ్ర	ధీంద్ర

పుట.	పద్యం	పంక్తి.	తప్పు.	ఒప్పు.
89	47	2	మిత్తు	మిత్రు
90	48	2	దాడు	దాదు
,,	,,	4	సంజ్ఞా	సుజ్ఞా
,,	51	4	సవి	నీవి
91	55	2	ఉఁడ	ఉఁడగు
,,	56	3	వధ్రువ	ధ్రువ
99	96	2	తనుజాతా	తనుజాత్మా
102	115	1	మాకుండా	మాచుఁడా
105	131	3	వ్యాగల	వ్యారలు
,,	132	1	సూతి	సూతు
,,	134	4	జ్యాముల్	జ్యామ్రుత్
106	137	3	సతెంపు	నతెండు
,,	139	2	చెసంగు	చెలంగు
107	140	4	కన్ను	కన్పు
108	150	4	బుదుండ్రై	బుద్ధుండ్రై
109	155	3	తులములం	తలమం
,,	,,	,,	దుల	ఁదుల్య
110	160	3	విడచి	విడచిన
,,	164	2	విశ్చత	నిశ్చిత
112	1	1	వవవరవ	వరవరద
,,	2	2	వలయు	వలయు
112	3	4	సమ	సమ
,,	,,	12	శాన	గాన
113	4	2	ఖిన్నుండ	ఖిన్నుండ
113	7	1	సాంత	స్వాంత
114	13	2	తన	తనరు
116	27	4	మండపు	మండపః
118	33	9	భిన్నాత్మ్ర	భిన్నాత్మ్ర
122	53	4	ప్రాత	ప్రాత
123	63	3	సత్తమ	సత్తమ
127	84	9	ఫలం	ఫల
131	107	2	రఘుసైక	ఘుస్త్రైక
133	122	2	కన్నిగను	కన్నియు

Sri Ramakrishna Math & Mission RAJAHMUNDRY
(East Godavari Dt.)
5—12—1960.

సాదరాభిప్రాయము.

ఈ గ్రంథము తొలిముద్రణ ప్రతిని 1945 లోనే అందుకొని, "రామకృష్ణప్రభ" లో, నా ఆనందమును అభివ్యక్త పరచియుంటిని, మరల పదిహేను ఏండ్లకు ఈ గ్రంథము ద్వితీయముద్రణ సౌభాగ్యము నందుచున్నది. అనగా, ఇది కవిగారి లోపముకాదు. ఈమధ్య మనకు దీర్ఘ పద్యకావ్యములే చదువు అలవాటుపోయినది. అంతియకాదు. గ్రాంథిక వచన రచనయే మృగ్యమైనది. కేవల వ్యావహారి కాంధ్రమునే వ్రాయుచున్నాము; చదువుచున్నాము. ఈ పరిస్థితులలో తత్త్వకావ్యమును ఆదరమున పఠించు వారెందరుందురు! అయినను అట్టివారింకను ఆంధ్రమున గలరనుటకు ఈ పునర్ముద్రణమే సాక్ష్యము.

కవిగారు ఇంకను తెలుగున వెలువడవలసిన శైవ గ్రంథములను రచించి ఆంధ్రికి నీరాజనమొనర్చి, పరమశివుని కృపకు పాత్రులగుదురు గాక!—

అని ఆపంచవక్త్రుని పదే పదే ప్రార్థించుచున్నాను.

శ్రీ రామకృష్ణమఠం
రాజమండ్రి.
5—12—60.

ఇట్లు,
స్వామి నిర్వికల్పానంద.

Acc. NO. 3712
294.551 VEE
Rs-2-00.
140 పే.